
అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

గురువారం 26-01-2023 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 8 సంచిక : 325 | Published from Rangareddy, Hyderabad, Khammam, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు వెల : 6.50

మువ్వన్నెల కాంతులు



గణతంత్ర దినోత్సవం సందర్భంగా చార్మినార్‌కు వెలుగులు

సర్కారు బడుల్లో జోష్

కరోనా తర్వాత ప్రభుత్వ స్కూళ్లకు పిల్లలు

- దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఇవే పరిస్థితులు
- 2022లో నమోదు 72.9 శాతానికి పెరుగుదల : నివేదిక





కరోనా తర్వాత పేద,మధ్యతరగతి బతుకులు చెల్లాచెదురయ్యాయి. ఉపాధికి దూరమై..పనికోసం తంటాలు పడేస్థితికి చేరుకున్నాయి. తమ బిడ్డల భవిష్యత్తు గురించి ఆలోచించి...అప్పో సొప్పో చేసి ప్రయివేటు బడులకు పంపేవారు. కానీ ఇపుడు వారి చదువు కోసం పైసల్లేక ..ప్రభుత్వ బడులకు పంపక తప్పటంలేదు. ఇదే ప్రథమ్ సర్వేలో వెల్లడైంది.

న్యూఢిల్లీ : భారత్‌లో కరోనా మహమ్మారి రాక తర్వాత విద్యా వ్యవస్థలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా గ్రామీణ భారతంలో ఈ మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇక్కడ అనేక మంది చిన్నారులు ప్రయివేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ బడులకు మారారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఇవే పరిస్థితులు కనిపించాయి. 17వ దేశవ్యాప్త వార్షిక విద్యాస్థితి (ఏఎస్‌ఈఆర్) నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది. దేశవ్యాప్తంగా 616 జిల్లాల్లోని దాదాపు ఏడు లక్షల మంది చిన్నారులను కవర్ చేస్తూ ఈ నివేదికను రూపొందించారు. ఈ సర్వేను ప్రథమ్ ఎన్జీవో నిర్వహించింది.

ఈ నివేదిక సమాచారం ప్రకారం.. 2018-2022 మధ్యలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారుల నమోదు పెరిగింది. కోవిడ్ మహమ్మారి అనంతరం దేశంలోని అనేక రాష్ట్రాల్లో ప్రయివేటు స్కూళ్ల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లను తీసుకున్న చిన్నారుల సంఖ్య గణనీయంగా పెరిగింది. 2018లో ప్రభుత్వ స్కూళ్లలో చేరిన పిల్లల సంఖ్య 65.6 శాతంగా ఉండగా.. 2022లో అది 72.9 శాతానికి పెరిగింది. ఆరు నుంచి 14 ఏండ్ల మధ్య వయసున్న చిన్నారుల్లో 98.4 శాతం మంది ప్రస్తుతం ఒక రకమైన సరైన విద్యలో నమోదు చేయబడ్డారు.

మరోపక్క, అన్ని తరగతుల స్కూల్ చిన్నారుల పఠనాశక్తి 2012కు ముందు స్థాయి వరకు పడిపోయాయి. అలాగే కనీస గణిత నైపుణ్యాలు 2018 స్థాయిలకు పడిపోవటం గమనార్హం. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో బాల,బాలికల గైర్హాజరు కనిపించింది. రెండో తరగతి స్థాయి పాఠాలను చదవగలిగే మూడో తరగతి పిల్లల శాతం ప్రభుత్వ, ప్రయివేటు స్కూళ్లలో 2018లో 27.3 శాతం నుంచి 2022లో 20.5 శాతానికి పడిపోయింది. ఈ తగ్గుదల ప్రతి రాష్ట్రంలోనూ కనిపించింది. 2018లో పఠనా స్థాయి అధికంగా ఉన్న రాష్ట్రాలలో అదే ఏడాది నుంచి పది శాతం కంటే ఎక్కువ పాయింట్లు పడిపోయిన రాష్ట్రాల జాబితాలో హిమాచల్ ప్రదేశ్ (47.7 శాతం నుంచి 28.4 శాతం), హర్యానా (46.4 శాతం నుంచి 31.5 శాతం)లు ఉన్నాయి.

జేఎన్‌యూలో రణరంగం

విద్యార్థులపై రాళ్లు..గాజు ముక్కలతో హిందుత్వ శక్తుల దాడి

- బీబీసీ డాక్యుమెంటరీ ప్రదర్శన అడ్డుకునేందుకు రాత్రంగా కరెంట్ కట్..
- జామియా మిలియాలో ఎస్ఎఫ్ఐ విద్యార్థులు అరెస్టు





న్యూఢిల్లీ : గుజరాత్ 2002నాటి అల్లర్లపై బీబీసీ రూపొందించిన డాక్యుమెంటరీ ప్రదర్శించకుండా మోడీ సర్కార్ అణచివేత చర్యలకు దిగుతోంది. వివిధ వర్సిటీల్లో ఈ డాక్యుమెంటరీ ప్రదర్శనలను జీర్ణించుకోలేకపోతోంది. మంగళవారం రాత్రి ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ)లో డాక్యుమెంటరీ చూస్తున్న వందలాది మంది విద్యార్థులపైకి రాళ్లు, గాజు ముక్కలతో దాడి జరిగింది. ఏబీవీపీ కార్యకర్తలు ఈదాడికి తెగబడ్డారని ఆరోపణలు వెలువడ్డాయి. బుధవారం ఢిల్లీ జామియా మిలియా వర్సిటీలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన డాక్యుమెంటరీ ప్రదర్శనను పోలీసులు అడ్డుకున్నారు. చండీగఢ్‌లోని పంజాబ్ యూనివర్సిటీలో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో డాక్యుమెంటరీ ప్రదర్శన చేపట్టగా, డాక్యుమెంటరీ ప్రసారమవుతుండగా... మధ్యలో పోలీసులు రంగంలోకి దిగి కార్యక్రమాన్ని నిలిపివేశారు

మంగళవారం రాత్రి డాక్యుమెంటరీ ప్రదర్శనకు జేఎన్‌యూ విద్యార్థి సంఘం పిలుపునివ్వగా, ఈ కార్యక్రమాన్ని రద్దు చేసుకోవాలని వర్సిటీ యాజమాన్యం, పోలీసులు బెదిరింపులకు దిగారు. ప్రదర్శన ముగిసిన తర్వాత...

5లో

నేడు కిసాన్ ట్రాక్టర్స్ మార్చ్

20 రాష్ట్రాల్లో నిర్వహణకు ఏర్పాట్లు

- హర్యానాలోని జింద్‌లో భారీ కిసాన్ మహాపంచాయత్‌కు సన్నాహాలు

న్యూఢిల్లీ : రైతుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నేడు (గురువారం) దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం) ట్రాక్టర్స్ మార్చ్ నిర్వహించనున్నది. రైతులు జాతీయ జెండాను ఎగురవేసిన తరువాత ట్రాక్టర్ ర్యాలీలు, పాదయాత్రలు, సమావేశాలను నిర్వహించనున్నట్టు ఎస్కేఎం తెలిపింది. దేశవ్యాప్తంగా 300 జిల్లాలను కవర్ చేస్తూ 20 కంటే ఎక్కువ రాష్ట్రాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు పేర్కొంది. చారిత్రాత్మక రైతు పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులందరికీ నివాళులు అర్పిస్తామని తెలిపింది. జిల్లా కలెక్టర్లకు మెమోరాండం అందజేస్తామని పేర్కొంది. జనవరి 26న ...

5లో



మోడీ విధానాలు మార్చుకో.. లేకుంటే గద్దె దించుతాం

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్

వివరాలు 3లో..

జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ రాజీనామా



- ఎమ్మెల్యే వేధిస్తున్నారంటూ విలేకర్ల ముందు కన్నీరు
- ఈనెల 23న చైర్‌పర్సన్‌కు వ్యతిరేకంగా కౌన్సిలర్ల సంతకాలు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణి తన పదవికి రాజీనామా చేశారు. కౌన్సిలర్లను అడ్డుపెట్టుకుని తనను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ వేధిస్తున్నారంటూ చైర్‌పర్సన్ కన్నీరు పెట్టుకుంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. జగిత్యాల పట్టణంలో బుధవారం విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రశ్నిస్తున్నామన్న కోపంతో ఎమ్మెల్యే అడుగడుగునా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "మీకు పిల్లలు ఉన్నారు.. వ్యాపారాలు ఉన్నాయి.. జాగ్రత్త" అంటూ బెదిరించడంతోపాటు...

5లో

రిపబ్లిక్ డేను నిర్వహించాలి

కేంద్రం మార్గదర్శకాల ప్రకారం పరేడ్‌ను కూడా ఏర్పాటు చేయాలి : హైకోర్టు ఆదేశం

వివరాలు 2లో..



నవతెలంగాణ

పద్మ పురస్కారాల ప్రకటన

న్యూఢిల్లీ : తెలంగాణకు చెందిన బి. రామకృష్ణారెడ్డి (80)కి పద్మశ్రీ అవార్డు వరించింది. సాహిత్యం, విద్య (భాషాశాస్త్రం) విభాగంలో ఆయనకు ఈ అవార్డు లభించింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం దేశ అత్యున్నత పౌర పురస్కారాలైన పద్మ అవార్డులను ప్రకటించింది. పురస్కారాలకు ఎంపికైన వారి జాబితాను బుధవారం రాత్రి విడుదల చేసింది. ఆరు పద్మ విభూషణ్, 9 పద్మ భూషణ్, 25 పద్మశ్రీ అవార్డుల గ్రహీతల జాబితాను విడుదల చేసింది. పలు రంగాల్లో విశేష సేవలందించిన ప్రముఖులను ఈ అత్యున్నత పురస్కారాలకు ఎంపిక చేసింది. ఈ అవార్డులకు గాను కేంద్ర ప్రభుత్వం గతేడాది మే 1 నుంచి సెప్టెంబర్ 15 వరకు నామినేషన్లు స్వీకరించింది. కళలు, సాహిత్యం, విద్య, వైద్యం, క్రీడా, సామాజిక, విజ్ఞాన, ఇంజినీరింగ్, పబ్లిక్ అఫైర్స్, సివిల్ సర్వీస్, వాణిజ్యం, పారిశ్రామిక, తదితర రంగాల్లో విశిష్ట సేవలందించిన వారిని గుర్తించి వారి పురస్కారాలు ప్రకటించింది. ఓఆర్ఎస్‌తో ముందుకు వచ్చిన దిలీప్ మహలనాబిస్‌కు మరణానంతరం మెడిసిన్ (పీడియాట్రిక్స్) విభాగంలో పద్మవిభూషణ్ ను ప్రకటించారు.

గిరిజన, దక్షిణాది భాషలకు అనేక సేవలందించిన తెలంగాణకు చెందిన బి. రామకృష్ణారెడ్డి పద్మశ్రీ పురస్కారానికి ఎంపికయ్యారు. ఆయన లింగ్విస్టిక్స్ ప్రొఫెసర్. తన దశాబ్దాల పట్టుదలతో, అతను కువి, మందా, కుయ్ వంటి గిరిజన, దక్షిణాది భాషల పరిరక్షణకు అపారమైన కృషి చేశారు. గిరిజన భాషలను ఇతర భాషలతో కలుపుతూ సాంస్కృతిక వారధిని నిర్మించడం చేశారు. మాండా-ఇంగ్లీష్ డిక్షనరీ, కువి- ఒరియా-ఇంగ్లీష్ డిక్షనరీని రూపొందించారు. అదే సమయంలో ఈ ఉద్దేశంతో ఐదు పుస్తకాలను కూడా రచించారు. ఈ నేపథ్యంలో సాహిత్యం, విద్య (భాషాశాస్త్రం) విభాగంలో ఆయనకు పద్మశ్రీ అవార్డు వరించింది.

ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడకు చెందిన సామాజిక సేవకుడు సంకురాత్రి చంద్రశేఖర్ (79) పేద ప్రజలకు ఉచిత విద్య, వైద్య సేవలను అందించడానికి తన జీవితాన్ని అంకితం చేశాడు. ఎయిర్ ఇండియా కనిష్క బాంబు దాడిలో ఆయన భార్య, ఇద్దరు పిల్లలను కోల్పోయిన తరువాత, అతని దుఃఖాన్ని సమాజాభివృద్ధికి జీవితకాల నిబద్ధతగా మార్చారు. మూడు లక్షల మందికి పైగా కంటి రోగుల చికిత్సలో సేవలు, 90 శాతం శస్త్రచికిత్సలు ఉచితంగా అందించారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన 3,500 మందికి పైగా పిల్లలకు ఉచిత విద్యను అందించారు.

రిపబ్లిక్ డేను నిర్వహించాలి

- పరేడ్‌ను కూడా ఏర్పాటు చేయాలి
- హైకోర్టు ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గణతంత్ర వేడుకల్ని ఘనంగా, అధికారికంగా, వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఇదొక జాతీయ జెండా పండుగనీ, దేశభక్తిని చాటేదని స్పష్టం చేసింది. కరోనా కారణంగా బహిరంగంగా కాకుండా రాజ్‌భవన్‌లో నిర్వహిస్తున్నామన్న ప్రభుత్వ వాదనను తిరస్కరించింది. గతంలో మాదిరిగానే నిర్వహించాలని ఆదేశించింది. పరేడ్ కూడా నిర్వహించాలంది. అయితే, ఎక్కడ నిర్వహించాలనే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేసింది. రిపబ్లిక్ డే వేడుకలకు ప్రజలను కూడా అనుమతించాలని సూచించింది. వేడుకలకు ఒక్కరోజే సమయం ఉన్నందున కోర్టు ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలని ఏజీని ఆదేశించింది. కేంద్రం ఈ నెల 19న విడుదల చేసిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్(ఎస్ఓపీ) గైడ్‌లైన్స్‌ను విధిగా అమలు చేయాలని సూచించింది. ఈ నెల 18న కేంద్రం ఇచ్చిన గైడ్‌లైన్స్ ఢిల్లీలో నిర్వహించే వేడుకలకు చెందినదని గుర్తు చేసింది. ఈ మేరకు జస్టిస్ మాధవీదేవి బుధవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. గత రెండేండ్ల మాదిరిగా (కరోనా సమయంలో) ఈసారి కూడా రాజ్‌భవన్‌లో రిపబ్లిక్‌డే నిర్వహించేందుకు వీలుగా ప్రభుత్వం ఈ నెల 19న ఇచ్చిన గైడ్‌లైన్స్‌ను సవాల్ చేస్తూ హైదరాబాద్‌కు చెందిన కె.శ్రీనివాస్ వేసిన లంచ్‌మోషన్ పిటిషన్‌ను భోజన విరామ సమయం తర్వాత న్యాయమూర్తి విచారించి ఉత్తర్వులు జారీ చేశారు.

రిపబ్లిక్ డే నిర్వహించేందుకు సాధారణ పరిపాలనా శాఖ ముఖ్య కార్యదర్శి ఎలాంటి ఏర్పాట్లు చేయలేదనే విషయాన్ని పిటిషనర్ తరపు సీనియర్ న్యాయవాది సూర్యకిరణ్ రెడ్డి కోర్టు దృష్టికి తెచ్చారు. ఈ నెల 19న కేంద్రం (నెం22/2023) జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం రిపబ్లిక్‌డే నిర్వహించకపోవడం రాజ్యాంగ వ్యతిరేకంగా ప్రకటించాలని కోరారు. దేశంలో రిపబ్లిక్‌డే నిర్వహించకుండా ఏ రాష్ట్ర ప్రభుత్వమూ లేదన్నారు. దేశంలోనే తొలిసారి తెలంగాణ ప్రభుత్వం ఏర్పాట్లు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ స్ఫూర్తిని పెంపొందింప చేయడమే రిపబ్లిక్‌డే లక్ష్యమనీ, దీన్ని రాష్ట్ర ప్రభుత్వం నీరుగార్చడం అన్యాయమన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజున రిపబ్లిక్ డే ను నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం సమరయోధులు సాధించిన విజయాల్లో భాగమే రిపబ్లిక్ డే అని చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పోలీసులకు, ప్రభుత్వ ఉద్యోగుల సేవల్ని గుర్తించి గవర్నర్ ద్వారా అవార్డులు ఇవ్వడం కూడా జరుగుతూ వచ్చిందన్నారు. పరేడ్ గ్రౌండ్‌లో ఏటా జరిగే రిపబ్లిక్ డే వేడుకలకు ఎంతోమంది కుటుంబాలతో హాజరవుతారని, ఇదొక వేడుకగా చేస్తారనీ, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఏవిధమైన ఏర్పాట్లు చేయకపోవడం రాజ్యాంగాన్ని అవమానించడమేనని అన్నారు. రిపబ్లిక్‌డే అంటే హాలిడే కాదనీ, ఇంట్లో కూర్చునే రోజు కాదనీ, జాతీయతను చాటి చెప్పే రోజంటూ సూర్య ముత్తు వర్సెస్ కేరళ కేసులో రాజ్యాంగ ధర్మాసనం తీర్పు చెప్పిందని గుర్తు చేశారు.

మన పూర్వీకులు దేశం కోసం పాటుపడిన తీరుతెన్నులు, ప్రజాస్వామ్య దేశంలో ప్రజల హక్కుల రక్షణకు రాసుకున్న గొప్ప రాజ్యాంగం గురించి నెమరవేసుకోవడం ద్వారా నేటి తరానికి ఆనాటి త్యాగాలను చాటి చెప్పడమే రిపబ్లిక్‌డే ఉద్దేశమని చెప్పారు. పెద్ద సంఖ్యలో స్కూల్ పిల్లలు హాజరయ్యేలా చేసి వారిలో జాతీయ స్ఫూర్తిని పెంపుదలకు కృషి జరిగేదన్నారు.

రిపబ్లిక్‌డేకు హాజరయ్యే వారికి మంచినీళ్లు, ఆహారం వంటికి కూడా ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నదని వివరించారు. ఈ ఏర్పాట్లన్నీ చేసేలా కూడా ప్రభుత్వానికి ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఇంతటి ప్రతిష్టాత్మకమైన రిపబ్లిక్‌డే వేడుకల్ని రాజ్‌భవన్‌లో నిర్వహించుకోవాలంటూ గవర్నర్‌కు రాష్ట్ర ప్రభుత్వం తెలియజేయడం దారుణమన్నారు. రాష్ట్ర తొలి పౌరురాలికి ఆ విధమైన సమాచారం ఇవ్వడం శోచనీయమన్నారు. ఈ మేరకు పత్రికల్లో వార్తలు చూసి పిటిషనర్ విస్తుపోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే పెరేడ్‌గ్రౌండ్‌లో రిహార్సల్స్ జరిగేవనీ, ఈ ఏడాది మాత్రమే జరగలేదన్నారు. దేశ స్వాతంత్ర్య/గణతంత్ర వేడుకల్లో పిల్లలు పాల్గొనేలా చేయడం ద్వారా జాతీయత ఇనుమడింపజేయడమనే ప్రధాన ఆశయాన్ని నీరుగార్చేలా ప్రభుత్వ తీరు ఉందన్నారు. ప్రభుత్వ చర్య రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించాలని కోరారు. తుది తీర్పు వెలువరించేలోగా గురువారం రిపబ్లిక్‌డే నిర్వహించేలా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. లక్షల మందితో సభలు నిర్వహించేప్పుడు కరోనా అడ్డురాలేదన్నారు. రిపబ్లిక్‌డే జరిపేందుకు మాత్రం కరోనాను సాకు చూపడం అన్యాయమన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ బీఎస్ ప్రసాద్ వాదనలు వినిపిస్తూ, కోవిడ్ కారణంగా ఏర్పాట్లు చేయలేదన్నారు. ఇప్పటికిప్పుడు ఏర్పాట్లు చేయాలని ఆదేశిస్తే అందుకు అనుగుణంగా చేసేందుకు సమయం సరిపోదన్నారు. రాజ్‌భవన్‌లో గవర్నర్ నిర్వహించేందుకు వీలుగా ప్రభుత్వం తెలియజేసిందని వివరించారు. రాష్ట్రంలో కరోనా ప్రభావం ఉన్నందున ఈ నెల 13న రాజ్‌భవన్‌కు లేఖ రాశామని.. రాజ్‌భవన్‌లోనే వేడుకలను జరుపుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. వెబ్ కాస్టింగ్ విధానంలో జనం చూసేలా ఏర్పాట్లు కూడా చేశామన్నారు.

ఇల్లు వాకిలి లేదని పెద్దోనికి పిల్లనిస్తలేరాయే...

బస్వాపురం నిర్వాసిత రైతు ఆవేదన

- తెల్లాసరికే గుండెపోటుతో మృతి
- అధికారులు, ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమంటూ రైతుల రాస్తారోకో
- భువనగిరి మండలం బీఎన్‌తిమ్మాపురంలో ఘటన

'మన పెద్దోని పెండ్లి ఎప్పుడు చేద్దాం.. చిన్న కొడుకులిద్దరికీ పెండ్లి వయసు వచ్చింది. పెద్దోని పెండ్లి కాకపోతే పరువు పోతుంది. పైసలు రాకపోయే.. ఉన్న ఇల్లు నీళ్లల్లో మునిగిపోతుంది. కొత్త ఇల్లు ఎప్పుడు కట్టుకోవాలి. పిల్లగాడు నచ్చినా ఇల్లు లేదని పిల్లని ఇస్తలేరు. 50 రోజుల పైన దీక్షలు చేసినా.. 48 గంటలు కలెక్టరేట్ దగ్గర ధర్నా చేసినా నష్టపరిహారం రాకపోయే.. పిల్లలు ఆగమవుతున్నరు.. ఆటో నడిపితే ఇల్లు గడవదాయే.. మనలాగా.. ఊర్లో ఎంతమంది బాధ పడుతున్నారో.. ఉన్న ఇల్లును తీసుకుంటామని అధికారులు నోటీసులు ఇచ్చే.." అంటూ భార్యతో మాట్లాడుతూ నెత్తీనోరూ కొట్టుకున్న బస్వాపురం రిజర్వాయర్ నిర్వాసిత రైతు తెల్లవారేసరికి గుండెపోటుతో ప్రాణం విడిచాడు.

నవతెలంగాణ - భువనగిరి

యాదాద్రిభువనగిరి జిల్లా బస్వాపురం రిజర్వాయర్‌లో భూములు కోల్పోతున్న బీఎన్‌తిమ్మాపురం గ్రామ నిర్వాసితుడు బుధవారం గుండెపోటుతో మృతిచెందాడు. ప్రాజెక్టులో సర్వం కోల్పోతున్నా.. ప్రభుత్వం నష్టపరిహారం పూర్తి స్థాయిలో ఇవ్వక పోవడంతో నిర్వాసితులు నెలరోజులకుపైగా ఆందోళనలు చేసిన విషయం విదితమే. ఈ క్రమంలోనే కలెక్టరేట్ ఎదుట మహాధర్నా కూడా చేశారు. అయితే, నష్టపరిహారం రాకపోగా.. అధికారుల ఒత్తిడి భరించలేక మనోవేదనకు గురై రైతు గుండెపోటతో ప్రాణం కోల్పోయాడు. కుటుంబసభ్యులు, నిర్వాసితులు తెలిపిన వివరాల ప్రకారం..భువనగిరి మండలం బీఎన్ తిమ్మాపురం గ్రామానికి చెందిన జూపల్లి నరసింహ(48)కు ఎకరం పొలం ఉంది. బస్వాపురం రిజర్వాయర్‌లో భూమిని కోల్పోతున్నాడు. అందులో అర ఎకరానికి నష్టపరిహారం డబ్బులు వచ్చాయి. మరో అర ఎకరం ప్రభుత్వ భూమి కావడంతో డబ్బులు ఇవ్వడం లేదు. పెళ్లీడుకొచ్చిన ముగ్గురిలో పెద్దవానికి పెండ్లి చేద్దామంటే ఇల్లు.. వాకిలి లేదని వచ్చిన సంబంధాలు తిరిగి వెళ్లిపోతున్నాయి. అరకొరగా వచ్చిన డబ్బులతో ఇల్లు కట్టుకుందామంటే నేటికీ స్థలం కేటాయించలేదు. ఈ క్రమంలోనే మంగళవారం ఇల్లు ఖాళీ చేయాలంటూ రెవెన్యూ అధికారులు నోటీసులు అందజేశారు. దాంతో రాత్రి కుటుంబీకులతో మాట్లాడుతూ ఆందోళనకు గురయ్యాడు. బుధవారం ఉదయం నరసింహ గుండెపోటుతో మృతిచెందాడు. రైతుకు భార్య, ముగ్గురు కొడుకులు ఉన్నారు. ఈ విషయంపై రైతు భార్య స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతదేహానికి పోలీసులు పంచనామా చేసి జిల్లా కేంద్ర ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం తర్వాత మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.



మృతదేహంతో రాస్తారోకో

కుటుంబ సభ్యులతోపాటు గ్రామస్తులంతా రైతు మృతదేహాన్ని తీసుకెళ్లి బస్వాపురం రిజర్వాయర్ క్యాంపు కార్యాలయం వద్ద పెట్టారు. అక్కడే ధర్నా నిర్వహించారు. అక్కడ ఎవరూ సరైన సమాధానం చెప్పకపోవడంతో మృతదేహంతో కలెక్టరేట్‌కు బయలు దేరగా.. మధ్యలో పోలీసులు అడ్డుకున్నారు. దాంతో భువనగిరి పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని మాస్కుంట గ్రామంలోని ఆంజనేయ స్వామి గుడి వరంగల్ రహదారి వద్ద రాస్తారోకో చేశారు. సుమారు రెండుగంటల పాటు బైటాయించారు. రెవెన్యూ అధికారులు అక్కడికి చేరుకొని వారికి నచ్చజెప్పినా ఒప్పుకోలేదు. ఇరిగేషన్ అధికారులు, పోలీసులు, రెవెన్యూ అధికారులు గ్రామ స్తులు, సీపీఐ(ఎం), సీపీఐ నాయకులతో చర్చలు జరిపారు. రైతు కుటుం బానికి రూ.2 లక్షలు అందిస్తామని తెలిపారు. నిర్వాసితులకు త్వరితగతిన ఇండ్ల స్థలాలు అందిస్తామని హామీ ఇచ్చారు. దీంతో శాంతించిన గ్రామస్తులు రాస్తారోకో విరమించారు. అందులో భాగం గా లక్ష రూపాయలు నగదు వెంటనే ఇచ్చారు. మరో 10 రోజుల్లో మిగతా లక్ష రూపాయలు ఇస్తామని హామీనిచ్చారు. ఈ ధర్నాలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొండమడుగు నర్సింహ, సింగిల్ విండో మాజీ చైర్మెన్ ఎడ్ల సత్తిరెడ్డి, సర్పంచ్ పిన్నం లత, ఎంపీటీసీ ఉడుత రాధిక ఆంజనేయులు, ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రావుల అనురాధ నందు, మాజీ ఎంపీ టీసీ జిన్న మల్లేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కోండపురం యాదగిరి, మండల కార్యదర్శి బోల్లేపల్లి కిషన్, డీవైఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు, రావుల రాజు, పాల్గొన్నారు.

శాశ్వత పరిష్కారం కావాలి
వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ

బస్వాపురం ప్రాజెక్టులో ముంపునకు గురవుతున్న బీఎన్ తిమ్మాపురం నిర్వాసితు లకు తాత్కాలిక ఉపశమనం కాకుండా శాశ్వత పరిష్కా రానికి ప్రభుత్వం, అధికారులు కృషి చేయాలి. ఆర్‌అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలి. 250 గజాల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.10లక్షలు, భూమి నష్ట పరిహారం పూర్తి స్థాయిలో అందించాలి. నష్టపరి హారం అందించే వరకు క్యాంపు కార్యాలయం ఎత్తేయాలి.

బీసీ ఆత్మగౌరవ భవన నిర్మాణాలకు ముహూర్తం ఖరారు

- మంత్రి గంగుల కమలాకర్ వెల్లడి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

బీసీ కుల సంఘాల భవనాల నిర్మాణాలకు ముహూర్తాలు ఖరారు చేసినట్టు మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. ఫిబ్రవరి 5న కొకాపేట్‌లో, 6న ఉప్పల్ భగాయత్‌లో సామూహిక భూమి పూజలు నిర్వహించనున్నట్టు వివరించారు. 16 భవన నిర్మాణాలు ప్రభుత్వ ఆధ్వర్యంలో, 18 బీసీ ఏక సంఘాల సారథ్యంలో నిర్మాణాలు చేపడుతున్నామని బుధవారం 32 బీసీ కుల సంఘాల నేతలతో జరిగిన సమీక్షా సమావేశంలో తెలిపారు. 41 బీసీ ఆత్మగౌరవ భవనాల కోసం ప్రభుత్వం 87.3 ఎకరాల భూమిని కేటాయించిందన్నారు. మార్చి 31వ తేదీ లోగా ఆయా భవనాల శ్లాబుల నిర్మాణం పూర్తి కావాలనీ, లేని పక్షంలో ప్రభుత్వమే వాటిని తీసు కొని నిర్మిస్తుందని స్పష్టం చేశారు. మౌలిక వసతుల కల్పన కోసం అడ్‌హాక్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే సంఘాలు నిర్మించుకునే ఆత్మగౌరవ భవనాలకు లైజనింగ్ ఆఫీసర్లను నియమించి సహకారాన్ని అందిస్తామన్నారు. సమావేశ మందిరాలు, కళ్యాణ వేదికలు, హాస్టళ్ల, రిక్రియేషన్ తదితర సకల సదుపాయాలతో నిర్మాణాలు చేపడుతున్నామనీ, దసరా లోపు ఆత్మగౌరవ భవనాలు ప్రారంభమవ్వాలని చెప్పారు. బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఎమ్మెల్యే ముఠాగోపాల్, ఎమ్మెల్సీ బండాప్రకాశ్, రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) ఎస్ తిరుపతిరావు, మేడ్చల్ అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులకు మంత్రి సత్యవతి రాథోడ్ అభినందనలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

హైదరాబాద్ మాసబ్ ట్యాంక్‌లోని డీఎస్ఎస్ భవన్‌లో గ్రూప్-1 మెయిన్స్‌కు సెలెక్ట్ అయిన 123 మంది ట్రైబల్ వెల్ఫేర్ స్టడీ సర్కిల్ విద్యార్థులను రాష్ట్ర గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజేంద్రనగర్ స్టడీ సర్కిల్‌తో పాటు రాష్ట్రంలోని ఇతర ఎస్టీ స్టడీ సెంటర్లలో కోచింగ్ తీసుకుని మెయిన్స్‌కు సెలెక్ట్ అయిన విద్యార్థులకు మాత్రమే ట్యాబ్‌లు, ప్రతినెల రూ.5 వేలు స్టైఫండ్‌ను ప్రభుత్వం అందచేస్తుందని తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, జీసీసీ జీఎమ్ సీతారాం నాయక్, జేడీ సబుజ్జల, స్టేట్ మిషన్ మేనేజర్ లక్ష్మీప్రసాద్, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

భారీ ఎత్తున ఐపీఎస్‌ల బదిలీలు

- 60 మంది అధికారులకు స్థాన చలనం

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో భారీ ఎత్తున ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం బుధవారం రాత్రి ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఒకేసారి 60 మంది వరకు ఐపీఎస్ అధికారులను బదిలీ చేయటం ఇదే మొదటి సారి. బదిలీ అయినవారిలో ఎస్పీ స్థాయి నుంచి ఐజీ స్థాయి అధికారుల వరకు ఉన్నారు. ఇందులో కొందరు నాన్‌కేడర్ వ్యక్తులతో పాటు మరికొందరు ర్యాంకు ప్రమోటీ ఐపీఎస్ అధికారులున్నారు.

మోడీ విధానాలు మార్చుకో.. లేకుంటే గద్దె దించుతాం

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్

- చాప కింద నీరులా రైతు వ్యతిరేక విధానాలు
- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ
- మోడీ పాలనలో అన్నదాతల ఆకలి చావులు
- ప్రముఖ సినీ డాన్సర్ రాకేష్ మాస్టర్
- సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలో ట్రాక్టర్ల ర్యాలీ



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు మార్చుకోకుంటే మోడీని గద్దె దించుతామని తెలంగాణ రైతు సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు టి.సాగర్, పశ్య పద్మ హెచ్చరించారు. మోడీ పాలనలో అన్నదాతలకు ఆకలి చావులు తప్పడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఇబ్రహీంపట్నం చౌరస్తా నుంచి బొంగ్లూర్ మీదుగా ఇబ్రహీంపట్నం అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టి.సాగర్ మాట్లాడుతూ.. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయడంలో మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. పంట ఉత్పత్తికి 50 శాతం అదనపు మద్దతు ధర అందజేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు. కేరళ ప్రభుత్వం మాదిరిగా రుణ విముక్తి చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. రైతు సంఘాలతో చర్చించకుండా విద్యుత్తు సవరణ బిల్లును పార్లమెంటులో ఆమోదానికి పెట్టడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. 500 రైతు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాటాల ఫలితంగా విద్యుత్ సవరణ బిల్లును వెనక్కి తీసుకున్నప్పటికీ గుట్టుచప్పుడు కాకుండా అమలు చేసే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. గృహ వినియోగదారులకు సైతం నెలకు రూ.800 మినిమం బిల్లు చెల్లించే పరిస్థితి తీసుకురానున్నదన్నారు. కౌలు రైతులకు, రైతాంగానికి నెలకు రూ.5000 పింఛన్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బడా పారిశ్రామిక నేతలకు చెందిన రూ.11 లక్షల కోట్ల రుణాలు మోడీ ప్రభుత్వం ఎలా మాఫీ చేసిందని ప్రశ్నించారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్లు, జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు కొనసాగుతు న్నాయన్నారు. మరో స్వతంత్ర పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

పశ్య పద్మ మాట్లాడుతూ.. 500 సంఘాలతో సంయుక్త కిసాన్ మోర్చా ఏర్పడిందని తెలిపారు. తమ పోరాటాలతోనే మోడీ ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేసిందని గుర్తు చేశారు. కానీ గడిచిన 11 నెలలుగా మోడీ ఇచ్చిన హామీని సైతం అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రముఖ సినీ డాన్సర్ రాకేష్ మాస్టర్ మాట్లాడుతూ.. దేశానికి అన్నం పెడుతున్న రైతాంగం అన్నమో రామచంద్ర అని చస్తున్నా ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు.

కార్మికులు, రైతుల పట్ల అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రైతుల ఆత్మఘోష మోడీకి వినిపించే విధంగా బలమైన ఉద్యమాలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.జంగారెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామచందర్, మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు జంగయ్య, ప్రజాసంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి గ్యాస్ సిలిండర్ పేలి.. ఇద్దరు సజీవ దహనం

నవతెలంగాణ- చేగుంట

మెదక్ జిల్లా చేగుంట మండలం చిన్నశివనూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో మంగళవారం అర్ధరాత్రి 12 గంటలకు గ్యాస్‌సిలిండర్ పేలి ఇద్దరు సజీవ దహనమయ్యారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీలోని పిట్టల అంజమ్మ(59)కు ఇద్దరు కుమారులు, ఒక కూతురు. బతుకు దెరువు కోసం యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు గ్రామానికి వెళ్లింది. చిన్న కుమారుడు రాజేష్ ఖన్నా, భార్య లక్ష్మీ అలియాస్ కవిత చిన్న కుమార్తె మధుమతి(9)ను వెంట పెట్టుకొని రేషన్ బియ్యం, వృద్ధాప్య పింఛన్ కోసం గ్రామానికి మంగళవారం వచ్చారు. రాత్రి భోజనం చేసి కొవ్వొత్తి వెలిగించుకొని పడుకున్నారు. అర్ధరాత్రి 12 గంటలకు గ్యాస్ లీకై సిలిండర్ పేలడంతో మంటలు చెలరేగాయి. ఆ మంటల్లో అంజమ్మ, మధుమతి సజీవ దహనమయ్యారు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ ప్రకాష్‌గౌడ్ సంఘటనా స్థలానికి చేరుకొని ఫైర్‌ఇంజన్ సహాయంతో మంటలు ఆర్పారు. రామాయంపేట సీఐ చంద్రశేఖర్‌రెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. తహసీల్దార్ లక్ష్మణ్‌బాబు, ఆర్ఐ యాదగిరి, పంచాయతీ సెక్రెటరీ ఎల్లం మృతదేహాలకు పంచనామా నిర్వహించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నవతెలంగాణ రంగారెడ్డి రీజీయన్ మేనేజర్.. మహేందర్‌రెడ్డికి పితృ వియోగం



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

నవతెలంగాణ రంగారెడ్డి రీజీయన్ మేనేజర్ మహేందర్‌రెడ్డి తండ్రి దూదిపాల ఇంద్రారెడ్డి(85) అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతిచెందారు. హైదరాబాద్‌లోని అంబర్‌పేటలో నివాసం ఉంటున్న ఇంద్రారెడ్డి ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేశారు. అతనికి భార్య, ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు. నవతెలంగాణ రంగారెడ్డి రీజీయన్ మేనేజర్ మహేందర్‌రెడ్డి అందరి కంటే చిన్నవాడు. ఇంద్రారెడ్డి కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. అతన్ని నగరంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ఈ క్రమంలో అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి బుధవారం రాత్రి చనిపోయారు. ఆయన మృతి పట్ల నవతెలంగాణ ఎడిటర్ సుధాభాస్కర్, సీజీఎం ప్రభాకర్ సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే నవతెలంగాణ జనరల్ మేనేజర్స్, మేనేజర్స్, బోర్డు మెంబర్లు, సిబ్బంది ఇంద్రారెడ్డి మృతికి సంతాపం వ్యక్తం చేశారు.

ఎస్‌బిఐ ఉద్యోగుల రూ.33.78 లక్షల విరాళం



హైదరాబాద్ : ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే ఫండ్‌కు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ సర్కిల్ ఉద్యోగులు రూ.33,78,200 నిధులను విరాళంగా ప్రకటించారు. ఈ మొత్తం విలువ చేసే చెక్కును బుధవారం ఆ బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ అమిత్ జింగ్రాన్ బృందం గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్‌కు అందజేశారు. బ్యాంక్ సిబ్బంది చొరవను గవర్నర్ ప్రశంసించారు. ఈ సంస్థకు ఇచ్చిన నిధులను సైన్యంలో పని చేసిన మాజీ సైనికులు, భర్తలను కోల్పోయిన వారి సంక్షేమానికి ఉపయోగిస్తారు.

షెడ్యూల్ పరిశ్రమల కనీసవేతన జీవోలు సవరించాలి

- విడుదల చేసిన ఐదు జీవోలను గెజిట్ చేయాలి : సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని 73 షెడ్యూల్ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాల జీవోలను సవరించాలనీ, గతేడాది విడుదల చేసిన ఐదు రంగాల కనీస వేతనాల జీవోలను గెజిట్ చేసి అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పారిశ్రామిక కార్మికుల రాష్ట్రస్థాయి వర్క్‌షాపును సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చుక్కరాములు మాట్లాడుతూ..1948 కనీస వేతనాల చట్టం ప్రకారం ఐదేండ్లకోసారి వేతనాలు పెంచాలన్నారు. కానీ, రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఎనిమిదున్నరేండ్ల కాలంలో ఒక్కసారి కూడా పెంచలేదని విమర్శించారు.

దీంతో కార్మికులు వేల కోట్ల రూపాయలను వేతనాల రూపంలో నష్టపోతున్న తీరును వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు సవరించాలనీ, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పారిశ్రామిక కార్మికుల సమస్యలపై అధ్యయనం కోసం ఫిబ్రవరి నెలంతా కార్మికులు సర్వేలు చేయాలనీ, వాటి పరిష్కారం కోసం ఆందోళనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వానికి, కార్మిక శాఖ అధికారులకు వినతి పత్రాలు కూడా అందజేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో క్లస్టర్ కమిటీ కన్వీనర్ భూపాల్, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య, పి.జయలక్ష్మి, టి.వీరారెడ్డి, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శులు జె. వెంకటేష్, బి. మధు, పి. శ్రీకాంత్, కె. రమేష్, బి. మల్లేశం, కె. గోపాలస్వామి, కోశాధికారి వంగూరు రాములు, రాష్ట్ర నాయకులు చంద్రమోహన్, విష్ణు, జగదీష్, సాయిలు, ఆంజనేయులు, శ్రీను, నరసింహ, బ్రహ్మాచారి, మీనా, కవిత, రాజు, అజయ్‌బాబు పాల్గొన్నారు.

మనుగడ సాధించాలంటే కావాల్సింది బలమో, తెలివితేటలో కాదు. మార్పుకు తొందరగా అలవాటు పడటం -డార్విన్

సంపాదకీయం

దేవుడి పగేనా?!

దేవుడు పగపడతాడా? అసలు తన 'సృష్టి'పై తానే పగపట్టగలడా? మరి జోషీమఠ్ కుంగిపోవడం భగవత్ సంకల్పమేనని చెప్పిన ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రిని ఏ కోవలో జమెయ్యాలి? సృష్టి, స్థితి, లయ కారకులని త్రిమూర్తులకు "వర్క్ డివిజన్" ఉంది. స్థితి, లయ కారకులైన విష్ణువుకు, శివుడికి అత్యంత ప్రఖ్యాత ఆలయాలున్న బదరీనాథ్, కేదార్‌నాథ్

ప్రకృతి విధ్వంసాన్ని పెట్టుబడి లాభాల కోసం అనుమతించే పాలకులున్నంత కాలం దేవాలయాలు మూసెయ్యాల్సిందే! (2013లో కేదర్‌నాథ్ లాగా) భక్తుల ప్రాణాలకూ రక్షణ ఉండదు. చార్‌ధామ్ పేరుమీద మోడీ సర్కార్‌కు ఓట్లు రావచ్చేమోగాని, పర్యావరణం సర్వనాశనం అవుతుంది. గ్లాస్‌గో (కాప్-26)లో ప్రగల్భాలు మర్చిపోవద్దు మోడీ ప్రభుత్వమా!

ఆలయాలను, వాటిని దర్శించేందుకు వచ్చే భక్తకోటినీ ఆ దేవుళ్ళిద్దరూ కల్సి 'లయి'స్తారా? మానవ తప్పిదాలను, 'పాపాల'ను పాపం! ఆనోరులేని దేవుళ్ళపై నెట్టేయడం అన్యాయం కదా!

ఆంగ్లంలో "హిమాలయన్ బ్లండర్" అనే నానుడి ఉంది. ప్రస్తుతం హిమాలయ పర్వతాల్లో హిమాలయన్ బ్లండర్ జరుగుతోంది. ఇది ఉత్తరాఖండ్‌లోనే కాదు, అటు హిమాచల్ నుండి సిక్కిం వరకు జరుగుతోంది. ప్రస్తుతం ఆర్టికల్ 370 రద్దు పుణ్యమా అని రేపు కాశ్మీర్‌లోనూ జరుగుతుంది. ఎన్ఆర్ఎస్ఎతో సహా 12 శాస్త్రవేత్తల సంఘాలు జోషీమఠ్ ఉన్న ప్రాంతం 99శాతం భూపాతం (ల్యాండ్ స్లైడ్) ఉండే ప్రాంతమేనని ఏనాడో చెప్పాయి. కాని ఇటీవల ఢిల్లీలో జరిగిన శాస్త్రవేత్తల మీటింగులో ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి జోషీమఠ్ వ్యవహారమంతా "భగవంతుడి లీలే"నని బల్లగుద్ది మరీ వాదించిన సంఘటన మనల్ని అవాక్కయ్యేలా చేస్తుంది. జోషీమఠ్ అంటే మన శంకరమఠం లాంటి భవనం కాదు. 27వేల మంది ప్రజలు నివశించే ఒక పట్టణం. హిందువులు అత్యంత పవిత్రంగా భావించే బదరీనాథ్, హేమకుండ్ సాహిబ్ వంటి పుణ్యక్షేత్రాలకు ముఖద్వారం. ప్రపంచ ప్రఖ్యాత మంచు ఆటల కేంద్రం అవులి ఉన్నదక్కడే. ప్రపంచంలోనే అత్యంత పొడవైన 'రోప్‌వే' ఈ పట్టణంపై నుండే పోతుంది. "ఇది ఒక పట్టణమే కాదు సాంస్కృతిక వారసత్వం" అని ఆ ప్రాంతాన్ని పరిశీలించిన సీపీఐ(ఎం), సిఐటియు బృందం చెప్పింది అక్షర సత్యం. మానవ తప్పిదం వల్లా, ఆశ్రిత పెట్టుబడిదార్ల లాభాపేక్ష వల్లా నేడీ పట్టణం కూలిపోవడానికి సిద్ధంగా ఉంది. ఇప్పటికే సగం పట్టణం నివాసయోగ్యం కాకుండా పోయింది. సునీతా నారాయణ్ రాసినట్లు "అదొక మానవ విషాదం.మనిషి స్వయం కృతం."



1976లోనే ఘర్వాల్ కమిషనర్ ఎమ్.సి.మిశ్రా కమిషన్ "ఇదొక మునిగిపోయే పట్టణమని, ఇక్కడ ఏ నిర్మాణాలు చేపట్టవద్దని" నివేదిక ఇచ్చింది. ఏ ప్రభుత్వమూ దాన్ని ఖాతరు చేయలేదు. ప్రత్యేకంగా 2014 తర్వాత భారీ హెూటళ్ల నిర్మాణం సాగిపోతోంది. స్థానికులు అడ్డుపడుతున్నా తపోవన్ - విష్ణుగాడ్ 520 మె.వా. హైడల్ స్టేషన్ నిర్మాణం సాగుతోంది. ఎన్‌టిపిసి వారి ఈ ప్రాజెక్టు జోషీమఠ్ క్రిందికే తవ్వేశారు. నాలుగు పుణ్యక్షేత్రాలను కలిపే 'చార్‌ధామ్' ప్రాజెక్టును 'ఉభయ తారకం'గా ఉండేలా 2016లో మోడీ సర్కార్ ప్రారంభించింది. రూ.12వేల కోట్ల ఈ ప్రాజెక్టుని చిన్న చిన్న ముక్కలుగా చేసి పర్యావరణ అనుమతులు గోల తప్పించేసింది. ఎక్కడికక్కడ 'అస్మదీయుల' హెూటళ్ళు వెలుస్తున్నాయి. నాలుగు లైన్ల రోడ్ నిరాఘాటంగా నిర్మాణం సాగిపోతోంది. అదీ జోషీమఠ్ అంచునే పెద్ద పెద్ద బ్లాస్టింగులు జరగడంతో ఆ పట్టణానికి ప్రమాదం ముంచుకొచ్చింది.

బహుశా ఉత్తరాఖండ్ పెట్టుబడి లాభాపేక్షకి, ఆశ్రిత పెట్టుబడిదారీ విధానానికి బ్రహ్మాండమైన ఉదాహరణ. వంద డ్యామ్‌లు, 450 జలవిద్యుత్ ప్రాజెక్టులకు ప్లాన్ చేసినట్టు ఒక నివేదిక తెల్పుతోంది. ఈ నిర్మాణంలో వచ్చేరాళ్ళు, రప్పల్ని, అన్ని రూల్స్‌కి భిన్నంగా నదుల్లోనే వేయడంతో, దాన్ని పాలకులు పట్టించుకోకపోవడంతో ఉపద్రవాలు ముంచుకొస్తున్నాయి. భూపాతం వల్ల 1894లో భీకర వరదలు రాగా, ఇష్టాను సారం అడవుల నరికివేత వల్ల 1970లో వరదలొచ్చాయి. 2013లో కేదర్‌నాథ్ పెను ముప్పు, 2021లో తపోవన్ - రైనీ ప్రమాదంలో 200 మంది కార్మికులు జలసమాధి అయినా బుద్ధిరాని పాలకులు పెట్టుబడి లాభాపేక్ష కోసం ఈ ప్రాజెక్టులకు తెరతీశారు. పెద్ద ఎత్తున జల విద్యుదుత్పత్తి జరిగే ఉత్తరాఖాండ్ వాసులు సైతం మనలాగే అధిక విద్యుత్ చార్జీలు చెల్లించాల్సి రావడం విరోధా భాసకు పరాకాష్ట!

ఇంత జరుగుతున్నా మీడియా ముందు నోరిప్పరాదని మొన్ననే శాస్త్రవేత్తలను, ఇస్రో వంటి సంస్థలను శాసించింది మోడీ సర్కార్. 2020, 21లో కరోనా కాలంలోనూ ఈ విధంగా శాస్త్రవేత్తల నోరు నొక్కేసరికి పుక్కటి పురాణాలు యధేచ్ఛగా ప్రచారమైనాయి. స్థానికులు పోరాడుతూనే ఉన్నారు. అవి దేశానికి తెలియ చేయాల్సిన మీడియా కార్పొరేట్ల చేతిలో, పైగా అంబానీ, అదానీ చేతిలో బందీగా ఉంది.

సుప్రీం కోర్టు దీన్ని పరిగణనలోకి తీసుకుని ఒక కమిటీని నియమించింది. ఈ ప్రాజెక్టులు, నిర్మాణాలు తక్షణం ఆపాలంది. ఆ తర్వాత మరో కమిటీని నియమించింది. అది మొదటి కమిటీనే బలపరిచింది. ఆ తర్వాత మరో కమిటీ వేశారు. సదరు కమిటీ పైనివేదికల్ని తిరగేసింది. ప్రకృతి విధ్వంసాన్ని పెట్టుబడి లాభాల కోసం అనుమతించే పాలకులున్నంత కాలం దేవాలయాలు మూసెయ్యాల్సిందే! (2013లో కేదర్‌నాథ్ లాగా) భక్తుల ప్రాణాలకూ రక్షణ ఉండదు. చార్‌ధామ్ పేరుమీద మోడీ సర్కార్‌కు ఓట్లు రావచ్చేమోగాని, పర్యావరణం సర్వనాశనం అవుతుంది. గ్లాస్‌గో (కాప్-26)లో ప్రగల్భాలు మర్చిపోవద్దు మోడీ ప్రభుత్వమా!

రవాణా కార్మికుల సంఘర్ష యాత్ర - అనుభవాలు


ఎస్. వీరయ్య

రాష్ట్రంలో రవాణా కార్మికుల సంఘర్ష యాత్రకు అనూహ్యమైన స్పందన వచ్చింది. విలువైన అనుభవాలు ఇచ్చింది. సమస్యలతో సతమతమవుతున్న రవాణా కార్మికులలో విశ్వాసం నింపింది. సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలన్న స్ఫూర్తి నింపింది. కార్మికుల సమస్యలు తెలుసుకోవటం, వారిని సంఘటితం చేయటం, పోరాట చైతన్యం నింపటం ఈ యాత్ర లక్ష్యం.

'ఇల్లు చూసి నన్ను చూడు' అన్నట్టున్నది రవాణా కార్మికుల బతుకు చిత్రం. యాత్ర బృందం రవాణా కార్మికులిండ్లలోనే బస చేసింది. వారి ఇండ్లలోనే భోజనాలు చేసింది. దీనివల్ల వారి కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడే అవకాశం దొరికింది. ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక పరిస్థితులు, సమస్యలు సన్నిహితంగా పరిశీలించేందుకు ఉపయోగపడింది. కుటుంబాలతో మమేకం కావడంతో కుటుంబ సభ్యులు ఎంతో ఆప్యాయత ప్రదర్శించారు. నాయకులు తమ ఇంటికి రావటం, వారు పెట్టింది తినటం, అగ్గిపెట్టెల్లాంటి తమ ఇండ్లలో, మురికి కూపాల పరిసరాలలో, వారితో పాటు బస చేయటం వారికి ఆశ్చర్యం కలిగించింది. అందుకే హృదయపూర్వకంగా ఆదరించారు. ఇరుకు గదులు... ఒకరు పడుకుంటే మరొకరు నిలబడేందుకు కూడా చోటులేని ఇండ్లు కూడా ఉన్నాయి. ఇలాంటి ఇండ్లలో కుటుంబాలు బతుకుతున్నాయంటేనే వారి ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి ఇండ్లలో నాయకులు కూడా వారితో పాటు నేలపైన చాప పరుచుకుని నిద్రించటం వారిలో విశ్వాసం పెంచింది. ఈ కుటుంబాలలో దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, ఆర్థికంగా వెనుకబడిన వారు, హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు అందరూ ఉన్నారు.

హైదరాబాద్ నడిబొడ్డున, చెత్త సేకరించే వాహనాల డ్రైవర్ ఇంట్లో భోజనం చేసాం. రెండు ఇండ్ల మధ్య ఇద్దరు మనుషులు ఎదురైతే నడవటం కష్టం. ఒక ఆటో డ్రైవర్ ఇంట్లో బస చేయడానికి పోయాం. బృందం పడుకుంటే ఆ

ఈ కార్మికులంతా అనేక కులాలూ, ప్రాంతాలూ, హిందూ, ముస్లిం, క్రైస్తవ కుటుంబాలలో జన్మించినా, వారంతా రవాణా కార్మికులన్న వాస్తవాన్నే గుర్తిస్తున్నారు. అందరూ కలిసే తమ యూనియన్లకు ఐక్యంగా నాయకత్వం వహిస్తున్నారు. కార్మికులంతా సమైక్యంగా నడుస్తున్నారు. ఈ ఐక్యతను దెబ్బకొట్టటం కోసమే మోడీ ప్రభుత్వం మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నది. భావోద్వేగాలను రెచ్చగొడుతున్నది. ఈ కుతంత్రాలను అధిగమించి, ఐక్యంగా పోరాడినప్పుడే రవాణా కార్మికులకు, ఆర్టీసీలకూ ఉరితాడుగా మారిన మోటారు వాహన సవరణ చట్టాన్ని వెనక్కి కొట్టగలం. మోడీ ప్రభుత్వం మెడలు వంచి హక్కులు కాపాడుకోగలం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద పోరాడి సంక్షేమ బోర్డులు సాధించుకోగలం.

కుటుంబ సభ్యులకు స్థలం లేదని అర్థమైంది. ఒక్కరం అక్కడ ఉండి, మిగిలిన నాయకులు మరో ఇంటికి వెళ్ళారు. కారు డ్రైవర్ ఇంట్లో భోజనానికి పోయాం. చెత్త కుప్పలో విసిరేసినట్టున్న ఆ ఇంటికి నాయకులు రావటం, భోజనం చేయటం వారు ఊహించలేదు. మిధాని డిపో పక్కన, ఫుట్‌పాత్ మీద గూడు కట్టుకున్న గిరిజన ఆటో డ్రైవర్ ఇంట్లో టిఫిన్ చేయటం ఆ ఇంటి ఇల్లాలుకు ఎంతో సంతోషం కలిగించింది. చెత్త డంపింగ్ యార్డ్ కార్మికుడి ఇంట్లో భోజనం చేసి, మరో కార్మికుడి రాజీవ్ గృహకల్ప ఇంట్లో బసచేసాం. వీరూ గిరిజనులే. ఒక ఆటో డ్రైవర్ ఇంట్లో గదికీ, వంటగదికీ మధ్య తలుపులు లేవు. ఫ్రిజ్ తలుపు సరిగా పడలేదని సర్దబోయాను. తలుపు ఊడిపడింది. అది పనిచేయదండీ అని అప్పుడు చెప్పాడు ఆ డ్రైవర్. ఇద్దరు డ్రైవర్ల ఇండ్లలో నిద్రించే సమయానికి కుటుంబ సభ్యులు లేరు. స్థలం లేక, పక్కింటిలో సర్దుకున్నారు. కిరాణా దుకాణంతో నష్టపోయి కారు డ్రైవరుగా మారిన చిరు వ్యాపారి, శవాల ఫ్రీజర్ కూడా నిర్వహించటం గమనార్హం. ఒక పూట వారి ఆతిథ్యం స్వీకరించాం. మరో గూడ్స్ ఆటో డ్రైవర్ మా బసకు ఏర్పాటు చేసిన గదిలో మంచి పరుపూ,



మంచం, సోఫా, నిలువుటద్దం ఉన్నాయి. తీరా వారు నివసించే ఇల్లో చూస్తే గాలీ, వెలుతురు ప్రసరించని రేకుల కొట్టం. తమ బతుకు చిత్రం కనిపించకుండా, అతిథులకు మర్యాద చేసి పంపే ప్రయత్నమని అర్థమైంది.

యాత్రకు సీఐటీయూ రాష్ట్ర నాయకులు ఎస్. వీరయ్య, పి. శ్రీకాంత్ సారథ్యం వహించారు. కూరపాటి రమేశ్ సమన్వయకర్తగా వ్యవహరించారు. రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలనీ, ఆర్టీసీని పరిరక్షించాలని, 'మోటారు వాహనాల సవరణ చట్టం-2019'ని సవరించాలని కోరుతూ ఈ యాత్ర సాగింది. ఈ నెల 3న ఖమ్మంలో ప్రారంభమైన యాత్ర 11న సాయంత్రం సంగారెడ్డిలో ముగిసింది. సంఘర్ష్ యాత్ర 24 జిల్లాలలో, 49 కేంద్రాలలో కార్మికులను కలిసింది. 2780 కి.మీ. యాత్ర సాగింది. అన్ని కేంద్రాలలో కార్మికులు యాత్ర బృందానికి ఘనమైన స్వాగతం పలికారు. హైదరాబాద్, వరంగల్ మహానగరాలలోనూ, సంగారెడ్డి, హనుమకొండ, మహబూబాబాద్, మిర్యాలగూడ వంటి పట్టణాలలోనూ వందలాదిగా కదిలిన కార్మికుల స్పందన ప్రత్యేకంగా చెప్పుకోదగింది. నిజామాబాద్, సంగారెడ్డి, మిర్యాలగూడ పట్టణాలలో ప్రత్యేకంగా రవాణా కార్మికులు విరాళాలు ఇచ్చి ఉద్యమనిధిగా యాత్ర బృందానికి అందజేసారు. దీనికి తోడు యాత్ర ఆరంభం నుంచి చివరిదాకా కార్మికులు తమకు తోచిన మేరకు విరాళాలు యాత్ర హుండీలో వేసి సహకరించారు.

కార్మికులు అడ్డాల సమస్యతో సతమతమవుతున్నారు. వీరిని పోలీసులు ఊరవతలకి, బస్‌స్టాండులూ, మార్కెట్లకూ దూరంగా తరుముతున్నారు. ఆర్టీసీ బస్సు దిగిన ప్రయాణీకులు, మార్కెట్లో సరుకులు కొనుగోలు చేసిన జనం, సినిమాహాల్స్ నుంచి బయటకు వచ్చినవారు, దేవస్థానాలు సందర్శించిన భక్తులు బయటకురాగానే ఆటోలు, కార్లూ, మాక్సీ క్యాబ్‌లూ అందుబాటులో ఉండాలని కోరుకుంటారు. అందుకే ఇలాంటి చోట్ల అడ్డాలుంటే ప్రయాణీకులకు సౌకర్యంగా ఉంటుంది. డ్రైవర్లకు ఆదాయం కూడా ఉంటుంది. అధికారులకూ, పోలీసులకూ మాత్రం ఈ సోయిలేదు. పోలీసుల వేధింపులకు అవధులు లేవు. యాదగిరిగుట్టమీదకు బస్సులు, కార్లు అనుమతించారు. ఆటోలను మాత్రం అనుమతించటం లేదు. భక్తుల కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించటం హర్షించదగిందే. అదే సమయంలో ఖర్చు భరించగలిగే వారికి, తమ ఇంటికి దగ్గర నుంచే కారులో కుటుంబ సమేతంగా బయలుదేరి గుట్టమీదకు వెళ్ళేందుకు అనుమతించారు. కానీ ఆ స్థోమత లేనివారు, ఆటోలలో వెళ్ళడానికి మాత్రం అనుమతించటం లేదు. ఇది పేదల పట్ల, ఆటో డ్రైవర్ల పట్ల వివక్ష. ప్రమాదాలు జరిగినప్పుడు మరణించిన, అంగవికలురైన కార్మికుల కుటుంబాలను, ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న కుటుంబాలను ప్రభుత్వం పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఆన్‌లైన్ కంపెనీల దోపిడీ కూడా చెప్పారు. ఒకే ఆన్‌లైన్ పోర్టల్‌తో పనిచేస్తున్న కార్మికులను గ్రూపులుగా విడగొట్టి అనైక్యత సృష్టిస్తున్నారు. లారీ కార్మికులను పెద్ద పెద్ద కంపెనీలు బెంగుళూరు, ముంబై, చెన్నై లాంటి సుదూర ప్రాంతాలలో పనిలేదని వదిలేస్తున్నారని గోడు వినిపించారు. స్వరాష్ట్రానికి రావడానికి ఖర్చులు కూడా ఇవ్వరు. స్థానిక కార్మికులను తొలగించి వలస కార్మికులను నియమిస్తున్నారు. వలస కార్మికులు ప్రశ్నిస్తే స్థానికులను నియమిస్తున్నారు. చెత్త రవాణా చేసే వాహనాల రిపేర్లు, డీజిల్ ఖర్చులు కూడా డ్రైవర్లే భరించవల్సి వస్తున్నదని చెప్పారు. ఫైనాన్స్ సంస్థల వేధింపులకు హద్దులు లేవు. హైర్ బస్సు కార్మికులకు పనిగంటలు లేవు. ఆర్టీసీలో యూనియన్లమీద, కార్మికుల మీద అమలు చేస్తున్న ఆంక్షల పట్ల ఆందోళన వ్యక్తం చేసారు. రెండు విడతలు వేతన సవరణ జరుగక పోవటం, డీఏ బకాయిలు పెండింగ్ పెట్టడం లాంటి సమస్యల గురించి ఆవేదన వ్యక్తం చేసారు. మెడికల్ అన్‌ఫిట్ అయిన వారికి సులభతరమైన పనులు

రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలనీ, ఆర్టీసీని పరిరక్షించాలని, 'మోటారు వాహనాల సవరణ చట్టం-2019'ని సవరించాలని కోరుతూ ఈ యాత్ర సాగింది. సంఘర్ష్ యాత్ర 24 జిల్లాలలో, 49 కేంద్రాలలో కార్మికులను కలిసింది. 2780 కి.మీ. యాత్ర సాగింది. అన్ని కేంద్రాలలో కార్మికులు యాత్ర బృందానికి ఘనమైన స్వాగతం పలికారు.వందలాదిగా కదిలిన కార్మికుల స్పందన ప్రత్యేకంగా చెప్పుకోదగింది. రవాణా కార్మికులు విరాళాలు ఇచ్చి ఉద్యమనిధిగా యాత్ర బృందానికి అందజేసారు.

ఇవ్వనందువల్ల పెట్రోల్ పంపులో పనిచేస్తున్న ఘటనలు కూడా మా దృష్టికి వచ్చాయి.

యాత్ర బృందానికి అడ్డాలమీద, ఆర్టీసీ డిపోలలో వివిధ యూనియన్ల నుంచి సంఘీభావం తెలిపారు. వీరిలో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, అనేక ఇండిపెండెంట్ యూనియన్ల నాయకులున్నారు. ఆర్టీసీ డిపోలలో ఎస్‌ఎంయూ, ఎంప్లాయీస్ యూనియన్ల నాయకులు, కార్యకర్తలు కూడా సాదరంగా ఆహ్వానించారు.

ఈ కార్మికులంతా అనేక కులాలూ, ప్రాంతాలూ, హిందూ, ముస్లిం, క్రైస్తవ కుటుంబాలలో జన్మించినా, వారంతా రవాణా కార్మికులన్న వాస్తవాన్నే గుర్తిస్తున్నారు. మాకు స్వాగతం పలికిన ఒక యూనియన్ పేరు జై హనుమాన్ ఆటో వర్కర్స్ యూనియన్. దాని అధ్యక్షుడు మన్సూర్ పాషా. తనకు పరిచయస్తులైన హిందూ కుటుంబాలు వచ్చినప్పుడు, గుడిలో తనకున్న పలుకుబడితో గర్భగుడిదాకా తీసుకుపోయి దర్శనం కల్పిస్తాడు. మరో యూనియన్ పేరు జై శ్రీరామ్ ఆటో వర్కర్స్ యూనియన్. దాని ఉపాధ్యక్షుడు రహింతో సహా మా బృందానికి సాదరంగా స్వాగతం పలికారు. ఆది జాంబవ యూనియన్, శ్రీలక్ష్మీ నరసింహ యూనియన్... ఇట్లా పేరు ఏదైతేనేమి? హిందూ, ముస్లిం, క్రైస్తవులన్న తేడా లేదు. దళితులూ, గిరిజనులూ, బడుగు బలహీన వర్గాలూ, అగ్రవర్ణాలన్న దృష్టిలేదు. అందరూ కలిసే తమ యూనియన్లకు ఐక్యంగా నాయకత్వం వహిస్తున్నారు. కార్మికులంతా సమైక్యంగా నడుస్తున్నారు. అతిథ్యం ఇచ్చిన షౌకత్‌అలీ, పాషాల కుటుంబాలైనా, యేసు భక్తుడు బాబు కుటుంబమైనా, దళిత, గిరిజన, వెనుకబడిన తరగతుల కుటుంబాలైనా, అగ్రవర్ణ కుటుంబాలకు చెందిన కార్మికులైనా ఈ యాత్ర బృందాన్ని తమ ఆప్తులుగానే ఆదరించారు. కులాలూ, మతాలూ వారికి అడ్డురాలేదు. సహజమైన లింగభేదం కూడా వారికి అడ్డుగోడ కాలేదు. కార్మికులన్న ఒకే ఒక్క లక్షణం వారందరినీ ఒకే విధంగా స్పందించేటట్టు చేసింది. అదే వారి ఐక్యతకు మూలం. ఈ ఐక్యతను దెబ్బకొట్టటం కోసమే మోడీ ప్రభుత్వం మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నది. భావోద్వేగాలను రెచ్చగొడుతున్నది. ఈ కుతంత్రాలను అధిగమించి, ఐక్యంగా పోరాడినప్పుడే రవాణా కార్మికులకు, ఆర్టీసీలకూ ఉరితాడుగా మారిన మోటారు వాహన సవరణ చట్టాన్ని వెనక్కి కొట్టగలం. మోడీ ప్రభుత్వం మెడలు వంచి హక్కులు కాపాడుకోగలం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద పోరాడి సంక్షేమ బోర్డులు సాధించుకోగలం.



కేజీబీవీలలో బోధనేతర సిబ్బంది బాధలు తీరేదెపుడు?

కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ (కేజీబీవి) పథకాన్ని భారత ప్రభుత్వం 2004 ఆగస్టులో ప్రారంభించింది. ఈ పథకం కింద దేశంలోని విద్యాపరంగా వెనుకబడిన బ్లాకులు, పట్టణాలు, మైనారిటీ కేంద్రీకృత ప్రాంతాలలో ఉన్నత ప్రాథమిక స్థాయిలో బాలికల కోసం రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయబడ్డాయి. దాదాపు మండలానికి ఒక కేజీబీవి ఏర్పాటు చేయబడింది. ఈ పథకం షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల, ఇతర వెనుకబడిన తరగతుల, మైనారిటీ వర్గాల, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాల ఆడపిల్లలకు ఆరవ తరగతి నుండి ఇంటర్ మీడియట్ వరకు నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసారు.

గొప్ప లక్ష్యంతో ఏర్పడ్డ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలలో బోధనేతర సిబ్బంది తీవ్రమైన శ్రమదోపిడీకి గురైతున్నారు. అతి తక్కువ వేతనాలకు అత్యధిక గంటలు పని చేస్తున్నారు. బోధనేతర సిబ్బంది ఏఎన్ఎం, అకౌంటెంట్, అటెండెంట్, స్వీపర్, డే/నైట్ వాచ్ ఉమన్, కుక్స్, కంప్యూటర్ ఆపరేటర్‌లుగా ఏడు రకాల పనులు చేస్తున్నారు. వీరంతా దళిత, గిరిజన, బాగా వెనుకబడిన కులాలకు చెందిన పేద మహిళలే. బాలికలకు నాణ్యమైన విద్యను అందించడంలో వీరి తోడ్పాటు కీలకమైనది.


కాసు మాధవి

వీరు మాత్రం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగక, కనీస వేతనాలు పొందక పేదరికంలో మగ్గుతూ మరొకవైపు రోజుకు పన్నెండు నుండి పద్నాలుగు గంటల అధికపని భారం మోస్తూ మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. విద్యార్థినులకు తగినట్లుగా సిబ్బందిని నియమించకపోవడం, తక్కువ సిబ్బందితో ఎక్కువ పనులు చేయించడం, 10+2గా అప్‌గ్రేడ్ అయిన పాఠశాలలో అదనపు సిబ్బందిని నియమించకపోవడం, పండుగలు, ఆదివారాలలో సెలవులు లేకపోవడం వలన అదనపు పని భారం పెరిగి ఒత్తిడికి, ఆందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా కుక్స్ అధిక గంటలు పనిచేయడం వలన వంట చేస్తున్న క్రమంలో కండ్ల నుండి నీరుకారడం, లంగ్స్ ఇన్ఫెక్షన్‌కు గురవుతున్నారు. పెద్ద పెద్ద గిన్నెలలో వండిన వంటను కిచెన్ నుండి డైనింగ్ హాల్‌కు మోస్తున్న క్రమంలో కడుపు నొప్పి, డిస్క్ సమస్యలు, బహిష్టు సమయంలో అధిక రక్తస్రావానికి గురవుతున్నారు. పని ఒత్తిడి, మనసిక ఆందోళన వలన అనారోగ్యం పాలవుతూ త్వరగా వృద్ధాప్యంలోకి నెట్టబడుతున్నారు.

దేశంలో ప్రజలకు విద్య, ఆరోగ్యం, పౌష్టికాహారం, ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. విద్య, వైద్యం, ఉపాధి పొందడం ప్రజల హక్కు. కాని మన దేశంలో ప్రభుత్వం హక్కుగా ప్రజలకు కల్పించాల్సిన సేవలను తాత్కాలిక చర్యలుగా ఆలోచిస్తూ, ఎప్పుడైనా మూసివేయగల అవకాశం ఉన్న పథకాలను ప్రారంభిస్తున్నది. మరోవైపు ఆ పథకాలకు కూడా తగిన బడ్జెట్ కేటాయింపులు చేయడం లేదు. విద్యకు దూరంగా ఉన్న బాలికల సమగ్ర అభివృద్ధికి పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, విద్య మొదలైనవి కేజీబీవి ద్వారా అందవలసి ఉంది. ఇది దేశంలో ఆడపిల్లలు, పేదరికం, వెనుకబాటుతనం ఉన్నంతకాలం కొనసాగవలసిన చర్య. ఇది శాశ్వతమైన పథకంగా ఉండాలి. ఇందులో పని చేస్తున్న వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం ఇవ్వాలి. కాని ప్రభుత్వం తాత్కాలికమైన పథకంగా కొనసాగిస్తూ, ఇందులో కాంట్రాక్టు కార్మికులను నియమిస్తూ కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నది. ఉదాహరణకు 2004లో కేజీబీవి ప్రారంభించగా గత పందొమ్మిది సంవత్సరాలుగా పథకం కొనసాగుతుంది. దాదాపు రెండు దశాబ్దాలుగా వేలాది మంది కార్మికులు జీవితకాలం పని చేస్తున్నారు. వీరికి ఎలాంటి రక్షణ, సౌకర్యాలు ఉండవు. క్యాజువల్ లీవులు, మెడికల్ లీవులు ఉండవు. గుర్తింపు కార్డులు, బస్ పాసులు ఉండవు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం ఉండదు. పని ప్రదేశంలో ప్రమాదం జరిగితే ఇన్సూరెన్స్ ఉండదు. వెట్టి చాకిరీ చేయించుకుంటూ కనీస వేతనం ఇవ్వకుండా, కార్మికులుగా గుర్తించకుండా ఫ్యాన్సీ పేర్లతో పిలుస్తూ ఒక రకంగా ప్రభుత్వం వీరిని మోసం చేస్తున్నది.

దేశంలో సంపద సృష్టిస్తున్నది శ్రమజీవులే. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చట్టం చెబుతున్నది. శాశ్వత ప్రాతిపదికన, కీలక(కోర్) పనులలో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ పద్ధతి పెట్టొద్దని కోర్టులు అనేక తీర్పులిచ్చి ప్రభుత్వాలకు చీవాట్లు పెట్టినా కేంద్ర ప్రభుత్వానికి బుద్ధిరావడం లేదు. పైగా కార్మికులు పోరాడి సాధించుకున్న కొద్ది పాటి హక్కులను కూడా కార్మిక హక్కుల సంస్కరణల పేరిట ఉన్న హక్కులను తొలగించే ప్రయత్నం చేస్తున్నది. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ వర్కర్ల ఓట్లతో చట్టసభలకు ఎన్నికైనవారు చట్టసభల్లో వీరి గురించి చర్చించరు. మోడీ బేటీ బచావో బేటీ పఢావో అని ఒకవైపు చెప్తూ మరోవైపు పథకాలకు నిధులలో కోత పెడతున్నారు. సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ అంటున్నారు. మరి సబ్ కా వికాస్ లో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ వర్కర్లు లేరా. మన్ కీ బాత్‌లో కుక్కల గురించి మాట్లాడే ఔదార్యం ఉన్న ప్రధానికి అర్ధాకలితో అలమటిస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది కనిపించడం లేదా?

కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల పట్ల రాజకీయంగా విమర్శ చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్... తాను కార్మిక సంక్షేమం పట్ల శ్రద్ధ వహిస్తేనే తన ప్రత్యామ్నాయ మార్గంపై కార్మికులకు విశ్వాసం ఏర్పడుతుంది. అంగన్ వాడీ, ఆశావర్కర్లకు ఇస్తున్న గౌరవ వేతనం పెంచినట్లుగానే కేజీబీవి బోధనేతర సిబ్బంది వేతనాలు కూడా పెంచాలి. 2018లో తెలంగాణ రాష్ట్రంలో బాల కార్మికుల, డ్రాపౌట్ల, వీధి బాలుర కోసం అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇవి జిల్లాకు ఒకటి చొప్పున మొత్తం 29ఉన్నాయి. బోధనేతర సిబ్బందిగా సుమారు 200మంది పని చేస్తున్నారు. కేజీబీవి బోధనేతర సిబ్బందికి వర్తించే విధి విధానాలు, పని పద్ధతులు వీరికీ వర్తిస్తాయి. వీరు కూడా కేజీబీవి బోధనేతర సిబ్బందితో పాటుగా కనీస వేతనాలు, పని భద్రత, ఇతర మౌలిక సదుపాయాల కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి.

సెల్:9492585106

రాజ్యాంగ పతనంలో రాజకీయుల పాత్ర


ఎస్. హనుమంత రెడ్డి

రాజ్యాంగ ముసాయిదాను సమర్పిస్తూ ముసాయిదా కమిటీ అధ్యక్షులు అంబేద్కర్, రాజ్యాంగ నిర్మాణసభ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ ప్రజలను హెచ్చరించారు. "పాలకులు చెడ్డవారైతే మంచి రాజ్యాంగమైనా చెడుగా మారుతుంది. మంచివారైతే రాజ్యాంగం చెడ్డదైనా మంచిగా మారుతుంది. రాజకీయ పక్షాల మీద రాజ్యాంగ వ్యవస్థల పనితీరు ఆధారపడుతుంది. దేశం మతాతీతంగా ఉండాలి. మతం రాజ్యాన్ని అతిక్రమిస్తే స్వాతంత్ర్యం దూరమవుతుంది" అని అంబేద్కర్ అంటే... "పాలకులు యోగ్యులు, సమగ్రతా నిబద్ధులు, గుణవంతులయితే లోప యుక్త రాజ్యాంగాన్ని ఉత్తమంగా మార్చగలరు" అన్నారు రాజేంద్ర ప్రసాద్. భవిష్య ప్రజాప్రతి నిధుల చిత్తశుద్ధి, పాలనా విధానాలపై వీరికి ఆరోజే అనుమానం కలిగింది.

"భారత ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోడానికి, పౌరులందరికీ సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని, ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనలలో స్వాతంత్ర్యం చేకూర్చుటకు, వారి వ్యక్తిగౌరవం, జాతి ఐక్యత, అఖండతలను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించుటకు సత్యనిష్ఠా పూర్వకంగా తీర్మానించి 26 నవంబర్, 1949న రాజ్యాంగ పరిషత్తులో పరిగ్రహించి శాసనంగా రూపొందించుకున్న రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాం." సుప్రీంకోర్టు ఈ పీఠికను రాజ్యాంగ మౌలిక సిద్ధాంతంగా ప్రకటించింది. చట్టాలు, రాజ్యాంగ సవరణలు పీఠికలోని అంశాలకు కట్టుబడి ఉండాలన్నది. రాజ్యాంగ ముసాయిదా, నిర్మాణ సభల్లో మితవాదులు ఆనాడే అంబేద్కర్‌కు అనేక అడ్డంకులు కల్పించారు. ఈనాడు ఏకంగా అధికారమే చేపట్టి రాజ్యాంగానికి హైందవ తత్వాన్ని పులుము తున్నారు.

గత ప్రభుత్వాల రాజ్యాంగ అపసవ్యంలో నేరస్తుల రాజకీయీకరణ, రాజకీయ నేరమయం పెరిగాయి. రాజ్యాంగ పీఠిక అశ్రద్ధ చేయబడింది. సామాజికదృక్పథం, త్యాగంతో నిండ వలసిన రాజకీయాలు లాభసాటి లూటీ వ్యాపారంగా మారాయి. రాజ్యాంగ విలువలు దిగజారాయి. ఇందిర 1975లో రాజ్యాంగ అధికరణ 352(1)తో ఎమర్జెన్సీ విధించారు. దీనితో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం బలహీన పడ్డాయి. నియంతృత్వ పోకడ మొదలైంది. కాని సంఘ్ అంటరానితనం పోయింది. తన భావజాలాన్ని ప్రచారంచేసింది. జనసంఘ్, సంఘ్ పరివార్ సంస్థలు బలపడ్డాయి. జనతా ప్రభుత్వంలో అధికారం దక్కింది. ఆ తర్వాత ఇందిరకు, సంఘ్‌కు క్విడ్ ప్రోకో కుదిరింది. అది ఇందిరకు సహకరించింది. ఆమె సంఘ్ గంగాజల్ యాత్ర ప్రారంభించారు. ప్రభుత్వ కమిటీల్లో, చర్చల్లో జనసంఘ్‌కు ప్రాతినిధ్యం కల్పించారు. రాజీవ్ హిందువులను దువ్వడానికి హిందుత్వ మెతక వైఖరి వహించారు. అయోధ్య ఆలయ తలుపులు తెరిపించారు. అయోధ్య నుండి ఎన్నికల ప్రచారం ప్రారంభించి మందిర్ నిర్మిస్తామన్నారు. షాబానో మనోవర్తి సుప్రీంకోర్టు తీర్పును తిరగతిప్పి ముస్లిం మగాళ్ల కోసం చట్టం చేశారు. ఆ తరువాతి ప్రధాని నరసింహారావు బాబ్రీ మసీదు కూల్చివేతకు మౌనంగా సహకరించారు. అయోధ్య మందిర్ నిర్మాణం, అలౌకిక పాలనకు పునాదివేశారు. వాజపేయి ప్రజల ఆస్తుల అమ్మకాలను చట్టబద్ధంచేశారు. ప్రభుత్వ సంస్థలను కారుచౌకగా ప్రయివేట్లకు అమ్మారు. విద్యాలయాల్లో అశాస్త్రీయాంశాలను ప్రవేశపెట్టారు. విద్యావ్యవస్థ కాషా యీకరణతో రాజ్యాంగం నిర్దేశించిన శాస్త్రీయ దృక్పథానికి నీళ్ళొదిలారు. దేశాన్ని సాంస్కృతికంగా కలుషితం చేశారు. గుజరాత్ ముఖ్యమంత్రి నరమేధాన్ని సహించి, రాజకీయ మతోన్మాదాన్ని ప్రోత్సహించారు. మతపాలనకు నాందిపలికారు.

ఆర్.ఎస్.ఎస్. (సంఘ్) రాజ్యాంగ మూల



సిద్ధాంతాలకే వ్యతిరేకం. రాజ్యాంగం స్థానంలో 'మనుస్మృతి' అమలు చేయాలంటుంది. "రాజ్యాంగంలో మనదైన అంశమేలేదు. మనుస్మృతి ప్రపంచ సమ్మతి, ప్రశంస, యాదృచ్ఛిక విధేయత, అనుగుణ్యతలను పొందింది. రాజ్యాంగాన్ని శుభ్రపరచాలి. ఏకీకృత ప్రభుత్వం ఏర్పరచాలి." సంఘ్ రెండవ సర్ సంఘ్ చాలక్ గోల్వాల్కర్ వ్యాఖ్యానం ఇది. "రాజకీయాలను హైందవీకరించండి. హిందుత్వాన్ని సైనికీకరించండి" అన్నారు సావర్కర్. ఇప్పుడు మోడీ సర్కార్ ప్రజా రాజ్యాంగాన్ని పాలక పక్షపాత గ్రంథంగా మారుస్తోంది. సర్వసత్తాక స్థానంలో ఏకసత్తాకం తెస్తోంది. రాజ్యాంగంలో పేర్కొన్న సామ్యవాదం అసమానతలను నిరోధిస్తుంది. లౌకికత్వం రాజ్యాన్ని, మతాన్ని వేరుచేస్తుంది. ప్రజలను సోదరులుగా, మనుషులుగా తీర్చిదిద్దుతుంది. కానీ నేటి ప్రభుత్వం ఈ పదాలను రాజ్యాంగం నుంచే తొలగించాలని ప్రయత్నిస్తోంది. సామ్యవాదం మరిచి అసమానతలను పెంచి కార్పొరేట్ల ప్రభుత్వంగా మారింది. ప్రజాస్వామ్య, గణతంత్ర విలువలకు తిలోదకాలిచ్చింది. హేతు, భౌతిక, మానవ వాదాలను ప్రోత్సహించటం లౌకిక రాజ్య లక్షణం. గత ప్రభుత్వాల్లో లౌకిక భావం నిర్వీర్యమైంది. బీజేపీ సర్కార్ హిందూమత విశ్వాసాన్నే దేశభక్తిగా మారుస్తోంది. లౌకికత్వాన్ని హిందుత్వానికి ముడేసి హిందూత్వనే భారతీయతగా చెపుతోంది. సంస్థలన్నిటినీ సంఘ్ తాత్వికులతో నింపి, బలహీన పర్చింది. నియంతృత్వ ధోరణలతో రాజ్యాంగాన్ని ఎగతాళిచేసింది. పౌరసత్వ సవరణ చట్టంలో రాజ్యాంగ సమానత్వ అధికరణలు 14-18లను తిరస్కరిస్తుంది. సామాజిక సౌభ్రాతృత్వాన్ని మంటగలిపుతోంది. తన నిరంకుశ స్వేచ్ఛను, కార్పొరేట్ల దోపిడీ స్వేచ్ఛను పెంచుకుంటూ ప్రజల స్వేచ్ఛలను హరిస్తోంది. తమ దుశ్చర్యలను, తాత్వికతను ప్రశ్నించినవారిని తప్పుడు కేసులతో అరెస్టు చేయించి, జాతి నిర్మాతల గౌరవాన్ని కించ పరుస్తోంది. లౌకికత్వం, అంతర్జాతీయత, బహుళ సంస్కృతులతో పూర్వ కీర్తిప్రతిష్టలు నశించాయని ఫాసిజం నమ్మకం. దీనికి మతోన్మాదం తోడ్పడింది. భారతీయ సౌభ్రాతృత్వం, అంతర్జా తీయ మానవత్వం లేకుండా దేశ సమగ్రత, సమైక్యతలకు సంపూర్ణత లేదు. రాజ్యాంగ మనుగడ లేదు.

బీజేపీ సర్కార్ లక్షల్లో సంఘ్ కార్యకర్తలను పోలీసులుగా నియమించుకుందని, న్యాయ వాదులుగా నమోదుచేసుకుందని మంగళూరు బీజేపీ శాసన సభ్యుడు ఏడేండ్ల క్రితమే వెల్లడించారు. ఇప్పుడు న్యాయవ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తికే తూట్లుపొడుస్తోంది. ఇటీవలి కోర్టు తీర్పులన్నీ బీజేపీ కోరుకున్నట్లే రావడం యాదృచ్ఛికం కాదని బీజేపీ నాయకులే అంటున్నారు. మీడియా పాలకపక్ష కార్పొరేట్ల చేతుల్లో చేరింది. ప్రజాసంపదను కార్పొరేట్లకు దోచిపెట్టే చౌర్యోన్మాదస్వామ్యంగా ప్రజాస్వామ్యాన్ని మార్చింది. మతవాదం ఫాసిజానికి దారితీస్తోంది. జైళ్ళలో ఉండాల్సినవారు కుర్చీలెక్కి రాజ్యాంగ బాధ్యత మరిచారు. ఆ బాధ్యతను తలకెత్తుకొన్న సమాజ నిర్మాతలను జైళ్ళలో కుక్కారు. గతంలోలేని రీతిలో, స్థాయిలో రాజ్యాంగం ప్రమాదంలో పడింది.

అంబేద్కర్ అనుమానాలు నిజాలయాయి. ఆయన చెప్పినట్టు ఇప్పుడు స్వాతంత్ర్యం, రాజ్యాంగాల రక్షణ బాధ్యత ప్రజలదే. ప్రత్యామ్నాయ పార్టీలు సైద్ధాంతిక, సాంస్కృతిక, ఆర్థిక, సామాజిక పద్ధతులతో ఎదగాలి. విద్యార్థులు, యువత, పౌరులు రాజ్యాంగ హక్కులు, బాధ్యతలు, పౌర జ్ఞానం, రాజ్యాంగ వక్రీకరణ నష్టాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల వర్గస్వభావం, సామ్యవాదం, ఫాసిజంలపై అవగాహన పెంచుకోవాలి. ప్రజా స్వామ్యం, రాజ్యాంగాలను సమాజానికి అనుసం ధానించి ప్రచారం చేయాలి. బుద్ధిజీవులు రాజ్యాంగరక్షణలో భాగస్వాములు కావాలి.

సెల్:9490204545

అంబేద్కర్ అనుమానాలు నిజాలయాయి. ఆయన చెప్పినట్టు ఇప్పుడు స్వాతంత్ర్యం, రాజ్యాంగాల రక్షణ బాధ్యత ప్రజలదే. ప్రత్యామ్నాయ పార్టీలు సైద్ధాంతిక, సాంస్కృతిక, ఆర్థిక, సామాజిక పద్ధతులతో ఎదగాలి. విద్యార్థులు, యువత, పౌరులు రాజ్యాంగ హక్కులు, బాధ్యతలు, పౌరజ్ఞానం, రాజ్యాంగ వక్రీకరణ నష్టాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల వర్గస్వభావం, సామ్యవాదం, ఫాసిజంలపై అవగాహన పెంచుకోవాలి. ప్రజాస్వామ్యం, రాజ్యాంగాలను సమాజానికి అనుసంధానించి ప్రచారం చేయాలి. బుద్ధిజీవులు రాజ్యాంగరక్షణలో భాగస్వాములు కావాలి.

భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పొడవైనది. గణతంత్ర దినోత్సవంగా జరుపుకునే 26 జనవరి 1950న ఇది చట్టబద్ధంగా అమలు చేయబడింది. రాజ్యాంగ అసెంబ్లీలోని 299 మంది సభ్యులలో 15 మంది మహిళలు ఉన్నారు. కాని వీరి గురించి అంతగా బయటి ప్రపంచానికి తెలియదు. వారిలో ప్రతి ఒక్కరు ఆనాడు ఒక్కో చరిత్ర సృష్టించిన వారు. బాల్య వివాహాలపై పోరాడి, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వారిని ఉద్ధరించడానికి అవిశ్రాంతంగా కృషి చేశారు. స్వాతంత్ర్య సమరయోధులుగా, న్యాయవాదులుగా, సంస్కరణవాదులుగా, రాజకీయ నాయకులు తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ 15 మంది మహిళల జీవితాలను ఒకసారి చూద్దాం.





రాజ్యాంగ రూపకల్పనలో మహిళలు

దాక్షాయణి వేలాయుధన్

34 ఏండ్ల వయసులో దాక్షాయణి అసెంబ్లీలో అతి పిన్న వయస్కురాలు. కొచ్చిన్‌లోని పులయ కమ్యూనిటీకి చెందిన ఆమె తన కమ్యూనిటీలో చదువుకున్న మొదటి తరం మహిళల్లో ఒకరు. 1945లో కొచ్చిన్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు నామినేట్ అయ్యారు. అసెంబ్లీ మొదటిసారి సమావేశమైన పది రోజుల తర్వాత దాక్షాయణి దాని ముందు నిలబడి తన మొదటి ప్రసంగం చేశారు.

అమ్ము స్వామినాథన్

ప్రారంభం నుండి బలమైన స్వరాన్ని వినిపించేవారు అమ్ము. తను 13 సంవత్సరాల వయసులో వివాహం చేసుకోవలసి వచ్చినప్పుడు కొన్ని షరతులు పెట్టారు. వీటిలో మద్రాసుకు వెళ్లి ఆంగ్ల విద్యను పొందడం లాంటివి కూడా ఉన్నాయి. 1914లో ఆమె రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్నారు. మూడేండ్ల తర్వాత 1917లో అన్నీ బిసెంట్, మార్గరెట్ కజిన్స్, మాలతీ పట్వర్ధన్, శ్రీమతి దాదాభోయ్, శ్రీమతి అంబుజమ్మాల్ వంటి ఇతర ప్రముఖులతో కలిసి ఉమెన్స్ ఇండియా అసోసియేషన్‌ను ఏర్పాటు చేశారు. 1934లో మద్రాసు నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. అణచివేత, కుల వ్యవస్థ నిర్మూలన కోసం పని చేసిన ఒక దృఢమైన న్యాయవాది అమ్ము.

తహంసా జీవరాజ్ మెహతా

"పురుషులందరూ స్వేచ్ఛగా, సమానంగా జన్మించారు" అన్న దాన్ని "మానవులందరూ స్వేచ్ఛగా, సమానంగా జన్మించారు" అని సవరించబడింది. ఈ మార్పు చిన్నదే అయినప్పటికీ దాని ప్రభావం చాలా విస్తృతమైనది. అయితే దీని క్రెడిట్ పూర్తిగా హంసా జీవరాజ్ మెహతాకే దక్కుతుంది. 1897 జూలై 3న సంపన్నుల కుటుంబంలో జన్మించిన హంసా తండ్రి మనుభాయ్ నందశంకర్ మెహతా, అప్పటి బరోడా దివాన్. ఆమె చిన్నతనంలో ఇంగ్లాండ్ వెళ్లి భారతదేశానికి తిరిగి వచ్చే ముందు సోషియాలజీ, జర్నలిజం పూర్తి చేశారు. హంసా సహాయ నిరాకరణ, స్వదేశీ ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్నారు. ఆమె 1937లో బొంబాయి లెజిస్లేటివ్ కౌన్సిల్ స్థానం నుండి మొదటి ప్రావిన్షియల్ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచారు. కౌన్సిల్‌లో రెండు పర్యాయాలు (1937-39, 1840-49) పనిచేశారు. తదనంతరం రాజ్యాంగ సభలో చేరారు.



లీలా రాయ్

అక్టోబరు 1900లో అస్సాంలోని గోల్‌పరాలో జన్మించిన లీలా 1923లో ఢాకా విశ్వవిద్యాలయం నుండి ఎమ్మె పట్టా పొందిన మొదటి మహిళ. అదే సంవత్సరంలో ఆమె సామాజిక, రాజకీయాలను ప్రోత్సహించే, బోధించే మహిళల కోసం 'దీపాలి సంఘ'ను కూడా స్థాపించారు. విద్యకు గొప్ప మద్దతుదారు. ఆమె ఢాకాలో మహిళల కోసం రెండవ పాఠశాలను ఏర్పాటు చేశారు. మార్షల్ ఆర్ట్స్, వృత్తి శిక్షణకు ప్రాధాన్యతనిచ్చారు. ఈమె రచయిత్రి కూడా. 1931లో జయశ్రీని ప్రచురించడం ప్రారంభించారు. ఇది మహిళా రచయితలచే నిర్వహించబడిన మొదటి పత్రిక. లీలా 9 డిసెంబర్ 1946న బెంగాల్ నుండి రాజ్యాంగ పరిషత్ సభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేశారు. బెంగాల్ నుండి ఎన్నికైన ఏకైక మహిళా సభ్యురాలు.

దుర్గాబాయి దేశ్‌ముఖ్

మొదట సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొన్నప్పుడు దుర్గాబాయికి 12 ఏండ్లు. 1936లో ఆమె ఆంధ్ర మహిళా సభను స్థాపించారు. ఇది తర్వాత మద్రాసు నగరంలో గొప్ప విద్య, సామాజిక సంక్షేమ సంస్థగా మారింది. "నేను చట్టాన్ని అధ్యయనం చేయాలని నిర్ణయించుకున్నాను. తద్వారా మహిళలకు ఉచిత న్యాయ సహాయం అందించి, తమను తాము రక్షించుకోవడానికి వారికి సహాయం చేయగలను" అని ఆమె తన ఆత్మకథలో రాసుకున్నారు. అందుకే జైలు శిక్ష తర్వాత ఆమె రాజకీయాల నుండి విద్యపై దృష్టి మళ్లించారు. దుర్గాబాయి న్యాయశాస్త్రాన్ని అభ్యసించారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమం ఉధృతంగా ఉన్నప్పుడు మద్రాసు బార్‌లో చేరారు. ఆమె 1946లో రాజ్యాంగ పరిషత్‌లోకి ప్రవేశించారు.

బేగం ఐజాజ్ రసూల్

రాజ్యాంగ పరిషత్‌లోని ఏకైక ముస్లిం మహిళా సభ్యురాలు ఐజాజ్ రసూల్. 1937లో తన మొదటి ఎన్నికల్లో రిజర్వ్‌డ్ కాని స్థానం నుండి గెలిచి ఉత్తరప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యురాలయ్యారు. అప్పుడే అధికారికంగా పర్దాను వదులుకున్నారు. రాజకీయ కుటుంబం నుండి వచ్చిన రసూల్ చిన్నతనంలోనే రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆమె తన తండ్రి జుల్ఫికర్ అలీ ఖాన్‌తో పాటు వివిధ సమావేశాలకు వెళ్లేవారు. కొన్నిసార్లు అతని కార్యదర్శిగా నోట్స్ కూడా తీసుకునేవారు. 1952 నుండి 1958 వరకు భారత జాతీయ కాంగ్రెస్‌కు రాజ్యసభ సభ్యురాలిగా సేవలందించారు. పదిహేనేళ్లకు పైగా భారత మహిళా హాకీ సమాఖ్య అధ్యక్షురాలిగా కూడా పనిచేశారు.

కమల చౌదరి

1930లో శాసనోల్లంఘన ఉద్యమంలో అత్యంత చురుకైన మహిళా సభ్యులలో ఒకరుగా పేరుగాంచిన మహిళ కమల. ఆ కాలంలో అనేకసార్లు జైలుకెళ్లారు. 1946లో మీరట్‌లో జరిగిన కాంగ్రెస్ 54వ సదస్సులో ఆమె ఉపాధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత 1947 నుండి 1952 వరకు రాజ్యాంగ పరిషత్‌లో సభ్యురాలిగా కొనసాగారు. కమలా నిష్ణాతులైన రచయిత్రి, లింగ వివక్ష, దోపిడీపై విస్తృతంగా రాశారు.

సుచేతా కృపాలానీ

స్వాతంత్ర్య సమరయోధురాలు, రాజ్యాంగ పరిషత్ సభ్యురాలు, ముఖ్యమంత్రి, ప్రతిచోటా మహిళలకు స్ఫూర్తిగా నిలిచిన సుచేతా కృప్లానీ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో చాలా కీలక పాత్ర పోషించారు. ఆమె 1940లో ఐఎన్‌సీలో మహిళా విభాగాన్ని స్థాపించడానికి బాధ్యత వహించారు. దేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ తన ప్రసిద్ధ "ట్రిస్ట్ విత్ డెస్టినీ" ప్రసంగం చేయడానికి ముందు వందేమాతరం, సారే జహాన్ సే అచా, జన గణ మన పాటలను పాడటానికి ఆమెపే ఆహ్వానించబడినప్పుడు ఆమె రాజకీయ జీవితంలో గర్వించదగిన క్షణాలలో ఒకటిగా చెప్పుకుంటారు.

మాలతీ చౌదరి

ఒడిశాకు చెందిన రాజ్యాంగ సభ సభ్యురాలు మాలతి సమాజంలోని షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఇతర వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి అపారమైన కృషి చేశారు. 16 ఏండ్ల వయసులో ఆమె శాంతినికేతన్ చేరుకుంది. అక్కడ ఆమె విశ్వభారతి విశ్వవిద్యాలయంలో చదువుకుంది. తర్వాత ఒడిషా ముఖ్యమంత్రి అయ్యి 1927లో ఒడిషాకు మారిన నబక్రుష్ణ చౌధురిని వివాహం చేసుకుంది. సత్యాగ్రహ ఉద్యమంలో ఆమె, ఆమె భర్త కీలక పాత్ర పోషించారు. ఒడిశాలోని బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బాజీరౌత్ ఛత్రవాస్ వంటి అనేక సంస్థలను ఏర్పాటు చేసిన ఘనత కూడా ఆమెకు ఉంది.

పూర్ణిమా బెనర్జీ

ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్‌లో భారత జాతీయ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా, 1930ల చివరలో, 1940లలో స్వాతంత్ర్య ఉద్యమంలో అగ్రగామిగా నిలిచిన ఉత్తరప్రదేశ్‌కు చెందిన మహిళల నెట్‌వర్క్‌లో పూర్ణిమ ఒకరు. సామ్యవాద భావజాలం పట్ల తన నిబద్ధతను ప్రదర్శిస్తూ రాజ్యాంగ సభలో ఆమె చేసిన ఉద్వేగభరితమైన, ఆవేశపూరిత ప్రసంగం ఆమెకు తరచుగా గుర్తుకు వచ్చే వాటిలో ఒకటి. సత్యాగ్రహ, క్విట్ ఇండియా ఉద్యమ నిరసనల సమయంలో జైలు శిక్ష అనుభవించిన ఆమె జైలు నుండి తన బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ పూర్తి చేశారని నివేదికలు చెబుతున్నాయి.

సరోజినీ నాయుడు

"నైటింగేల్ ఆఫ్ ఇండియా" అని పిలువబడే సరోజినీ నాయుడు 1925లో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పనిచేసిన మొదటి భారతీయ మహిళ. ఆమె భారత రాష్ట్ర గవర్నర్‌గా కూడా చేశారు. లండన్‌లోని కింగ్స్ కాలేజీ తర్వాత కేంబ్రిడ్జ్‌లో చదివిన ఆమె సహాయ నిరాకరణ ఉద్యమం వైపు ఆకర్షితురాలయారు. 1924లో ఆఫ్రికా అంతటా పర్యటించి అక్కడి భారతీయుల అభిరుచులను అర్థం చేసుకోవడంలో గడిపారు. 1914లో ఆమె రాయల్ సొసైటీ ఆఫ్ లిటరేచర్‌కి ఫెలోగా ఎన్నికయ్యారు. 1917లో భారతీయ స్త్రీల పరిస్థితిలో సంస్కరణల శ్రేణిని డిమాండ్ చేయడానికి మోంటాగు-చెమ్స్‌ఫోర్డ్ కమిటీని కలిసేందుకు మహిళా ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించారు.

రాజకుమారి అమృత్ కౌర్

1927లో ఆల్ ఇండియా ఉమెన్స్ కాన్ఫరెన్స్‌కు సహ వ్యవస్థాపకురాలిగా, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన మానవతావాది రాజకుమారి అమృత్. ఆమె ట్యూబర్‌క్యులోసిస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, సెంట్రల్ లెప్రసీ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌ని ఏర్పాటు చేశారు. లీగ్ ఆఫ్ రెడ్‌క్రాస్ సొసైటీస్ గవర్నర్ల బోర్డు వైస్-ఛైర్‌గా, సెయింట్ జాన్స్ అంబులెన్స్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ కమిటీకి అధ్యక్షురాలిగా కూడా ఉన్నారు. బాల్య వివాహాలు, పర్దా వ్యవస్థను నిర్మూలించడానికి కృషి చేశారు. ఈమె దేశానికి మొదటి మహిళా క్యాబినెట్ మంత్రి కూడా.

అన్నీ మస్కరేన్

అన్నీ రాజ్యాంగ పరిషత్‌లో ట్రావెన్‌కోర్, కొచ్చిన్ యూనియన్‌కు ప్రాతినిధ్యం వహించాయి. అసెంబ్లీలో చర్చల సందర్భంగా ఆమె ఫెడరలిజం గురించి చాలా ఉద్వేగంగా మాట్లాడారు. మొదటి లోక్‌సభకు స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికయ్యారు. కేరళ నుంచి లోక్‌సభకు ఎన్నికైన తొలి మహిళగా రికార్డు సృష్టించారు.

విజయలక్ష్మి పండిట్

విజయలక్ష్మి పండిట్‌కి జవహర్‌లాల్ నెహ్రూ సోదరిగానే కాకుండా మంచి గుర్తింపు ఉంది. స్వాతంత్ర్య సమరయోధురాలు, క్విట్ ఇండియా ఉద్యమంతో సహా అనేక సందర్భాల్లో జైలుకెళ్లారు. దేశపు మొట్టమొదటి మహిళా క్యాబినెట్ మంత్రి, ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి మొదటి ఆసియా అధ్యక్షురాలు

రేణుకా రే

రేణుకా రే భారతదేశ స్వాతంత్ర్యం, అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారు. ఐసీఎస్ అధికారి, సామాజిక కార్యకర్త కుమార్తెగా రేణుకా రే లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుండి బీఏ పూర్తి చేసి భారతదేశానికి తిరిగి వచ్చి ఆల్ ఇండియా ఉమెన్ కాంగ్రెస్‌లో చేరారు. రాజ్యాంగం మహిళల సమానత్వాన్ని గుర్తించడంలో కీలకపాత్ర పోషించారు. 1943 నుండి 1946 వరకు చురుకైన రాజకీయ జీవితాన్ని గడిపారు.

- సలీమ

నారా లోకేశ్ యువగళం

పాదయాత్ర కోలాహలం

- జూబ్లీహిల్స్ నుంచి ఎన్టీఆర్ ఘాట్ వరకు బైక్ ర్యాలీ



నవతెలంగాణ - హైదరాబాద్

తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ "యువగళం" పేరుతో ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టనున్న 400 రోజులు, 4,000 కి.మీ.ల పాదయాత్రకు హైదరాబాద్ నుంచి బుధవారం బయలుదేరారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసం వద్ద, టీడీపీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ వద్ద, ఎన్టీఆర్ ఘాట్ పరిసరాల్లో కోలాహలం నెలకొంది. కాగా నారా లోకేశ్ ఇంటి నుంచి ఎన్టీఆర్ ఘాట్, శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు టీటీడీపీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ నేతత్వంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీని నిర్వహించారు. తప్పెట్ల మోతలు, టపాసులు, జానపద కోలాటాలతో సందడిగా బైక్ ర్యాలీ చేశారు. లోకేశ్ తన నివాసం వద్ద హాజరైన నాయకులు, కార్యకర్తలతో కరచాలనం చేశారు. పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ టీడీపీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలతో సంఘీభావం ప్రకటించారు. ఎన్టీఆర్ ఘాట్ వద్ద టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావుకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. టీడీపీ వర్ధిల్లాలి, ఎన్టీఆర్ అమర్ రహే, చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి, నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలి, యువగళం ప్రతిధ్వనించాలి, సైకో పోవాలి - సైకిల్ రావాలి తదితర నినాదాలతో ఎన్టీఆర్ ఘాట్ పరిసరాలు మార్మోగాయి. పాదయాత్రకు బయలుదేరే ముందు తల్లిదండ్రులు నారా చంద్రబాబు నాయుడు, భువనేశ్వరికి లోకేష్ పాధాభివందనం చేశారు. అత్తమామలు నందమూరి బాలకష్ణ, వసుంధర ఆశీర్వాదం తీసుకున్నారు. ఆయన భార్య బ్రాహ్మణి తిలకం దిద్ది, హారతి ఇచ్చి పాదయాత్రకు సాగనంపారు. ఈ యాత్ర సందర్భంగా అన్ని వర్గాల ప్రజలతో మమేకం కావాలనీ, స్థానిక సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి మార్గాలను అన్వేషించాలని పలువురు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పొలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, బక్కని నర్సింహులు, అరవింద్ కుమార్ గౌడ్, పార్టీ సమన్వయకర్త కంభంపాటి రామమోహన్ రావు, నాయకులు టి. జ్యోత్స్న, కాట్రగడ్డ ప్రసూన, షకీలా రెడ్డి, పొగాకు జయరామ్ చందర్, పర్లపల్లి రవీందర్, పి. సాయిబాబా, బొల్లారపు శ్రీనివాస్, ఏపీ టీడీపీ నాయకులు ఎం.ఎ. షరీఫ్, బుద్దా వెంకన్న, దామరచర్ల జనార్ధన్, కేశినేని చిన్ని, జి.వి. రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పొత్తూరు రామరాజు, మద్రి ప్రసాద్, సయ్యద్ మౌసిన్, మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ రాజీనామా

(మొదటిపేజి తరువాయి)

డబ్బుల కోసం కూడా డిమాండ్ చేశారని ఆరోపించారు. డబ్బులు ఇచ్చుకునే పరిస్థితుల్లో తాము లేమని చెప్పినా వినిపించుకోకుండా అహంకారపూరితంగా వ్యవహరించారన్నారు. బీసీ బిడ్డ ఎదుగుతుందని ఓర్వలేక తనపై కక్షగట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులకు అడ్డొస్తూ, తనకు చెప్పకుండా ఎలాంటి అభివృద్ధి పనులూ చేయొద్దని హుకుం జారీ చేస్తున్నారని చెప్పారు. తాను నరక ప్రాయంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పదవిలో కొనసాగుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. తన స్నేహితుడి పెట్రోల్ బంకు కోసం జంక్షన్ చిన్నగా చేసి కట్టారని, డివైడర్ ఎత్తు తగ్గించారని తాను అధికారులను అడిగితే "నీకు సంబంధం లేని విషయం" అంటూ వారి ముందే ఇష్టారీతిన ఎమ్మెల్యే అవమానించారని ఆమె వాపోయారు. మూడు ఏండ్లుగా నరకం అనుభవిస్తున్నానని, ప్రజాసేవలో నిమగ్నం అయిన తనను నిత్యం వేధింపులకు గురి చేయడమే పనిగా పెట్టుకున్నారని, చివరకు వార్డు సందర్శన కార్యక్రమం చేపట్టినా తప్పేనంటూ మాట్లాడారని ఆరోపించారు. ఆర్డీఓ కన్నా తక్కువ ప్రొటోకాల్ ఉండే మున్సిపల్ చైర్‌పర్సన్ పదవిలో ఉండి జిల్లా స్థాయి అధికారులను ఎలా కలుస్తున్నావంటూ ఆగ్రహం వ్యక్తం చేశారని చెప్పారు.

ఎమ్మెల్యే ఈ విధంగా వ్యవహరించడం సరికాదని, అవిశ్వాసం కూడా ఆయన ఆడిన డ్రామానేనని ఆమె ఆరోపించారు. సస్పెండ్ చేస్తానని కమిషనర్‌ను బెదిరించడంతోనే ఆయన లీవ్‌పై వెళ్లిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. కనీసం తనకు మాట్లాడే స్వేచ్ఛ కూడా ఇవ్వలేదని, ఆయన ఇచ్చిన స్క్రిప్టే చదవాలని శాసించారన్నారు. మంత్రి కేటీఆర్‌ను, ఎమ్మెల్సీ కవితను కలవకూడదని ఒత్తిళ్లకు గురి చేశారన్నారు. సమావేశాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత పేర్లు ప్రస్తావించకూడదని హుకుం జారీ చేశారని ఆరోపించారు. తన రాజీనామా పత్రాన్ని కలెక్టర్‌కు ఇవ్వనున్నట్టు తెలిపారు.

అయితే, ఈనెల 23న అధికార పార్టీకి చెందిన 27 మంది కౌన్సిలర్లు మున్సిపల్ చైర్‌పర్సన్‌కు వ్యతిరేకంగా సంతకాలు చేసి ఆ పత్రాన్ని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు అందజేశారు. కౌన్సిలర్లు చైర్‌పర్సన్‌పై అవిశ్వాస తీర్మానానికి సిద్ధమౌతున్న తరుణంలో ఆమె తన పదవికి రాజీనామా చేశారు.

నేడు కిసాన్ ట్రాక్టర్స్ మార్చ్

(మొదటిపేజి తరువాయి)

హర్యానాలోని జింద్‌లో రైతుల భారీ కిసాన్ మహాపంచాయత్ జరగనున్నది. ఎస్కేఎం ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు 2021 జనవరి 26న బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రను ఎస్కేఎం బట్టబయలు చేస్తుంది. కిసాన్ ఐక్యత బలమైన ప్రదర్శనలో మహాపంచాయత్ సమావేశమై భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తామని పేర్కొంది. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై దాడి చేస్తున్న ఫాసిస్ట్, మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా మహాపంచాయత్ ఒక ధృఢమైన సందేశాన్ని పంపుతుందనీ, అదే సమయంలో రైతుల సమస్యలను కూడా లేవనెత్తుతుందని ఎస్కేఎం తెలిపింది.

రైతు హంతకుడైన ఆశిష్ మిశ్రాకు బెయిలా..? ఎస్కేఎం దిగ్భ్రాంతి

లఖింపూర్ ఖేరీ వద్ద పట్టపగలు తన వాహనంతో నలుగురిని హతమార్చిన కేంద్రమంత్రి అజయ్ మిశ్రా కుమారుడు ఆశిష్ మిశ్రాకు ఎనిమిది వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేయడం పట్ల సంయుక్త కిసాన్ మోర్చా తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది.

అయితే ఆశిష్ మిశ్రా విడుదలైన వారంలోపు యూపీ వదిలి వెళ్లాలనీ, ఢిల్లీ, యూపీల్లో ఉండకూడదని ఉత్తర్వు నిర్దేశించడం కొంత ఓదార్పునిస్తుందని పేర్కొంది. ఈ మేరకు బుధవారం ఎస్కేఎం ప్రకటన విడుదల చేసింది. బీజేపీ ప్రభుత్వాన్ని వ్యతిరేకించే రైతులను చంపేస్తానని మంత్రి బెదిరించడంతోపాటు... రైతులను హత్య చేయడం హింసాత్మక చర్య అని పేర్కొంది. మిశ్రా అధికార బీజేపీకి అనుబంధంగా ఉన్న శక్తివంతమైన రాజకీయ నాయకుడు, ఆయన విడుదల సాక్షులను బాగా భయపెడుతున్నదనీ, విచారణను ప్రమాదంలో పడేస్తుందని ఎస్కేఎం ఆందోళన వ్యక్తం చేసింది. బీజేపీ నేతృత్వంలోని యోగి ప్రభుత్వం ఆశిష్ మిశ్రాను అరెస్టు చేయడం, అభియోగాలు మోపడం పట్ల మృదువుగా వ్యవహరిస్తోందనీ, చివరికి సుప్రీంకోర్టు స్వతంత్ర దర్యాప్తు, చర్యకు ఆదేశించాల్సి వచ్చిందని గుర్తుంచుకోవాలని సూచించింది.

మిశ్రా న్యాయాన్ని ఎలా దారి మళ్లిస్తాడో, తప్పుదోవ పట్టిస్తాడో ఊహించవచ్చని పేర్కొంది. లఖింపూర్ ఖేరీ దోషులను త్వరగా శిక్షించాలని, అజయ్ మిశ్రా టేనిని కేంద్ర మంత్రివర్గం నుంచి తొలగించాలని ఎస్కేఎం డిమాండ్ చేస్తునే ఉన్నదనీ, కాని ఈ రెండూ నెరవేరలేదని పేర్కొంది. సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్‌ను రద్దు చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ దానిని మరింత పొడిగించకూడదని కోరింది. ఆశిష్ మిశ్రా, ఆయన తండ్రి అజయ్ మిశ్రా సమాజానికి ముప్పు అని పేర్కొంది. లఖింపూర్ ఖేరీ ఘటనలో జైల్లో మగ్గుతున్న అమాయక రైతులకు శాశ్వత బెయిల్ మంజూరు చేయాలనీ, వారిపై పెట్టిన నకిలీ కేసులను ఉపసంహరించుకోవాలని ఎస్కేఎం డిమాండ్ చేసింది.

జేఎన్‌యూలో రణరంగం

(మొదటిపేజి తరువాయి)

రాత్రి 10.40 గంటల సమయంలో కమ్యూనిటీ సెంటర్ వద్ద గుమికూడిన విద్యార్థులపై రాళ్లదాడి జరిగింది. హాజరైనవారి పైకి పగిలిన అద్దాల్ని విసిరేశారని మీడియాలో వార్తా కథనాలు ప్రసారమయ్యాయి. వర్సిటీ యాజమాన్యం మంగళవారం రాత్రంతా విద్యుత్ సరఫరాను నిలిపివేసింది. ప్రధాన గేట్లతో సహా అనేక చోట్ల దారుల్ని పోలీసులు మూసేశారు. అయినప్పటికీ వర్సిటీలో క్యాంపస్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన డాక్యుమెంటరీ ప్రదర్శనకు వందలాది మంది విద్యార్థులు హాజరుకావటం విశేషం.

తమ మొబైల్ ఫోన్లలో, ల్యాప్‌ట్యాప్స్‌లో డాక్యుమెంటరీని విద్యార్థులంతా చూశారు. డాక్యుమెంటరీ ప్రదర్శనకు ముందు జేఎన్‌యూఎస్‌యూ అధ్యక్షురాలు ఆయిషీ ఘోష్ ప్రసంగించారు. "డాక్యుమెంటరీ ప్రదర్శనను అడ్డుకునేందుకు అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయి. వైఫై, విద్యుత్ సరఫరా నిలిపివేస్తారు. అయినా మన కార్యక్రమం ఆగిపోదు" అని చెప్పారు. "కార్యక్రమం జరగకుండా వర్సిటీ యాజమాన్యం అడ్డంకులు సృష్టించింది. విద్యుత్ సరఫరా నిలిపివేయటం పిరికిచర్య. అన్ని రకాల భావాలపై చర్చించే వేదికగా ఈ వర్సిటీకి పేరుంది. అయితే ఇప్పుడు వర్సిటీ యాజమాన్యం వ్యవహరించిన తీరు విద్యాసంస్థ ప్రతిష్టను దెబ్బతీసింది"అని ఒక విద్యార్థి అన్నారు.

చూడొద్దు..అంటూ నోటీసు

డాక్యుమెంటరీ చూడొద్దు, ప్రదర్శనలో పాల్గొనద్దు..అంటూ సోమవారం నాడు జేఎన్‌యూ యాజమాన్యం విద్యార్థులను బెదిరించింది. జేఎన్‌యూఎస్‌యూ ఏర్పాటుచేసిన కార్యక్రమానికి అనుమతులు లేవని పేర్కొంది. ఇదిలా ఉండగా, మంగళవారం రాత్రి కమ్యూనిటీ సెంటర్ వద్ద జరిగిన రాళ్లదాడి, గాజుపెంకల దాడి..ఏబీవీపీ కార్యకర్తల పనేనని ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ (ఏఐఎస్‌ఏ) ఆరోపించింది. దాడి ఘటనను తీవ్రంగా ఖండించింది. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ ఫాసిస్టు రాజకీయాలకు వ్యతిరేకంగా విద్యార్థులంతా గళమెత్తుతారని, ప్రజాస్వామిక గొంతు వినిపిస్తారని ఒక ప్రకటనలో ఏఐఎస్‌ఏ తెలిపింది.

జామియా మిలియా

బుధవారం ఢిల్లీ జామియా మిలియా వర్సిటీలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో చేపట్టిన డాక్యుమెంటరీ ప్రదర్శనను పోలీసులు అడ్డుకున్నారు. పదుల సంఖ్యలో ఎస్‌ఎఫ్‌ఐ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం సాయంత్రం వర్సిటీ ప్రధాన గేటును మూసేసిన పోలీసులు, విద్యార్థులను లోపలికి అనుమతించలేదు. దీంతో గేటు వద్ద విద్యార్థులు పెద్ద సంఖ్యలో గుమికూడారు. ఫతేపూర్ బేరిలోని క్యాంపస్‌కు 20 కి.మీ దూరంలో ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థుల్ని పోలీసులు అరెస్టు చేయటం ఏంటని 'ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్' (ఏఐఎస్‌ఏ) ప్రశ్నించింది. అరెస్టయిన కార్యకర్తల మొబైల్ ఫోన్లను పోలీసులు లాక్కున్నారని, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని ఏఐఎస్‌ఏ ఒక ప్రకటన జారీచేసింది. అరెస్టు చేసిన విద్యార్థుల్ని పోలీసులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసింది. చండీగఢ్‌లోని పంజాబ్ యూనివర్సిటీలో బుధవారం ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో డాక్యుమెంటరీ ప్రదర్శన చేపట్టగా, డాక్యుమెంటరీ ప్రసారమవుతుండగా...మధ్యలో పోలీసులు రంగంలోకి దిగి కార్యక్రమాన్ని నిలిపివేశారు.

రాష్ట్ర అర్థగణాంక శాఖ నివేదిక విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



రాష్ట్ర అర్థగణాంక శాఖ నివేదికను రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ ఆవిష్కరించారు. బుధవారం హైదరాబాద్‌లోని గణాంక భవన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సలహాదారులు డాక్టర్ జి.ఆర్ రెడ్డి, అర్థగణాంక శాఖ డైరెక్టర్ జి దయానందం, రాష్ట్ర రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్ సెంటర్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, టీఎస్ డీపీఎస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రామకృష్ణ, కన్సల్టెంట్ రామభద్రం, స్టాటిస్టికల్ అదనపు డైరెక్టర్ శివకుమార్, తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పురోగతి, జీడీపీ, అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరాలను ఈ ప్రచురణలో సవివరంగా పేర్కొన్నారు.

వేతన జీవులకు ఊరట లభించేనా?

మోడీ హయాంలో మారని ఆదాయ పన్ను శ్లాబులు

- ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్‌పై ఉద్యోగుల్లో ఆశలు
- రూ.5 లక్షల వరకు పన్ను మినహాయింపునివ్వాలని డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వచ్చేనెల ఒకటిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టే 2023-24 వార్షిక బడ్జెట్‌పై వేతన జీవులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. వచ్చే ఏడాదిలో పార్లమెంటుకు ఎన్నికలు రాబోతున్నాయి. దీంతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకూ అనుకూలమైన బడ్జెట్‌ను ఈసారి ప్రవేశపెట్టే అవకాశం లేకపోలేదు. అందులో భాగంగా ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిని పెంచే దిశగా ఆలోచిస్తున్నట్టు సమాచారం. రూ.ఐదు లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిని పెంచాలంటూ 2015 నుంచి ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అయినా మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రస్తుతం ఉన్న ఆదాయ పన్ను శ్లాబులే అమలవుతున్నాయి. అయితే ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిని పెంచలేదు కానీ శ్లాబుల్లో మార్పు చేసింది. అంటే రూ.2.5 లక్షల వరకు ఆదాయం ఉన్న వారు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. 2014 నుంచి ఇదే పద్ధతి కొనసాగుతున్నది. ఏటా కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రతిసారీ ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిలో మార్పు ఉంటుందని వేతన జీవులు ఆశించి భంగపాటుకు గురికావడం పరిపాటిగా మారింది. ఆ పరిమితిని రూ.ఐదు లక్షలకు పెంచాలంటూ 2013లో అప్పటి బీజేపీ లోక్‌సభ ప్రతిపక్ష నేత సుష్మాస్వరాజ్ డిమాండ్ చేశారు. కానీ ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం దాన్ని విస్మరించడం గమనార్హం. అయితే ఇది ఎన్నికల బడ్జెట్ కావడంతో ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిని కేంద్రం పెంచుతుందన్న ఆశల్లో వేతన జీవులున్నారు. ఈసారి ఏం జరుగుతుందో వేచిచూడాల్సిందే.



రూ.5 లక్షలకు పెంచాలి : చావ రవి, టీఎస్‌యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి

ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని కేంద్ర ప్రభుత్వం రూ.ఐదు లక్షలకు పెంచాలి. పొదుపు మొత్తాలపై ఇచ్చే రాయితీలను రూ.మూడు లక్షలకు పొడిగించాలి. వేతన జీవులకు కేంద్ర ప్రభుత్వం ఊరట కల్పించాలి.

రూ.10 లక్షలకు పెంచాలి : ఎం రాజేందర్, టీఎన్జీవో అధ్యక్షులు

ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రూ.2.50 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలి. కేంద్ర ప్రభుత్వం కొత్త శ్లాబులను ప్రకటించాలి. 2015లో ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రూ.ఐదు లక్షలకు పెంచాలని కోరాం. అప్పటి నుంచి ఇప్పటి వరకు అనేక మార్పులొచ్చాయి. కానీ శ్లాబుల్లో మాత్రం ఎలాంటి మార్పు రాలేదు. సీపీఎస్‌ను కూడా కేంద్రం రద్దు చేయాలి.

బొంపల్లి గ్రామ 'జై భీమ్ యూత్' కమిటీ ఏర్పాటు



నవతెలంగాణ-దోమ
మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో యువనాయకుల సమక్షంలో జైభీమ్ యూత్ నూతన గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా యూత్ అధ్యక్షుడిగా బ్యాగరి నరేష్, ఉపాధ్యక్షుడిగా మహేష్ లక్కీ, ప్రధాన కార్యదర్శిగా కోళ్ళ రమేష్, కార్యదర్శులుగా పరిగి కుమార్, కోళ్ళ శ్రీకాంత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీసభ్యులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ యువనాయకులు, యువకులు పాల్గొన్నారు.

గృహప్రవేశ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్



నవతెలంగాణ-దోమ
మండల పరిధిలోని దిర్సంపల్లి తండాలో మాజీ జడ్పీటీసీ హన్మంత్ నూతన గృహ ప్రవేశ పూజా కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ యాదయ్య గౌడ్, సర్పంచుల సంఘం జిల్లా అశోక్ రెడ్డి, నార్మక్స్ డైరెక్టర్ వెంకట్ రాంరెడ్డి, నాయకులు రాఘవేందర్‌రెడ్డి, పవన్‌యాదవ్, ఆంజనేయులు, శివకుమార్‌గౌడ్, ప్రవీణ్ యాదవ్, లక్ష్మి నారాయణ గౌడ్, ఎండీ అఖిల్, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు వేస్తాం



- ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ

నవతెలంగాణ-బంట్వారం
జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు మండలం కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్రతిజ్ఞ చేశారు. ప్రతిజ్ఞలో పేర్కొంటూ ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో దేశ సంప్రదాయాలను స్వేచ్ఛాయుత నిష్పక్షపాతం ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతామని మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిళ్లకూ ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రప్ప, ఎంపీడీఓ బాలయ్య, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, సూపరింటెండెంట్ సుశీల్ కుమార్‌షిండే, ఉపాధ్యాయబృందం, అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కారు బోల్తాపడి ఒకరి మృతి

నవతెలంగాణ-దుద్యాల్



కారు అదుపుతప్పి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం ఆలేడు గ్రామ సమీపంలో జరిగింది. ఎస్సై రవి గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం దుద్యాల్ మండలం ఆలేడు గ్రామానికి చెందిన బద్పు వెంకటేష్ (24) నాలుగేండ్లుగా ఆర్మీలో ఉద్యోగం చేస్తూ ఈ నెల 9న ఆలేడు వచ్చాడు. మంగళవారం తనకారు సర్వీసింగ్ చేయించుకోవడానికి తాండూర్ పట్టణానికి స్నేహితులు శ్రీనివాస్ రెడ్డి, ఉదయ్‌కుమార్ రెడ్డిలతో వెళ్లి తిరిగి ఆలేడుకు వస్తుండగా ఆలేడు సమీపంలో కారు బోల్తా పడటంతో బద్పు వెంకటేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. శ్రీనివాస్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలకు గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. బద్పు వెంకటేష్ తండ్రి బద్పు చంద్రప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

అంతారంలో 'కంటి వెలుగు' ప్రారంభం

నవతెలంగాణ-కొడంగల్
దౌల్తాబాద్ మండలంలోని అంతారం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతి ష్టాత్మకంగా రెండో దఫ 'కంటి వెలుగు' కార్యక్రమాన్ని జడ్పీటీసీ కోట్ల మహిపాల్, సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీటీసీ బసంతమ్మలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కంటి చూపు సమస్యలతో బాధపడు తున్న ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు సీఎం కేసీఆర్ ఈ పథకాన్ని రూపొందించారని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, కండ్ల అద్దాలు, అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు, మందులను అందజేస్తుందన్నారు. 18 ఏండ్లపై బడిన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రామకృష్ణారెడ్డి, నరోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్

నవతెలంగాణ-పెద్దేముల్
అనారోగ్యంతో మృతి చెందిన వీఆర్ఏ బాలు కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం పెద్దేముల్ మండల పరిధిలోని గోట్లపల్లి గ్రామానికి చెందిన వీఆర్ఏ బాలు అనారోగ్యంతో మృతి చెందారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ ఆయన అంత్యక్రియలు పాల్గొన్నారు. వీఆర్ఏ బాలు కుటుంబానికి మనోధైర్యాన్ని కలిపిస్తూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి వీఆర్ఏ బాలు కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే



నవతెలంగాణ-దోమ
మండల పరిధిలోని దిర్సంపల్లి తండా గ్రామంలో మాజీ జడ్పీటీసీ హన్మంతు నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో దోమ జడ్పీటీసీ కే.నాగిరెడ్డి, సర్పంచులు శాంతకొండారెడ్డి, లక్ష్మణ్‌నాయక్, ఎంపీటీసీ నవజ్ రెడ్డి, పరిగి మండలం బీఆర్ఎస్ మండలాధ్యక్షులు ఆర్.ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి కృష్ణరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సంతోష్, యండీ ఖాజా పాల్గొన్నారు.

శివ స్వాముల శ్రమదానం

నవతెలంగాణ-కుల్కచర్ల
కుల్కచర్ల మండల కేంద్రంలోని అయ్యప్ప కొండపై వెలసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మల్లిఖార్జున సేవా సమితి శివ స్వాములు శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా గురుస్వామి మోత్కూరు చెన్నయ్య మాట్లాడుతూ.28వ తేదీన ద్వాదశ జ్యోతిర్లింగ మహా పడిపూజ నిర్వహిస్తున్నరాని తెలిపారు. ఈ కార్యక్రమానికి అయ్యప్పభక్తులు, శివ స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జ్యోతిర్లింగ మహా పడిపూజని విజయవంతం చేయాలని కోరారు.



ఉత్కంఠ భరితంగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం





- ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సమావేశం
- 41 ఏజెండా అంశాల్లో 6 అంశాలను తిరస్కరించిన మెజార్టీ సభ్యులు
- 35 అంశాలకు మెజార్టీ సభ్యుల ఆమోదం
- రెండుగా చీలిపోయిన అధికార పక్షం కౌన్సిలర్లు
- చైర్ పర్సన్ వైపు కొందరు.. వైస్ చైర్ పర్సన్ వైపు కొందరు....
- పోలీసు బందోబస్తు మధ్య కొనసాగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం
- భారీసంఖ్యలో మున్సిపల్ కార్యాలయాన్ని చేరుకున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే వర్గీయులు

నవతెలంగాణ-తాండూరు
తాండూరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న పరిమల్ అధ్యక్షతన కొనసాగింది. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం సాయంత్రం 5 గంటల వరకు ఉత్కంఠ భరితంగా కొనసాగింది. మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని 41ఎజెండాతో అంశాలతో కొనసాగింది. 41 అంశాలలో 35 అంశాలను కౌన్సిల్ మెజారిటీ సభ్యులు ఆమోదం తెలిపారు. మిగతా 6 నిమిషాలు 10,11, 13,34,37,41 అంశాలను కౌన్సిల్ మెజార్టీ సభ్యులు తిరస్కరించారు. మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశం ఏడాది తర్వాత హైడ్రామాల మధ్య ఉత్కంఠ భరితంగా కొనసాగింది. ఏ క్షణాన ఏమి జరుగుతుందన్న ఉత్కంఠ రీతిలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం కొనసాగింది. తాండూర్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఎజెండాకు చైర్ పర్సన్ వైపు కొందరు అధికార పార్టీ ఎంఐఎం, బీజేపీ, కాంగ్రెస్, కౌన్సిలర్లు నిలిచారు. అదేవిధంగా వైస్ చైర్ పర్సన్ వైపు అధికార పార్టీ కౌన్సిలర్లు కాంగ్రెస్ మద్దతుగా నిలిచారు. మెజార్టీ 20 మంది కౌన్సిలర్లు కౌన్సిల్ సమావేశంలోని 6 అంశాలను వ్యతిరేకించారు. 16 మంది చైర్ పర్సన్ వైపు ఉన్న కౌన్సిలర్లు మున్సిపల్ కౌన్సిల్ ఎజెండాకు పూర్తి మద్దతు తెలిపారు. కొనసాగిన మున్సిపల్ సాధన కౌన్సిల్ సమావేశం రసబసాగా ఉత్కంఠభరితంగా కొనసాగింది. కౌన్సిల్ సమావేశం సందర్భంగా మున్సిపల్ కార్యాలయానికి ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి గ్రూపువర్గం బీఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యే వర్గం నాయకులు ప్రజా ప్రతినిధులు భారీసంఖ్యలో మున్సిపల్ కార్యాలయాన్ని చేరుకున్నారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కౌన్సిల్ సమావేశం సందర్భంగా ఎలాంటి గొడవలూ తలెత్తకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న పరిమల్, వైస్ చైర్ పర్సన్ దీప నర్సింలు, ఇన్‌చార్జి కమిషనర్ అశోక్ కుమార్, వివిధ అవార్డుల కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సమాజాన్ని మార్చే ఆయుధం ఓటు



- దేశంలో ఓటు హక్కుకు ఎంతో ప్రాధాన్యత
- ప్రజాస్వామ్యం వ్యవస్థకు ఊపిరి ఓటు
- తహసీల్దార్ విద్యాసాగర్ రెడ్డి

నవతెలంగాణ-పెద్దేముల్
సమాజాన్ని మార్చే గొప్ప ఆయుధం ఓటు హక్కు ద్వారానని తహసీల్దార్ విద్యాసాగర్ రెడ్డి వెల్లడించారు. బుధవారం పెద్దేముల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ ఓటర్స్ దినోత్సవం సందర్భంగా కళాశాల విద్యార్థులకు ఆర్ఐ రాజిరెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. విద్యార్థులు వేసిన ముగ్గుల విజేతలకు తహసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ మహేష్, కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యం వ్యవస్థకు ఊపిరి ఓటు హక్కు, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. 18 ఏండ్లు నిండిన యువతీయువకులు తప్పకుండా ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య, దేశంలో ఓటు హక్కు ఇంత ప్రాధాన్యతుందో అంత ప్రాముఖ్యత ఓటర్ గుర్తింపు కార్డుకు ప్రభుత్వం కల్పించిందని వివరించారు. ఓటు విలువను వివరించి, హక్కు వినియోగించుకునేలా చైతన్యవంతం చేసే ఉద్దేశంతో ప్రతియటా జనవరి 25 తేదీన, జాతీయ ఓటర్స్ దినోత్సవంగా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు బందయ్య, కళాశాల జూనియర్ అసిస్టెంట్ అనిల్, అధ్యాపకులు జమీల్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

విగ్రహం పెట్టకుండా అడ్డుపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి





- సీఐటీయూ, అంబేద్కర్ యువజన సంఘం డిమాండ్

నవతెలంగాణ-బషీరాబాద్
అంబేద్కర్ విగ్రహం పెట్టనీయకుండా అడ్డుపడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మంగళ వారం మండల కేంద్రంలో సీఐటీయూ, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు ఎంపీడీఓకు, ఎస్సైకి, అంబేద్కర్ విగ్రహం పెట్టకుండా అడ్డుపడుతున్న వారిపై చర్య తీసుకోవాలని వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా సీఐటీయూ ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంబేద్కర్ విగ్రహాలపై దళితులపై నేటికీ వివక్ష చూపెడుతున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అంబేద్కర్ విగ్రహాలు పెట్టకుండా అడ్డుపడుతున్న పరిస్థితి ఉందని అలాంటి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుని ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ యువజన సంఘం సభ్యులను దూషిస్తూ అవమానకరంగా మాట్లాడిన వారినై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ సెక్రెటరీ అనుమతి కోసం దరఖాస్తు చేస్తే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అంబదాస్ వెంకటేష్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకు ఆర్టీసీ సేవలు

- పరిగి డిపో డీఎం పవిత్ర



నవతెలంగాణ-దోమ
రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రజల వద్దకు ఆర్టీసీ బస్సులతో మెరుగైన సేవలు కల్పిస్తుందని, ప్రయాణికులు ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించి సురక్షితంగా గమ్యాలకు చేరుకోవాలని పరిగి డిపో డీఎం పవిత్ర అన్నారు. బుధవారం దోమ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గ్రామస్తులకు, ప్రజాప్రతినిధులకు, ప్రయాణికులకు ఆర్టీసీ సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దూరాలను దగ్గర జేస్తూ మీ అవసరాలకు ఆసరాగా 90 ఏండ్లుగా సురక్షిత సేవలు అందిస్తూ ప్రజల మనసులు గెలుచుకున్న టీఎస్‌ఆర్టీసీ సంస్థ అని తెలిపారు. ప్రజా జీవితంలో ప్రధాన భాగమైన ప్రజా రవాణా సంస్థ అని పేర్కొన్నారు. ప్రయాణికులు ఆర్టీసీ సేవలను వినియోగించుకొని సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలని కోరారు. తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ముఖ్యమైన ప్రాంతాలకు టీఎస్‌ఆర్టీసీ వారు అదనపు బస్సులు నడిపిస్తారని, 30 కన్నా ఎక్కువమంది ఒకే ప్రాంతానికి వేళ్ళే వారుంటే మీరు ఉన్న ప్రాంతానికే బస్సు పంపిస్తామని తెలిపారు. హైద్రాబాద్, సికింద్రాబాద్ నగరంలో హెూం డెలివరీ సౌకర్యం ఉందని, అతి తక్కువ ధరకే వేగంగా భద్రంగా పార్సెల్ చేస్తామని తెలిపారు. ఆర్టీసీ వారు అందిస్తున్న కార్గో సేవలనూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మల్లేశం, కండక్టర్లు మల్లయ్య, పాండు, శెట్టి శివకుమార్, రాకేష్, ట్రాఫిక్ ఇన్‌చార్జీ సొమ్లు, విశ్వనాథ గౌడ్, నర్సింహులు, బాస్ పాస్ ఇన్ చార్జి అంజయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువైంది



- మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్

నవతెలంగాణ-పరిగి
ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైందని పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్‌కుమార్ అన్నారు. బుధవారం పరిగి పట్టణ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. 'నా ఓటు నా భవిష్యత్తు' ఒక్క ఓటు శక్తి అనే థీమ్ ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని నినాదంతో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలో గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్‌కుమార్, ఎంపీపీ అరవింద్ రావు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘంలోని ప్రతిభను, సామర్థ్యాన్ని, సృజనాత్మకతను వెలికితీసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహి స్తుందన్నారు. 18 ఏండ్లున్న యువత ఓటు నమోదు చేయించుకోవాలన్నారు. కార్య క్రమంలో తహసీల్దార్ రాంబాబు, వార్డు కౌన్సిలర్లు, సర్పంచులు, శేషగిరి శర్మ ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

'ధరణి కాటన్ మిల్' లో వ్యక్తి కిడ్నాప్

- 24 గంటలు గడుస్తున్నా ఆచూకీ చెప్పని పోలీసులు
- సమాచారం అడిగితే తన దగ్గరే ఉన్నాడంటున్న ఎస్సై
- కిడ్నాప్ అయిన వ్యక్తి కోసం తోటి కార్మికుల ఎదురుచూపు





నవతెలంగాణ-పూడూర్
పూడూరు మండలం కండ్లపల్లి సమీపంలోని ధరణి కాటన్ మిల్‌లో మంగళవారం సాయంత్రం 5 గంటలకు పరిగి మండలం రంగంపల్లి సమీపంలోని నరసింహ కాటన్‌మిల్ యాజమాన్యం నలుగురు వ్యక్తులు ధరణి కాటన్ మిల్‌కు వచ్చి అక్కడ లేబర్ కాంట్రాక్టుగా విధులు నిర్వహిస్తున్న సంతోష్‌ను కొట్టుకుంటూ వాహనంలో తీసుకెళ్లారనితోటి కార్మికులు తెలిపారు. ఈ విషయమై ఉదయం 9 గంటల సమయంలో చంగముల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు ఎలాంటి సమాచారమూ ఇవ్వకపోగా ఉదయం నుంచి పోలీస్‌స్టేషన్ ముందే కూర్చోబట్టి 'ఇక్కడ ఎందుకు కూర్చున్నారు పరిగి వెళ్లిపోండి' అని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై చంగముల్ ఇన్‌చార్జ్ ఎస్సై విట్టల్ రెడ్డి వివరణ కోరగా కిడ్నాప్ అయిన సంతోష్ తన దగ్గరే ఉన్నాడని ధరణి కాటన్ మిల్ నరసింహ కాటన్ మిల్‌కు లేబర్ సప్లై చేసే సంతోష్ వారి దగ్గర డబ్బులు తీసుకుని లేబర్‌ను ఇవ్వకపోవడంతో తీసుకెళ్లి మాట్లాడడానికి వెళ్ళామని నరసింహ కాటన్ మిల్ యాజమాన్యం పోలీసులకు తెలిపారు. వ్యక్తి కిడ్నాప్ అయిన విషయం చంగముల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కిడ్నాపైన సంతోష్ పరిగి పోలీస్ స్టేషన్లో ఉన్నాడని ఎస్ఐ చెప్పడంపై కార్మికులు పలు విమర్శలు చేస్తున్నారు. 24 గంటలుగా ఆ వ్యక్తిని తీసుకెళ్లి చితక బాధారని ఆవేదన వ్యక్తం చేశారు. పొట్ట చేత పట్టుకుని బతకడానికి వచ్చిన తమపై అనవసరంగా దాడులు చేస్తున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. కిడ్నాపైన సంతోష్‌ను వెంటనే అప్పగించాలని తోటి కార్మికులు పడిగాపుల కాస్తున్నారు.

వికలాంగులకు బస్సు పాసులు పంపిణీ





నవతెలంగాణ-దోమ
మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సేర్ప్ సిబ్బంది ఆధ్వర్యంలో వికలాంగులకు ఆర్టీసీ పరిగి డీఎం పవిత్రతో కలిసి కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్‌రెడ్డి సేవా కార్యక్రమాలే లక్ష్యంగా కొనసాగుతున్న ట్రస్ట్ బస్సు రావాణా సౌకర్యం గురించి దోమ మండలంలోని 500 మంది వికలాంగులకు బస్సు పాసులు పంపిణీ చేశారు. అనంతరం ఆర్టీసీ సిబ్బంది మీరు చేస్తున్న సేవలు మరువలేనివని ట్రస్ట్ చైర్మన్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మల్లేశం, అజయ్‌కుమార్ రెడ్డి, ప్రతాప్‌గౌడ్, లింగన్‌పల్లి వెంకట్, చపలగూడెం సర్పంచ్ లక్ష్మణ్, కండక్టర్లు మల్లయ్య, పాండు, శెట్టిశివ కుమార్, రాకేష్, ట్రాఫిక్ ఇన్‌చార్జీ సొమ్లు, విశ్వనాథ గౌడ్, సిర్సి నర్సింహులు, బాస్‌పాస్ ఇన్‌చార్జి అంజయ్య, సేర్ప్ సిబ్బంది శేఖర్, జంగయ్య, మంజుల తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే కేఎస్ఆర్ ట్రస్ట్ లక్ష్యం






- కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి
- అనారోగ్యంతో ఉన్న కుటుంబాలకు రూ.20 వేల ఆర్థికసాయం


నవతెలంగాణ-కుల్కచర్ల
ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటానని కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి అన్నారు. కుల్కచర్ల మండలం తిర్మలాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బండి రామయ్య పక్షవాతంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న ఆయన బాధితుడు రామయ్యను పరామర్శించి రూ. 10వేలు ఆర్థిక సాయం అందించారు.

కుష్టి వ్యాధిగ్రస్తుడికి రూ.10 వేలు ఆర్థికసాయం...
తిరుమలాపూర్ గ్రామానికి చెందిన బల్ల నర్సింలు కుష్టి వ్యాధితో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి బాధితున్ని పరామర్శించి రూ.10 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలుకు సాయం చేయడమే ట్రస్ట్ ముఖ్య లక్ష్యమన్నారు. విద్యా ఆరోగ్యంపరంగా ఎల్లవేళలా సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ..సమస్యను గుర్తించి సేవ చేయడం కేవలం కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ రెడ్డికే సాధ్యమన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు అజయ్ కుమార్ రెడ్డి, అఖిలభారత గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జానకిరామ్ చౌహాన్, చాపల గూడెం సర్పంచ్ లక్ష్మణ్, మందిపల్ రాజశేఖర్, జానకిరామ్ గాంగ్య ప్రతాప్‌గౌడ్, పాండు, రాకేష్, ఆంజనేయులు, వెంకట్ రాములు, వెంకట్, బాలయ్యగౌడ్, వార్ల సాయికిరణ్, యువజన సంఘాలనాయకులు, యువకులు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

'29న సమగ్ర శిక్షా సీఆర్పీ ఉద్యోగుల'దశాబ్ది మహాసభ' ను విజయవంతం చేయాలి'



నవతెలంగాణ-కుల్కచర్ల
రాష్ట్రం విద్యాశాఖ-సమగ్ర శిక్షాఅభియాన్ యందు పాఠశాలల సమూదాయపు పరిధిలో విధులను నిర్వహిస్తున్న సీఆర్పీ ఉద్యోగులు పదేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రస్థాయిలో నిర్వహించతలపెట్టిన 'దశాబ్ది మహాసభ'ను విజయవంతం చేయాలని ఎస్ఎస్ఏ సీఆర్పీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కేతావత్ గాంగ్యానాయక్ సీఆర్పీ ఉద్యోగులను పిలుపునిచ్చారు. బుధవారం కుల్కచర్ల మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ...పాఠశాలలో కాంప్లెక్స్ సీఆర్పీలుగా విధులను నిర్వహిస్తూ పదేండ్లే పూర్తి చేసుకున్నప్పటికీ పూర్తి స్థాయిలో సీఆర్పీలకు న్యాయం జరగడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమగ్ర శిక్షాఅభియాన్‌లో విధులను నిర్వహిస్తున్న అన్నీ విభాగాల కాంట్రాక్టు ఉద్యోగులకు క్రమబద్ధీకరణ చేయాలని, సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని, ప్రతి సీఆర్పీ ఉద్యోగికి ఉద్యోగ నియామకాల్లో వెయిటేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్ఎస్ఏ సీఆర్పీ ఉద్యోగులు అందరూ బాధ్యతాయుతంగా పాల్గొని దశాబ్ది మహాసభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఆర్పీ ఉద్యోగులు మహిపాల్, కృష్ణయ్య, రాజు, మెసేంజర్ రాములు పాల్గొన్నారు.



ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

- జెసీ శంకరయ్య



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్ నమోదు చేసుకోవాలని, రాబోయే ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ శంకరయ్య అన్నారు. జాతీయ ఓటర్ నమోదు దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జోనల్ కమిషనర్ కార్యాలయంలో వివిధ శాఖల సిబ్బందితో ప్రజాప్రతినిధులతో ఓటు హక్కును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు.

కారు ఢీకొని ఐదుగురికి తీవ్ర గాయాలు

- ఆస్పత్రికి తరలింపు

నవతెలంగాణ శంషాబాద్

రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గాయాలైన సంఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ.శ్రీధర్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ మండల పరిధిలోని మల్కారం గ్రామానికి చెందిన షామీంబి గ్రామ సమీపంలోని గోల్డెన్ ఓక్ హెూటల్‌లో జాబ్ చేస్తున్నది. ఈ నెల 24వ తేదీన రాత్రి ఏడు గంటల సమయంలో నైట్ డ్యూటీకి వెళ్లి ఉదయం 9 గంటలకు అమ్దపూర్ చౌరస్తా వద్ద బస్సు కోసం నిల్చు ఉన్నది. ఈ సమయంలో కారు డ్రైవర్ జాగ్రత్తగా నిర్లక్ష్యంగా కారు నడుపుతూ ఆమెను వేగంగా ఢీకొట్టాడు. దీంతో తలకు, కాలు చేతికి తీవ్ర గాయాలు అయ్యాయి. పక్కనే ఉన్న చిన్నపిల్లలు పుష్ప, అనిత, పూర్వీ, నియలకు స్వల్ప గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను శంషాబాద్‌లోని ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నేటి నుంచి అమ్మపల్లిలో బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ - శంషాబాద్

అమ్మపల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో గురువారం నుంచి 28వ తేదీ వరకు మూడు రోజులపాటు బ్రహ్మోత్సవాలు జరుగుతాయని ఆలయ అధికారి రామశర్మ అన్నారు. ఆలయం వద్ద బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను చేస్తున్నారు. ఆలయం వద్ద ఏర్పాట్లను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నీరటి రాజుముదిరాజ్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్లు సందనవెల్లి శ్రీనివాస్, గుండాల లావణ్య విశ్వనాథం, నీరటి అశోక్, అడియాల మహేష్, నాయకులు బూర్కుంట గోపాల్, లింగం, శ్రీశైలం పాల్గొన్నారు.



ప్రభుత్వం పంపిణీ చేసిన కళ్లద్దాలు బాగున్నాయి

- బీఆర్ఎస్ నాయకులు లింగం నర్సింహ



నవతెలంగాణ - శంషాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు పథకం కింద అవసరం ఉన్నవారికి ఉచితంగా అందిస్తున్న కళ్లద్దాలు చాలా బాగున్నాయని మండల పరిధిలోని నర్కూడ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగం నర్సింహ అన్నారు. నర్కూడ గ్రామంలో బుధవారం ప్రారంభమైన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడారు. మొదటి విడత కంటి వెలుగులో తీసుకున్న కళ్లద్దాలు చాలా బాగున్నాయని తెలిపారు. ఆ కళ్లద్దాలు వాడితే మెదడుకు రిలాక్సేషన్, ప్రశాంతత, ఒత్తిడి తగ్గుతున్నాయని తెలిపారు. ఆ కళ్లద్దాలని ఇప్పటికీ భద్రంగా ఉంచుకున్నానని అన్నారు. అయితే ప్రయివేట్, పెద్ద ఆస్పత్రుల్లో కండ్లు పరీక్షించుకుని కళ్లద్దాలు తీసుకుంటే వాటి వల్ల పెద్ద గా ఉపయోగం లేదని తన స్వీయ అనుభవం తెలుపుతుందన్నారు. ఇప్పుడు తీసుకున్న కళ్లద్దాలు కూడా బాగున్నాయని తెలిపారు. కంటి పరీక్షలు చేసి అవసరం ఉన్నవారికి ప్రభుత్వం ఉచితంగా అందించే కళ్లద్దాలను వాడుకోవాలని అన్నారు.

సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులకు ఉద్యోగోన్నతులు

- రేపటి నుంచి సీనియార్టీ వివరాల పరిశీలన
- రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు

నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయుల ఉద్యోగోన్నతులకు విద్యాశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులకు సీనియార్టీ ఆధారంగా స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగోన్నతులు కల్పించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఈ నెల 27 నుంచి ఎల్బీనగర్‌లోని బహదూర్‌గూడ ప్రభుత్వ పాఠశాలలో ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ఎస్‌జీటీల సర్వీస్ బుక్, సీనియార్టీ వంటి అంశాలను పరిశీలించనున్నట్టు రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ ప్రకటించింది. ఈ మేరకు ఆయా ఉపాధ్యాయుల కేటగిరీల వారిగా కట్ ఆఫ్ డేట్లను ప్రకటించింది.

ఆపదలో పేదలను అదుకుంటాం

- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

నవతెలంగాణ-గండిపేట్

ఆపదలో ఉన్న పేదలను సీఎం కేసీఆర్ ఆదుకుంటున్నాడని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. బుధవారం గండిపేట్ మండలం నార్సింగి మున్సిపాలిటీలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన పుష్పమ్మకు వైద్య ఖర్చుల నిమిత్తంగా మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహా, కౌన్సిలర్ గున్నాల అమరేందర్‌రెడ్డి సమక్షంలో చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్లాడుతూ.. ఆపదలో ప్రతీ ఒక్కరిని ఆదుకుంటామన్నారు. మాజీ సర్పంచ్ నర్సింహా, నాయకులు భిక్షపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.



గణతంత్ర వేడుకలకు ముస్తాబు



- అన్ని ఏర్పాట్లు పూర్తి
- సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వేడుకలు
- జాతీయ జెండా ఆవిష్కరించనున్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్
- వేడుకలకు హాజరుకానున్న ప్రముఖులు

నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలకు సర్వం సిద్ధమైంది. రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం నిర్వహించనున్నారు. దీని కోసం రంగారెడ్డి జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. గురువారం ఉదయం 10.00 గంటలకు జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ పతాకావిష్కరణ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు, ప్రజలు పాల్గొనున్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం అందుబాటులోకి వచ్చిన అనంతరం తొలిసారిగా జాతీయ పండుగను జరుపుకుంటున్న నేపథ్యంలో ఈ వేడుకలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కలెక్టర్ పర్యవేక్షణలో పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత శాఖల అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, పోలీస్ పరేడ్, తదితర కార్యక్రమాల గురించి కలెక్టర్ అమోయ్‌కుమార్ సంబంధిత అధికారులతో సమీక్షించి, పలు సూచనలు చేశారు.





ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి

- జడ్పీటీసీ నీరటి తన్విరాజు
- నర్కూడలో కంటి వెలుగు ప్రారంభం



నవతెలంగాణ- శంషాబాద్

తెలంగాణ ప్రభుత్వం అంధత్వ నివారణ కోసం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని కంటి పరీక్షలు చేసుకోవాలని శంషాబాద్ జడ్పీటీసీ నీరటి తన్విరాజు అన్నారు. బుధవారం మండల పరిధిలోని నర్కూడ గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ సునిగంటి సిద్దులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని జడ్పీటీసీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు అందుబాటులో కంటి వెలుగు కార్యక్రమం 12 రోజులపాటు ఉంటుందని తెలిపారు. 18 ఏండ్లు నిండిన ప్రజలు కంటి పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమం నిర్వహణ కోసం అన్ని వసతులు కల్పించామని అన్నారు. నర్కూడ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ దివ్యశ్రీ మాట్లాడుతూ వ్యక్తిని పరీక్షించి దృష్టి లోపం ఉన్నట్లు తేలితే వారికి కళ్లద్దాలు ఇస్తామన్నారు. రీడింగ్ సైట్ ఉన్నవారికి పరీక్షించిన వెంటనే కళ్లద్దాలు ఇస్తామని చెప్పారు. ఇతర సమస్యలు ఉన్నవారికి పెద్ద ఆస్పత్రులకు రిఫర్ చేయడంతో పాటు కళ్లద్దాలు తయారు చేయించి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ టీ.గౌతమి అశోక్, చౌదరిగూడ సర్పంచ్ కటికల రాజ్‌కుమార్, నర్కూడ వార్డు సభ్యులు బ్యాగరీ యాదగిరి, పర్వతం వినోద్, టి.కుమార్‌గౌడ్, కో-ఆప్షన్ సభ్యులు గోదాసు విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనర్సింహ, మెడికల్ అధికారులు రామ్మోహన్, రాజకుమారి, ఎన్. అమృత, బీఆర్ఎస్ నాయకులు లింగం నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏండ్లు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కుపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రథమ ఉపాధ్యాయులు యాదగిరి, ఉపాధ్యాయులు పండు, మొగులయ్య, ఉమాదేవి, సరితా, అంగన్‌వాడీ టీచర్ రాధిక, రంగారెడ్డి జిల్లా అర్బన్ గిరిజన మోర్చా అధ్యక్షులు హనుమంతు నాయక్, గచ్చిబౌలి డివిజన్ వైస్ ప్రెసిడెంట్ ఆర్.వెంకటేష్, గచ్చిబౌలి డివిజన్ ఐటీ సెల్ కన్వీనర్ రాఘవేంద్ర, సీనియర్ నాయకులు వెంకటేష్, శేఖర్, ప్రభాకర్, రంగస్వామి ముదిరాజ్, విష్ణు, వెంకటేష్, చిన్న, నరేష్, స్థానిక నేతలు, కార్యకర్తలు

పాఠశాల కమాన్ ప్రారంభం

గచ్చిబౌలి డివిజన్‌లో గల గోపనపల్లిలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కమాన్‌ను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఆయన సొంత ఖర్చులతో నిర్మించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ప్రయివేట్ పాఠశాలకు దీటుగా అభివృద్ధి చేస్తామన్నారు. అందుకు కావాల్సిన మౌలిక వసతులు ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు.



ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం



- బీజేపీ నాయకులు గజ్జల యోగానంద్

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ శేరిలింగంపల్లి నాయకులు గజ్జల యోగానంద అన్నారు. బుధవారం స్థానిక ఆల్విన్‌కాలనీ డివిజన్, హనుమాన్‌నగర్‌లో పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం హనుమాన్‌నగర్, మహాత్మా గాంధీనగర్, ఖాజానగర్‌లో పర్యటించారు. స్థానిక సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల్లో సమస్యలు పరిష్కారించడంలో స్థానిక ఎమ్మెల్యే అరికపూడి గాంధీ విఫలం అయ్యారని అన్నారు. గతంలో ఇచ్చిన హమీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సురభి రవీందర్, డివిజన్ అధ్యక్షుడు కమలాకర్, జానకిరామ్‌రాజు, విజిత్ వర్మవెలగా శ్రీనివాస్, స్రవంతి, బీజేఎం కన్వీనర్ రామకృష్ణ, డివిజన్ ప్రధాన కార్యదర్శి తప్పరఘు, దయాకర్, బూత్ ప్రెసిడెంట్ లడ్డు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

18 ఏండ్లు నిండిన వారు ఓటరుగా నమోదు కావాలి

- ప్రలోభాలకు లొంగకుండా.. నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ కె. నిఖిల
- ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేయాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ కె. నిఖిల సూచించారు. 13వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బుధవారం పాఠశాల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఇప్పుడు ప్రతి ఏడాదికి నాలుగు సార్లు ఓటరుగా నమోదుకు అవకాశం కల్పిస్తామన్నారు. ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకొని మంచి ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవాలని సూచించారు. ఓటు హక్కు వినియోగం కోసం వికలాంగులకు ప్రత్యేక పోలింగ్ కేంద్రాల ఏర్పాటుతో పాటు వీల్ చైర్స్ అందజేయనున్నట్టు కలెక్టర్ తెలియజేశారు. ఎన్నికల సమయంలో 30 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడం లేదని, ఈసారి ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రతి ఒక్కరిని ప్రోత్సహించాలన్నా రు. ఓటరుగా నమోదుకు సమీపంలోని పోలింగ్ కేంద్రానికి వెళ్లి బిఎల్‌ఓలను సంప్రదించి ఓటరు నమోదుకు ఫామ్ - 6 తో పాటు, ఫామ్ - 6బి ద్వారా ఓటర్ గుర్తింపు కార్డుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా చీఫ్ ఎలక్షన్ కమిషన్ వారి సందేశాన్ని వీడియో ద్వారా ప్రదర్శించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రూపొందించిన పాటను వినిపించి, అందరితో ఓటర్ల ప్రతిజ్ఞ గావించారు. ఈ సందర్భంగా ప్రతి ఎన్నికలలో అత్యధిక సార్లు తన ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లాకు చెందిన 95 ఏండ్ల సీనియర్ సిటిజన్ జి. భూమయ్యను ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాల, కళాశాల విద్యార్థులు, ఉద్యోగులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, స్వీప్ మోడల్ ఆఫీసర్ కోటాజి, డీఆర్‌డీఓ కృష్ణన్, జిల్లా యువజన, క్రీడల అధికారి హనుమంతరావు, వికారాబాద్ ఆఆర్డీఓ విజయకుమారి, జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శంకర్‌నాయక్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సుధారాణి, ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.



దేశ స్థితిగతులను మార్చే ఆయుధం ఓటు

- ఇబ్రహీంపట్నం ఆర్డీఓ వెంకటాచారి
- ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

దేశ స్థితుగతులను మార్చే పదునైన ఆయుధం ఓటు ఓటు హక్కేనని ఇబ్రహీంపట్నం ఆర్డీఓ వెంకటాచారి అన్నారు. 13వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఇబ్రహీంపట్నం తహసీల్దార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ స్థితిగతులకు మార్చే ఆయుధం ఓటు అని అన్నారు. గన్ను కన్న ఓటు ఎంతో గొప్పదని తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం వల్లనే రాజకీయ వ్యవస్థ, పరిపాలన కొనసాగుతున్నదని అన్నారు. ప్రపంచంలో భారత రాజ్యాంగం లిఖితపూర్వకంగా రచించి పౌరులందరికీ అందించిన ఘనత అంబేద్కర్‌కు దక్కుతుందని తెలిపారు. 18 ఏండ్లు నిండిన యువతి యువకులు ఓటుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పాలకులను ఎన్నుకోవడంలో ఓటు హక్కు గొప్ప పాత్ర పోషిస్తుందని అన్నారు. ఒక సాధారణ ఓటర్ దేశంలో అ త్యంత పాత్ర పోషిస్తాడు కాబట్టి ప్రతి ఓటరూ ప్రలోభాలకు లొంగకుండా ఎన్నికల సమయంలో ఉత్తమ నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీం పట్నం ఎంపీపీ కృపేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ స్రవంతి, ఆకుల యాదగిరి, కౌన్సిలర్ నీలం భాను, తహసీల్దార్ రామ్మోహన్, ఎంపీడీవో జైరామ్, పంచాయతీ ఇంజనీర్ ఇంద్రసేనారెడ్డి, రెవెన్యూ అధికారులు కృష్ణ, పుష్పలత, ప్రయివేటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్మికులకు ఆసరా పింఛన్లు పునరుద్ధరించాలి

- మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా సలహాదారు నాగేష్
- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు వినతి



నవతెలంగాణ- శంషాబాద్

శంషాబాద్ మున్సిపల్ కార్మికులకు కట్ చేసిన ఆసరా పింఛన్లను పునరుద్ధరించాలని మున్సిపల్ కార్మికుల రంగారెడ్డి జిల్లా సలహాదారు డి.నాగేష్ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్మికులతో కలిసి తమ సమస్యను పరిష్కరించాలని కోరుతూ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంషాబాద్ మున్సిపల్ కార్మికులలో 30 మందికి తెలంగాణ ప్రభుత్వం అందించే ఆసరా పింఛన్లు రెండు నెలలుగా రావడం లేదన్నారు. మున్సిపల్ కార్మికులుగా ఉద్యోగాలు చేస్తున్నారని సాకుతో పింఛన్ కట్ చేశారని తెలిపారు. చాలీచాలని వేతనాలతో అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమ వుతున్న కార్మికులకు ఉన్నట్టుండి ఇలా కట్ చేయడం వలన తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. వికలాంగులు, వితంతువులకు, పింఛన్ కట్ చేయడం వలన కుటుంబ భారం మోయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన సమస్యను పరిష్కారం చేయాలని కోరుతూ ఇటీవల బదిలీపై వెళ్లిన మున్సిపల్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేసినట్టు గుర్తు చేశారు. ఈ విషయం పై ఎమ్మెల్యే కమిషనర్‌తో మాట్లాడి సమస్యను సాలకూలం గా పరిష్కరిస్తామని చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు యాదమ్మ ఆరేంద్ర, ఎం.నిర్మల, బి.రఘు, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం

- జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్‌రావ్



నవతెలంగాణ-గండిపేట్

ప్రతి ఒక్కరూ కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియెగం చేసుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్‌రావ్ అన్నారు. బుధవారం నార్సింగి మున్సిపల్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని వైద్య బృందంతో కలిసి ఆయన సందర్శించారు. ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంప్యూట ర్ ద్వారా ప్రతి ఒక్కరికీ పరీక్షలు నిర్వహించాలన్నారు. అర్హులైన వారికి తప్పనిసరిగా మందులతో పాటు కండ్ల అద్దాలను అందించాలన్నారు. దగ్గరి చూపు ఉన్న వారికి వెంటనే అద్దలు ఇవ్వాలని సూచించారు. దూరం చూపుతో పాటు పాంయిట్ ఎక్కువ ఉన్న వారికి చెక్ చేస్తున్నట్టు తెలిపారు. బుక్ చేసిన ప్రతి ఒక్కరి ఇంటికి పంపించేందుకు కృషి చేస్తామన్నారు. దీనికి సహకరిస్తున్న వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్సింగి వైస్ ఛైర్మెన్ వెంకటేష్ యాదవ్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సృజన, వైద్య సిబ్బంది వెంకట లక్ష్మీ, శ్రీనివాస్‌రావ్, ఏఎన్‌ఎంలు రమాదేవి, తేజ, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, జ్యోతి, శోభ, సుకన్య, ఆర్‌పీ మసరత్, సూపర్‌వైజర్ లచ్చిరాం, మున్సిపల్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





సీసీరోడ్డు నిర్మాణ పనులు నాణ్యతగా చేపట్టాలి

● మున్సిపల్ చైర్మెన్ నేనావత్ రాంపాల్ నాయక్



నవతెలంగాణ-ఆమనగల్

సీసీరోడ్డు పనులను నాణ్యతగా చేపట్టాలని మున్సిపల్ చైర్మెన్ నేనావత్ రాంపాల్ నాయక్ సూచించారు. ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులను బుధవారం మున్సిపల్ కమిషనర్ శ్యామ్‌సుందర్, మాజీ జడ్పీటీసీ సభ్యులు కండె హరిప్రసాద్, కౌన్సిలర్ చెన్నకేశవులు తదితరులతో కలిసి మున్సిపల్ చైర్మెన్ రాంపాల్ నాయక్ పరిశీలించారు. పనులు నాణ్యతగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో కాలేజీ విద్యార్థులతో మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉన్న పోలింగ్ బూతుల సమీపంలో బుధవారం ముగ్గులు వేసి మొదటి సారిగా ఓటు నమోదైన వారితో ప్రతిజ్ఞ చేయించినట్టు తహసీల్దార్ అనిత తెలిపారు..ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తిరుపతయ్య, ఆర్ఐ రమేష్, అన్ని గ్రామాల్లో వీఎల్‌వో పాల్గొన్నారు.

నవతెలంగాణ-మంచాల

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

● కందుకూర్ ఆర్డీవో ఎస్. సూరజ్ కుమార్



నవతెలంగాణ-కందుకూరు

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును ఉపయోగించుకోవాలని కందుకూర్ ఆర్డీవో ఎస్.సూరజ్ కుమార్ అన్నారు. బుధవారం కందుకూరు తహసీల్దార్ ఎం. మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం సందర్భంగా విద్యార్థులతో శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారిపై మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో ప్రతి ఏడాది జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిం చనున్నట్టు తెలిపారు. విద్యార్థులు, యువకులు, దేశ ప్రజలు ఓటు హక్కుపై అవగాహన ఉంటేనే భవిష్యత్తులో దేశ రక్షణ కోసం పాటుపడడం జరుగు తుందన్నారు. అందరూ ఈ విషయాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. అర్హులందరూ ఓటర్ లిస్టులో పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శేఖర్, ఆర్ఐలు యాట ప్రేమ్‌కుమార్, ఏ.శీను, కందుకూరు సీఐ కృష్ణంరాజు, ఎస్ఐ శ్రావణ్, రంగారెడ్డి జిల్లా వీఆర్ఏల సంఘం చైర్మన్ ఎడ్ల వెంకటేష్ ముదిరాజ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కంటి వెలుగు ద్వారా అత్యాధునిక చికిత్స

● మెడికల్ ఆఫీసర్ రాజ్యలక్ష్మి

నవతెలంగాణ-యాచారం



ప్రజలందరికీ కంటి వెలుగు ద్వారా అత్యాధునిక చికిత్స అందిస్తున్నామని మెడికల్ ఆఫీసర్ రాజ్యలక్ష్మి అన్నారు. బుధవారం మండల పరిధిలోని యాచారం, చిన్న తుండ్ల లో కంటి వెలుగు సెంటర్ల ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలను అందజేశారు. అనంతరం యాచారం సెంటర్ ద్వారా 150, చిన్న తుండ్ల 108 మందికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కండ్ల అద్దాలు అందజేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల పేద ప్రజలందరూ ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. కంటి రుగ్మతలు రాకుండా పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. కంటిచూపునకు పని చేసే క్యారెట్, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో హెచ్ఈఓ శ్రీనివాస్, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ప్రజల్లోకి వెళ్తేనే ప్రజా సమస్యలపై అవగాహన

● మార్కెట్ కమిటీ డైరెక్టర్ జానీపాషా

నవతెలంగాణ-మంచాల



ప్రజల్లోకి వెళ్తేనే ప్రజా సమస్యలపై అవగాహన వస్తుందని మార్కెట్ కమిటీ డైరెక్టర్ జానీపాషా అన్నారు.బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి నిర్వ హిస్తున్న ప్రగతి నివేదన యాత్రలో ఇబ్రహీం పట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ జానీపాషా పాల్గొన్నారు. గత నాలుగు రోజుల నుంచి మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డితో ప్రగతి నివేదన యాత్రలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈ నివేదన యాత్రలో గ్రామాల్లో ఇంటింటికీ తిరు గుతూ ప్రజా సమస్యలు తెలుసుకుని, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేయనున్నట్టు చెప్పారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథ కాలు ప్రజలకు అందుతున్నాయా అని పరిశీలించడమే కాకుండా, వారి సమస్యలు పరిష్కరించేందుకే ఈ యాత్ర నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. ఈ ప్రగతి నివేదన యాత్రలో యువజన విభాగం, విద్యార్థి విభాగం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నట్టు వెల్లడించారు.

పాఠశాలకు పూర్వ విద్యార్థి సహకారం



నవతెలంగాణ-మొయినాబాద్

చిన్నమంగలారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థి వల్లూరి రమేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత ఆధ్వర్యంలో పెరేడ్ గ్రౌండ్‌లో ఉపయోగపడే బ్యాండ్ మేళం సామాగ్రిని అందజేశారు.బుధవారం ఈ సందర్భంగా వల్లూరి రమేష్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో వివిధ రంగాల్లో రాణిం చాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచే దేశాన్ని పాలించే స్థాయికి ఎదగలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఓబీసీ సెల్ గ్రామ అధ్యక్షులు జడ్పీహెచ్ఎస్ చైర్మెన్ బిక్షపతిగౌడ్, చాకలి నాగరాజు, వల్లూరి శ్రీకాంత్, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలించిన సర్పంచ్



నవతెలంగాణ-తలకొండపల్లి

తలకొండపల్లి మండలం చౌదర్‌పల్లి గ్రామంలో బుధవారం ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని సర్పంచ్ ధ్యాసమోని చంద్రయ్య, ప్రధానోపాధ్యాయులు రాజశ్రీతో పరిశీలించారు.బుధవారం ఈ సందర్భంగా ధ్యాసమోని చంద్రయ్య మాట్లాడుతూ పాఠశాలలో ఎమన సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు తెలిపారు.అనంతరం ఎంఈఓతో మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజశ్రీ, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు రమ్య, బాల్‌రామ్, యాదగిరి, విద్యార్థులు పాల్గొన్నారు.

రూ.3 కోట్ల 90 లక్షలతో అభివృద్ధి పనులు





● రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి :
ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

నవతెలంగాణ-మంచాల

మండల పరిధిలోని ఆగపల్లి, కాగజ్ ఘాట్, జపాల్, అస్మతపూర్ గ్రామాల్లో రూ.3 కోట్ల 90 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభించామనీ, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రూ.2 కోట్ల 75 వేలతో ఆగపల్లి నుంచి కగజ్ ఘాట్, జపాల్, మంచాల, చిత్తాపూర్, తాళ్ళపల్లిగూడ వరకు బీటీ రోడ్డు మరమ్మతు పనుల కోసం కేటాయించినట్టు తెలిపారు. కాగజ్‌ఘాట్, జపాల, అస్మతపూర్ గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీల నిర్మాణ పనులు ప్రారంభించినట్టు వెల్లడించారు. నాలుగు గ్రామాల్లో సీసీరోడ్ల వేయడం కోసం కేటాయించినట్టు తెలిపారు. రానున్న రోజుల్లో మండలంలో 23 గ్రామాల్లో అవసరమైన చోట చేయాల్సిన అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించి మరింత అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జటోత నర్మద లచ్చిరాం, జడ్పీటీసీ మర్రి నిత్య నిరంజన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంకటరమణరెడ్డి, ఇబ్రహీం మార్కెట్ కమిటీ చైర్మెన్ ఏర్పుల చంద్రయ్య, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో తేజ్ సింగ్, ఏఇ సాయినాథ్‌గౌడ్, సర్పంచ్‌లు గోసుల జంగయ్య యాదవ్, పంది అండాలు వెంకటేష్, సయ్యద్ నహిద్ రవుఫ్, నౌసు ప్రవీణ్ కుమార్, కుకుడాల శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీలు లుట్లపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, చీరాల రమేష్, పి.సుకన్య, ఎన్.అనిత, ఏఎంసీ డైరెక్టర్ నారి యాదయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ పి.రమేశ్, ఉప సర్పంచ్‌లు ఎండీ. రఫిక్, దన్నే ఐలయ్య, బకున మల్లప్ప, గొడుగు రాధిక, పంచాయతీ కార్యదర్శులు అనిల్, రాజ్ కుమార్, నాగమణి, నాగప్ప తదితరులున్నారు.





రాజకీయ లబ్ది కోసమే ధర్నాలు

శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్‌కుమార్, వైస్ చైర్మెన్ వెంకటరామిరెడ్డి



నవతెలంగాణ-శంకర్‌పల్లి

కాంగ్రెస్ పార్టీ రాజకీయ లబ్దికోసమే ధర్నాలు చేపడుతుందని, వారు చేసిన అభివృద్ధి ఏమీ లేదని శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మెన్ వెంకటరామిరెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు వాసుదేవ్ కన్నా కౌన్సిలర్ చంద్రమౌళి, యూత్ అధ్యక్షులు పాండురంగారెడ్డి అన్నారు. బుధవారం శంకర్‌పల్లిలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్‌లో ఇంటి పన్నులు పెంచారని సాకు చూపించి ధర్నాలు చేపట్టడం సిగ్గుచేటన్నారు. ఈ విషయాన్ని ముందుగానే చార్జీలు పెంచొద్దని విషయాన్ని మున్సిపల్ పాలకవర్గం తీర్మానిం చినట్టు చేవెళ్ల శాసనసభ్యులు యాదయ్య సమక్షంలోనే జిల్లా కలెక్టర్‌కు పంపించినట్టు తెలిపారు. టాక్సీలు పెంచొద్దని ఉద్దేశంతోనే తాము కూడా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్టు వెల్లడించారు. ఆ ఫైలు కూడా కలెక్టర్ దగ్గర పెండింగులో ఉందన్నారు. గ్రామ పంచాయతీల ఎదుట నివాస భవనాలకు, వాణిజ్య భవనాలకు వేర్వేరుగా పన్ను విధింపు లేదన్నారు. ప్రస్తుతం పురపాలక సంఘం ఏర్పడిన తదుపరి మొదటి రెండేండ్లు వరకు గ్రామ పంచాయతీలలో మాదిరిగానే పన్ను వసూలు చేయడం జరిగిందన్నారు. తదుపరి జియో టాగింగ్ ద్వారా ప్రతి ఇంటి కొలతలు, భవన ఫొటోలు,ఆన్‌లైన్‌లో నమోదు చేసిన వెంటనే సబ్ రిజిస్ట్రర్ ప్రస్తుత విలువల ఆధారంగా భూమి విలువ, నిర్మాణ విలువల ప్రకారం పన్నులు పెరగడం జరిగిందన్నారు.ఈ విషయంలో గ్రామ పంచా యతీలో గతంలో భూమి విలువ, నిర్మాణ విలువల ఆధా రంగా పన్ను విధించడం జరిగిందనీ, కానీ అప్పటి విలువలు తక్కువ ఉండడం వలన ప్రస్తుత సబ్ రిజిస్ట్రర్ విలువలు పెరగడంతో వాణిజ్య భవనాలకు, కమర్షియల్ వాల్యూ అధికంగా ఉండడంతో పన్నుల హెచ్చింపు భారీగా కనబడు తుందన్నారు. ఆన్‌లైన్ ఎదుట ఆటోమాటిక్‌గా వచ్చిన కమర్షియల్ విలువలను తగ్గించుటపై అధికారుల అనుమతి పొందేందుకు శాసన సభ్యుల సమక్షంలో గత కౌన్సిల్ సమావేశంలో కౌన్సిల్ తీర్మానించినట్టు తెలిపారు.ఈ విషయంపై అధికారులతో సంప్రదింపులు జరిపి త్వరలో సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

గణతంత్ర దినోత్సవంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫొటో పెట్టాలి

జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత కడమంచి నారాయణ

నవతెలంగాణ-చేవెళ్ల



గణతంత్ర దినోత్సవంలో సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫొటో తప్పనిసరిగా పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత కడమంచి నారాయణ దాస్ అన్నారు. ఈ మేరకు ఏసీపీ రవీందర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులు, డీటీ. రాజశేఖర్, సీఐ వెంకటేశ్వర్లకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా దాస్ మాట్లా డుతూ రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టకపోవడం ఆయనను అవమానించడమే అవుతుందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ విద్యాసంస్థలలో కూడా ఆయన పట్ల వివక్షత చూపడం సరైంది కాదన్నారున. రాజ్యాంగ రచనకు, ఆమోద ప్రక్రియలకు ఏమాత్రం సంబంధం లేని వ్యక్తుల ఫొటోలు పెట్టి అంబేద్కర్‌ను విస్మరించడం సరైంది కాదన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 73 ఏండ్లు గడుస్తున్న సందర్భంగా ఇలాంటి పరిస్థితి రావడం దేశానికే సిగ్గుచేటు అన్నారు.నాటి కుల వివక్షతను నేటి ప్రజాస్వామ్య, లౌకిక దేశంలో పాటించడం అనైతి కమన్నారు. అంబేద్కర్ గురించి ఈ సమాజం తెలుసు కుంటే సమానత్వం వైపు ప్రజలు ఆలోచిస్తారని సూచించారు. సమానత్వాన్ని సహించని అనేకమంది ఇలాంటి దుర్బుద్ధితో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కానీ అంబేద్కర్ ఆలోచన విధానం ద్వారానే దేశంలో సోదర భావం పెరుగుతుందని, తద్వారా దేశం అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబే ద్కర్ జ్ఞానాన్ని భారతదేశ గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశంలో ఏ ఒక్క వర్గం కోసం పని చేయలేదని, అందరికీ స్వేచ్ఛ, హక్కులు కల్పించేందుకు ఆయన ఎనలేని కృషి చేసిన విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ఇప్పటికైనా జాతీయ జెండా ఎగురవేసే, ప్రతి చోట అంబేద్కర్ ఫొటో తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తూర్పాటి భాస్కర్, తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాం పంపిణీ

నవతెలంగాణ-శంకర్‌పల్లి



ప్రభుత్వ పాఠశాల చదువుకుంటున్న విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానానికి ఎదగాలని కొండకల్ గ్రామసర్పంచ్ లావణ్య కాశీనాథ్‌గౌడ్ అన్నారు. బుధవారం కొండకల్ గ్రామపంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొండకల్ ప్రాథమిక పాఠశాల, కొండకల్‌తండా ప్రాథమిక పాఠశాలలో గ్రామ సర్పంచ్ లావణ్య కాశీనాథ్ గౌడ్, గ్రామ పరిధిలోని పాఠశాలల్లో చదువుతున్న 400 మంది విద్యార్థినీ, విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ కొండకల్ గ్రామ పరిధిలో ఉన్న పాఠశాలల విద్యార్థులు బాగా చదువుకుని వృద్ధిలోకి రావాలన్నారు. వారి చదువులకు అవసరమైన నోటు పుస్తకాలు, స్టడీ మెటీరియల్ అందిస్తామని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు విద్యాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థులకు సహాయం చేసేందుకు దాతలు ముందుకు రావడం చాలా సంతోషించ దగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మెన్ అశోక్ , ఉపాధ్యాయులు రఘునందన్‌రెడ్డి, అంజిరెడ్డి, శ్రీనివాస్, సుజాత, జంగయ్య, రాములు, రాధా రెడ్డి, హరికృష్ణ, యాదయ్య, వెంకటేష్, అరుంధతి, కొండ కల్‌తండా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, మర్పల్లి అశోక్, విద్యార్థులు తదితరులున్నారు.



చందన్‌వెల్లి భూనిర్వాసితులకు అండగా నిలవాలి

● ప్రతిపక్షాలను ఆహ్వానించిన భూనిర్వాసితులు

నవతెలంగాణ-షాబాద్



27న హైతాబాద్, చందన్‌వెల్లి భూనిర్వాసితులు చేపడుతున్న ఆమరణ నిరహార దీక్షకు మద్దతుగా రావాలని టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం, వైఎస్ఆర్టీపీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌లకు వినతిప్రతం అంజేశారు. ఈ సందర్భంగా భూనిర్వాసితుల సంఘం అధ్యక్షులు నీరటి అంజనేయులు మాట్లాడుతూ గత 179 రోజులుగా చందన్‌వెల్లి భూనిర్వాసితుల రిలే నిరహార దీక్షలు చేస్తున్నా, ఏ ఒక్క అధికారికి గానీ, నాయకులు గానీ స్పందించడం లేదన్నారు. రైతు ప్రభుత్వం అని చెబుకుంటున్న ప్రభుత్వం చందనవెల్లి భూనిర్వాతుల గోడు పట్టదా అని నిలదీశారు. జిల్లా కలెక్టర్, చేవెళ్ల ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆందో ళన వ్యక్తం చేశారు.అందుకు ఈ నెల 27న చేపడుతున్న నిరహార దీక్షకు భూబాధితులు తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అనంతం తదితరులు ఉన్నారు.

సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కు మహాబలం

● రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి
● నాల్గో రోజు కొనసాగిన ప్రగతి నివేదన యాత్ర



నవతెలంగాణ-యాచారం

సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కు బలంగా నిలుస్తున్నాయనీ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి కుమార్ అన్నారు. బుధవారం యాచారం మండల పరిధిలోని కొత్తపల్లి, కిషన్‌పల్లి మీదుగా ప్రగతి నివేదన యాత్ర నాల్గోవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపల్లిలో డ్వాక్రా భవనం, అంగన్‌వాడీ భవనాల నిర్మాణా నికి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డితో ఫోన్లో మాట్లాడి రూ.15 లక్షల నిధులను మంజూరు చేయించానని తెలి పారు. ఈ ప్రగతి నివేదన యాత్రలో భాగంగా ప్రతి ఇంటినీ పలకరించి, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతు న్నాయనీ అని అడిగి తెలుసుకున్నారు. కొత్తపల్లిని అన్ని విధాలుగా అభివద్ధి చేసేందుకు ఎమ్మెల్యే సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వివరించారు. కొత్తపల్లి నుంచి మాల్ వరకు బీటీ రోడ్డు ఎమ్మెల్యే మంజూరు చేయించారని గుర్తు చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. త్వరలోనే అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్రూం ఇండ్లు మంజూరు చేయించే విధంగా తాను కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్నాటి రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశ్చ భాషా, పీఏసీఎస్ చైర్మెన్ తోటిరెడ్డి రాజేందర్‌రెడ్డి, సర్పంచ్ ఎండి హబీబుద్దిన్, బండిమీది కృష్ణ మాదిగ, చిగురంత శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీలు సుమతమ్మ, మొరుగు శివలీల, కొత్తపల్లి నాయకులు రోహిత్ రెడ్డి, ఆంజనేయులు, పాండు, యాదగిరి, శివ, మణికంఠ చారి తదితరులు పాల్గొన్నారు.

ఇంటి స్థలాలు లేని వారికి డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలి

● వైఎస్ ఆర్‌సీపీ రాష్ట్ర నాయకులు మాదగోని జంగయ్యగౌడ్

నవతెలంగాణ-మంచాల



ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలకు డబల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని, ఇంటి స్థలాలు ఉన్న వారి ఇంటి నిర్మా ణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర నాయ కులు మాదగోని జంగయ్యగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో వైఎస్ ఆర్‌సీపీ మండలాధ్యక్షులు నేనవత్ శ్రీనివాస్ అధ్వర్యంలో తహసీ ల్దార్ అనితకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారందరికీ డబల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని హామీనిచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. నిరుపేదలందరూ ఇండ్లు ఇస్తారనీ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని,గత నాలుగేండ్లుగా ఎదురు చూస్తూనే ఉన్నారని తెలిపారు. ప్రతి పక్ష పార్టీలు పోరా టాలను తట్టుకోలేక, కొన్ని చోట్ల నామమాత్రంగా డబల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి పంపిణీ చేసినట్టు చెప్పారు. కానీ మంచాల మండల పరిధిలోని నోముల రెవెన్యూ పరిధిలో లింగంపల్లి గేటు సమీపంలో నిర్మించిన 96 డబుల్ బెడ్రూం ఇండ్లను ఎందుకు పంపిణీ చేయలేదని ప్రశ్నించారు. ఆ ఇండ్లు కూడా ప్రతిపక్ష పార్టీల పోరు తట్టుకోలేక ప్రస్తుతం పంపిణీ చేస్తామంటున్నారనీ, అవి కూడా నోముల, లింగంపల్లి, మంచాల గ్రామాలకే ఇస్తా మని అధికారులు చెబుతున్నారని వెల్లడించారు. ప్రస్తుతం సీఎం కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇండ్లకు బదులుగా, ఇంటి స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణం కోసం రూ.3 లక్షలు ఇస్తామని మాట మార్చారని తెలిపారు. రోజుకో మాట చెబుతూ, కాలం వెళ్ల దీయకుండా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్‌సీపీ కార్మిక సంఘం నాయకులు చీమల మహేశ్వర రావు, ఇబ్రహీంపట్నం యువజన విభాగం నాయకులు గొరెంకల నంద కుమార్, ఎస్టీ సెల్ మండల నాయకులు సపావత్ రామారావు నాయక్, నాయకులు సపావాట్ పాండు నాయక్, లచ్చిరాం నాయక్ పాల్గొన్నారు.

పశువైద్య శిబిరాలను సద్వినియోగించుకోవాలి

● ఎంపీపీ నేనావత్ అనిత విజయ్‌కుమార్
● శంకర్‌కొండతండాలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం

నవతెలంగాణ-ఆమనగల్



పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమనగల్ ఎంపీపీ నేనావత్ అనితవిజయ్ కుమార్ అన్నారు. మండలంలోని శంకర్ కొండతండాలో బుధవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరాన్ని ఎంపీపీ అనితవిజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి పరిశ్రమ రైతులను ఆదుకోవాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని లబ్ది పొందాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా మండల పశువైద్య అధికారి డాక్టర్ ఆర్.విజయ్ కుమార్ మాట్లాడుతూ 63 పశువులకు చికిత్సలు నిర్వహించి వాటికి కావలసిన మందులు అదేవిధంగా పునరుత్పత్తి మందులను అందజేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లచ్చిశంకర్, ఉపసర్పంచ్ ప్రశాంత్ నాయక్, వార్డు సభ్యులు లక్ష్మణ్, పశు వైద్య సిబ్బంది మల్లీశ్వరిదేవి, పాలక్ష, శివలింగం, రమేష్, ప్రకాష్, రైతులు పాల్గొన్నారు.



పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్రిఫరేషన్ మెటీరియల్ అందజేత

నవతెలంగాణ-కందుకూరు



ప్రభుత్వ బడుల్లో పదో తరగతి చదువుతున్న ఇంగ్లీషు, తెలుగు విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్రిఫరేషన్ మెటీరియల్ ఏఎస్ఆర్ ట్రస్టు సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ విద్యార్థులకు అందజేశారు. మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట కార్పొరేషన్, కందుకూరు, మహేశ్వరం మండలాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ఆదర్శ పాఠశాల్లో నిర్వహించిన 'పుస్తక వితరణ' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అందెల శ్రీరాములు యాదవ్, బుధవారం పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్రిఫరేషన్ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ట్రస్టు ద్వారా విద్యార్థులకు ఉచితంగా విద్యా నిపుణులు తయారు చేసిన మెటీరియల్ అందించడం సంతోషమన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహేశ్వరం నియోజకవర్గం కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డి, ఎంపీపీ మంద జ్యోతి పాండు, నాయకులు కొంతం జంగారెడ్డి, వెంకట్ రెడ్డి, బాలరాజు, సోమరాజు వెంకటేష్, ప్రవీణ్, లింగం యాదవ్ పాల్గొన్నారు.

పురాంతన ఆలయానికి రూ. 5116 అందజేత

నవతెలంగాణ-తలకొండపల్లి



మండలం చుక్కాపూర్ గ్రామ పంచాయతీలోని బుధవారం పురాంతన ఆలయాన్ని పరిశీలించి, శ్రీరామలింగేశ్వర స్వామి గుడి నిర్మాణానికి తనవంతు సాయంగా ఎనెట్ల పర్వత్ రెడ్డి రూ.5116 వేలు వార్డు మెంబర్ శ్రీనుకు అందజేశారు. ప్రతి ఒక్కరూ ఆలయ నిర్మాణం భాగంలో దాతలు, గ్రామ పెద్దలు ముందుకు రావా లని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు గ్రామ కమిటీ అధ్యక్షులు గుమ్మ కొండ మల్‌రెడ్డి, భీష్మచారి, కర్నా కర్‌రెడ్డి, రంగారెడ్డి, రమేష్‌చారి, మహేష్, శివుడు, ప్రవీణ్ చారి, సురేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా బీఎన్‌రెడ్డి ట్రస్టు

● చైర్మెన్ బిలకంటి శేఖర్‌రెడ్డి



నవతెలంగాణ-యాచారం

ప్రతి ఒక్క పేద కుటుంబానికి బీఎన్.రెడ్డి ట్రస్టు అండగా నిలబడుతుందని చైర్మెన్ బిలకంటి శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం యాచారం మండల పరిధిలోని నందివనపర్తిలో అనారోగ్యంతో పంది నరసమ్మ మృతి చెందడంతో ఆమె దహన సంస్కారాల ఖర్చు నిమిత్తం బీఎస్.రెడ్డి ట్రస్టు చైర్మెన్ రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికే గ్రామంలో ట్రస్టు తరుపున అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కె. రాందాస్, జి.బొగ్గ రాములు, వై. యాదయ్య, కె.మహేష్, ఎం. ప్రభాకర్, వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన జి.చెన్నమ్మ అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు ఎర్రోళ్ల రాఘవేందర్ చెన్నమ్మ మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సహాయంగా వారికి రూ.8వేలు తనవంతు ఆర్థిక సాయం అందజేశారు. అంతేకాకుండా బాధిత కుటుంబానికి చెందిన విద్యార్థుల చదువులకు చేయూతనిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్లయ్య, బిక్షపతి, నాయకులు కె.బిక్షపతి, జి.జంగయ్య, శ్రీకాంత్, రమేష్, శేఖర్, మహేష్, జంగయ్య, రాజు, సత్యం, శ్రీనివాస్, నర్సింహ, ఎం.రాఘవేందర్, ఎం.శేఖర్ పాల్గొన్నారు.

నవతరం యువజన సంఘం అధ్యక్షులుగా ఉడుతల శివకుమార్‌గౌడ్



నవతెలంగాణ-కందుకూరు

కందుకూరు మండల్ కందుకూరు గ్రామ నవతరం యువజన సంఘం అధ్యక్షుడిగా ఉడుతల శివకుమార్‌గౌడ్‌ను బుధవారం ఆ సంఘం సభ్యులు మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంఘం ప్రధాన కార్యదర్శులుగా బుట్టి ప్రశాంత్, సాయిబాబా, ఉపాధ్యక్షులుగా గాండ్ల సంతోష్ కుమార్, సైదావల్లి చోటు, కోశాధికారిగా తాళ్ల అఖిల్‌కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నవతరం యువజన సంఘం అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ తనకు ఈ బాధ్యతను అప్పగించిన యూత్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు సొడపు వెంకటేష్‌గౌడ్, తాళ్ల కార్తీక్, నిరంజన్ జి, బొక్క దీక్షిత్ రెడ్డి, కోణం వెంకటేష్, సభ్యులు, శ్రీనివాస్ జి, వినోద్ చారి, సతీష్, రాజశేఖర్‌రెడ్డి, మధుకర్, శేఖర్‌చారి, నవీన్ కుమార్, సాయికుమార్, పృథ్వీధర్ రెడ్డి, నితిన్, సల్మాన్, కుమార్, పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి బీఆర్ఎస్ కృషి

● సర్పంచ్ బ్యాగరి సత్తయ్య

● గూడూరులో జడ్పీ నిధులతో అండర్ డ్రయినేజీ నిర్మాణ పనులు ప్రారంభం



నవతెలంగాణ-కొత్తూరు

గ్రామాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని గూడూరు సర్పంచ్ బ్యాగరి సత్తయ్య అన్నారు. బుధవారం ఆయన జడ్పీ నిధులతో అండర్ డ్రయినేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సహకారంతో గ్రామాలు అభివృద్ధి బాటలో నడుస్తున్నాయన్నారు రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అధిక నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు.అంతేకాకుండా సీసీరోడ్లు, అండర్ డ్రయినేజీ నిర్మాణ పనులు పూర్తవుతున్నాయని, మిగిలిన పనులను త్వరలోనే చేపడతామన్నారు. ఇప్పటివరకు ప్రతీ వార్డులో సీసీరోడ్డు, అండర్ డ్రయినేజీ పనులు చేపడుతున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దయానంద్ గుప్తా, చేగూరు పీఏసీఎస్ వైస్ చైర్మెన్ మున్నూరు పద్మారావు, వార్డు సభ్యులు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

ఓటు నమోదు చేసుకో.. భవిష్యత్‌కు బాటలు వేసుకో..

● కొత్తూరు తహసీల్దార్ రాములు



నవతెలంగాణ-కొత్తూరు

అర్హులందరూ తమ ఓటును నమోదు చేసుకుని, భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని కొత్తూరు తహసీల్దార్ రాములు అన్నారు. బుధవారం కొత్తూరులో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కొత్తూరు మున్సిపల్ కమిషనర్ వీరేందర్‌తో కలిసి కొత్తూరులో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాలలో మానవహారంగా ఏర్పడి ఓటరు ప్రతిజ్ఞ చేశారు. 18 ఏండ్లు నుండిన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేసుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వీరేందర్, వైస్ చైర్మన్ డోలి రవీందర్, ఎంపీడీవో శరత్ చంద్రబాబు, బీఆర్ఎస్ నాయకులు బాతుక దేవేందర్ యాదవ్, బాలరాజు, హెచ్‌ఎం భాగ్యలక్ష్మి, శ్రవణ్ యాదవ్, లక్ష్మయ్య, దాసరి నరసింహ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తలకొండపల్లిలో రోడ్డు వెడల్పునకు సహకరించండి : సర్పంచ్



నవతెలంగాణ తలకొండపల్లి

తలకొండపల్లి మండలం కేంద్రంలో రోడ్డు వెడల్పునకు సహకరించాలని సర్పంచ్ లలిత జ్యోతయ్య అన్నారు. బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో రోడ్డు వెడల్పునకు అన్ని పార్టీల నాయకులతో, గ్రామపెద్దలు, ప్రజలలతో నిర్వహించిన సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ తలకొండపల్లి మండల కేంద్రంలో వివేకానంద విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు 50 ఫీట్ల రోడ్డు నిర్మాణానికి గ్రామపంచాయతీ తీర్మానించిందనీ, మధ్య నుంచి 25 ఫీట్ల రోడ్డు వేయుటకు అందరి సలహాలు, సూచనలు స్వీకరించి తీర్మానించినట్టు తెలి పారు. ఈ రోడ్డు నిర్మాణమంలో ఇండ్లు కోల్పోయిన బాధితులతో అన్ని పార్టీల నాయకులు వారికి నచ్చజెప్పి ఇండ్లు సొంతంగానే కూల్చుకోవాలని గ్రామ అభివద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనిల్, ఎంపీటీసీ హేమరాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోహన్‌రెడ్డి, వార్డు సభ్యులు దశరథం, పాండు, విట్టల్, శీను, మార్కెట్ డైరెక్టర్ నూకం శేఖర్, సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్, బీజేపీ మండల అధ్యక్షులు రవిగౌడ్, అజీమ్, రవీందర్, బోళ్ల యాదగిరి, రొయ్యల యాదయ్య, సుల్తాన్, అలీ, బీఆర్ఎస్, బీజేపీ,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శ



నవతెలంగాణ-ఆమనగల్

ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటేశ్వర కాలనీకి చెందిన 7వ వార్డు కౌన్సిలర్ తల్లోజు విజయ్‌కృష్ణ అన్న తల్లోజు రమేష్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, బీజేపీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహరెడ్డి తదితరులు బుధవారం రమేష్ మృత దేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చారు. ఈకార్యక్రమంలో దళితమోర్చ రాష్ట్ర అధ్యక్షులు కొప్పు భాష, స్థానిక నాయకులు, మున్సిపాలిటీ పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌ల నాటకాలను అంతమొందిస్తాం

● టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వీర్లపల్లి శంకర్



నవతెలంగాణ-షాద్ నగర్

బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాటకాలను అంతమొం దించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం జిల్లేడు చౌదరిగూడ మండల పరిధిలోని చెగిరెడ్డి ఘనపూర్‌లో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండాతో పాటు కాంగ్రెస్ జెండాను గ్రామగ్రామాన ఆవిష్కరించాలని గ్రామాల అధ్యక్షులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రతిపక్షాలు లేకుండా చేయాలని చూస్తుందని ఆరోపిం చారు. రాష్ట్రంలోని బీఆర్ఎస్ పార్టీ దేశంలో రాణించేం దుకు బీఆర్ఎస్‌ను ఏర్పాటు చేసి హంగామా చేయడమే తప్ప ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. రాహుల్‌గాంధీ ప్రపంచంలో ఎవరు చేయలేని విధంగా కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు 3750 కిలోమీటర్ల జూడో పాదయాత్ర నిర్వహించి ప్రజలకు భరోసా కల్పిస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జూడో పాదయాత్ర ముగింపు సందర్భంగా నిర్వహించ తలపెట్టిన సభలకు సమావేశాలకు ఉగ్రవాద ముప్పు ఉందంటూ సమావేశాలు నిర్వహించవద్దంటూ సూచించడం కేవలం కాంగ్రెస్ బలాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తుందని విమర్శించారు. అదేవిధంగా రాష్ట్రంలో మాణిక్యం ఠాకూర్, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్సే హాత్ జోడు యాత్ర త్వరలో ప్రారంభించడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభంజనాన్ని ఎవరు అడ్డుకోలేరని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 6 నుంచి ఈ యాత్ర ప్రారంభించనున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చలివేంద్రం పల్లి రాజు, కొందుర్గు మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, ఎంపీటీసీల సంఘం మండలాధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహిళా మండలాధ్యక్షురాలు పిట్ట రజిత, ఆంజనేయులు, వెంకట నరసింహారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, అంజి, భాస్కర్, రాంరెడ్డి, పిట్ట వెంకటయ్య, సలీం, గోబ్రా నాయక్, పద్మారం నర్సింలు, అశోక్, నరేందర్, మోహన్ కుమార్, గోపాల్, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెంచిన ఇంటి పన్నులు వెంటనే తగ్గించాలి





కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ శంకర్‌పల్లి

శంకర్‌పల్లి మున్సిపల్‌లో పెంచిన ఇంటి పన్నులు వెంటనే తగ్గించాలని కాంగ్రెస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఉదయ్ మోహన్‌రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం ఇన్‌చార్జి వసంతం, షాబాద్ దర్శన్లు అన్నారు. బుధవారం శంకర్‌పల్లి మున్సిపల్‌లో ఉన్న ఇండ్ల టాక్సీలను అకారణంగా పెంచడంతో నిరసనగా మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వై. ప్రకాష్ గుప్తా ఆధ్వర్యంలో గెస్ట్ హౌస్ నుంచి పార్టీ నాయకులు,కార్యకర్తలు ర్యాలీగా తరలివచ్చి మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ ధర్నాకు బీఎస్పీ మండల నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ పేరుతో అకారణంగా ఇంటి పన్నులు భారం వేస్తే, ప్రజలు ఎలా కడుతారని ప్రశ్నించారు.ఈ అధిక పన్నులతో ఇండ్లు, భూములు అమ్ముకుని కట్టాల్సిన పరిస్థితి నెలకొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు.నిరుపేదలు పెంచిన పన్నులు చెల్లించేందుకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తెలంగాణ వస్తే అందరి బతుకులు బాగుపడతాయనీ నమ్ముకున్న ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపల్‌లో పెంచిన టాక్సీలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనియెడల కాంగ్రెస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఏనుగు రవీంద్రారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు టంగటూరు యాదిరెడ్డి, శంకర్పల్లి ఎజాస్, కొండకల్ పెంటయ్య, చందిప్ప సిహెచ్ మోహన్, ఫతేపురం యాదయ్య గౌడ్, సిహెచ్ ప్రశాంత్, మహబూబ్ హుస్సేన్, సత్తాజ్, మోకిలా అనిల్ కుమార్, సింగపురం సుధాకర్ రెడ్డి, కాశెట్టి మోహన్, బల్వంత్ రెడ్డి, మహిళా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధం





● జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్

నవతెలంగాణ-ఆమనగల్

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధంలాంటిదని అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా పరిషత్ గ్రామీణాభివృద్ధి శాఖ స్టాండింగ్ కమిటీ సభ్యులు, కడ్తాల్ మండల జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కడ్తాల్ మండల కేంద్రంలో తహసీల్దార్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మానవహారంగా ఏర్పడి ఓటర్లు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ హాజరై మాట్లా డారు.18 ఏండ్లు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు సామాన్య ప్రజల చేతిలో వజ్రా యుధం లాంటిదని జర్పుల పేర్కొ న్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ, ఏఎస్ఐ సీతరాంరెడ్డి, ముద్విన్ సర్పంచ్ యాదయ్య, ఉపసర్పంచ్ రామకృష్ణ, యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు ఎర్రోళ్ల రాఘవేందర్, పీఏసీఎస్ డైరెక్టర్ సేవ్యానాయక్, ఏఎంసీ డైరెక్టర్ లాయఖ్ అలి, ప్రధానోపాధ్యాయులు జంగయ్య, నాయకులు మహేష్, జర్పుల లక్పతి నాయక్, బీక్య నాయక్, రాజేష్ పాల్గొన్నారు.

ఘనంగా ఓటర్ దినోత్సవం





నవతెలంగాణ-శంకర్‌పల్లి

జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా శంకర్‌పల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నయీముద్దీన్ ఆధ్వర్యంలో బుధవారం ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం పాఠశాలల పాఠశాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రియాంక, ఆర్ఐలు తేజ, విక్రమ్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, వీఆర్ఏలు, మోడల్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు మహేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వజ్రాయుధం

● తహసీల్దార్ సైదులుగౌడ్



నవతెలంగాణ-షాబాద్

ఓటు హక్కు ప్రజలకు వజ్రాయుధంలాంటిదని తహసీల్దార్ సైదులు గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ఓటుహక్కును దుర్వినియోగం చేసుకోకుండా ఓటు వేసి మంచి నాయకున్ని ఎన్నుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యానికి ఓటర్లు పునాది అన్నారు. దేశ భవిషత్‌ను నిర్ణహించేది ఓటర్లే కీలక మన్నారు. ప్రజలు ఓట్లుపై పూర్తి అవగాహన పెంచుకోవాలని కోరారు. మంచి నాయకున్ని ఎన్నుకునేందుకు 18 ఏండ్లు నిండిన యువతి, యువకులు తప్పకుండా ఓటర్లుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మధు, సీనియర్ అసిస్టెంట్ కృష్ణయ్య, ఆర్ఎస్ఐ విజయ్ కుమార్, సర్వేయర్ మల్లేష్, వీఆర్ఏలు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన మాసనోళ్ళ యాదయ్య ఇటీవల అనారోగ్యంతో బాధ పడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి తన ఫౌండేషన్ ద్వారా మృతుని కుటుంబానికి రూ.5 వేల ఆర్థికసాయాన్ని స్థానిక నాయకులతో అందజేశారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు మల్లయ్య, నాయకులు ఎర్రోళ్ళ జంగయ్య, పెరుమల్ల జంగయ్య, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు యాదగిరి, రఘు, శివలింగం పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి





● తుమ్మలూరులో రూ.15 కోట్ల 24 లక్షలతో అభివృద్ధి పనులు

● విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి

నవతెలంగాణ-మహేశ్వరం

బీఆర్ఎస్‌తోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం తుమ్మలూరు గ్రామంలో రూ.కోటి 4 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. అలాగే తుమ్మలూరు గ్రామం నుంచి శ్రీశైలం హైవే వరకు రూ.14 కోట్ల 20 లక్షలతో రోడ్డు వెడల్పు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడ లేని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులకు, వితంతువులకు రూ.2 వేలు అందజేస్తుందని, ఇతర రాష్ట్రాలలో రూ. 6 వందలకు మించి ఇవ్వడం లేదన్నారు.బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రైతులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు లాంటి పథకాలను ప్రవేశపెట్టి, రైతులను రాజులను చేస్తుందని చెప్పారు. అంతేకాకుండా ఉచితంగా 24 గంటల కరెంటును అందిస్తున్నట్టు తెలిపారు. మహిళలకు ఎక్కడ లేని విధంగా ఒక్కొక్క మహిళా సంఘానికి రూ.20 లక్షల చొప్పున అందించే విధంగా సీఎం చొరవ తీసుకున్నారని ఆమె తెలిపారు. తెలంగాణలో అందిస్తున్న సంక్షేమ పాలనను ప్రజలు అందరూ ఆశీర్వదించాలని ఆమె కోరారు.

ఎస్ఐ సయ్యద్‌కు ఉత్తమ పురస్కారం

● గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఎస్ఐగా పురస్కారం అందజేసిన స్టీఫెన్ రవీంద్ర

● 40 ఏండ్ల సర్వీసులో ఒక్క మెమో అందుకోని ఉత్తమ అధికారి



నవతెలంగాణ-కొత్తూరు

పోలీసులు అంటే కొందరికి భయం.. మరికొందరికి గౌరవం.. ఇంకొందరికి శత్రుత్వం.. విధి నిర్వ హణలో నిజాయితీగా, నిక్కచ్చి తంగా వ్యవహరించే వారిని జనం గుండెల్లో పెట్టుకుని చూసుకుంటారు. అలాంటి వారిలో ఎస్ఐ సయ్యద్ ఒకరు. ప్రజా రక్షణ వ్యవస్థలో 40 ఏండ్ల సుదీర్ఘ ప్రయాణంలో ఒక్క మెమో కూడా అందుకుని గొప్ప పోలీసు అతను. 1983లో కానిస్టేబుల్‌గా అన్నాసాగర్‌లో విధుల్లో చేరిన ఆయన భూత్పూర్, జడ్చర్ల, అమ్రాబాద్, కొత్తూరు, పెద్దకొత్తపల్లి, కేశంపేట, షాద్‌నగర్, శాంతి నగర్, అల్లంపూర్, ఆమన్‌గల్, గద్వాల, కడ్తాల్, ఆర్‌జిఐ, షాబాద్, చౌదరిగూడ పిఎస్ ల్లో విధులు నిర్వహిం చారు. స్మైల్ ముసాన్ బృందాల్లో పనిచేసిన ఆయన బాల కార్మికులకు వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం సీపీ స్టీఫెన్ రవీంద్ర ఆయనకు ఉత్తమ పురస్కార మెడల్ అందజేశారు. ఈ పురస్కారంపై పలువురు ఉన్నతాధికారులు, రాజకీయ నేతలు, స్టేషన్ సిబ్బంది, ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

● టీఎస్ఎస్‌వో రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మినివాస్



నవతెలంగాణ-షాబాద్

పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టీఎస్ఎస్‌వో) రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మినివాస్ అన్నారు. టీఎస్ఎస్‌వో చేపట్టిన అనంత కోటి వృక్ష మహోత్సవం కార్యక్రమం పురస్కరించుకుని బుధవారం షాబాద్ మండలం చందనవెళ్లి హాస్పిటల్లో, చిన్న సోల్ పేట్ గ్రామస్తులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో సమూల మార్పులు తీసుకువచ్చే శక్తి విద్యార్థులలో ఉంటుందన్నారు. గ్రామ పెద్దలు విద్యార్థులు సామాజిక స్పృహను అలవార్చుకుని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. గ్రామ పెద్దలు, విద్యార్థి మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు. చెట్లు లేకుంటే వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని, కాలుష్యం మానవ జీవన ప్రమాణాలు ప్రశ్నార్థకంగా మారుతాయన్నారు. కాలుష్యాన్ని తరిమికొట్టాలంటే ప్రతి ఇంటి ఆవరణలో, వ్యవసాయ పొలాల్లో మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎస్‌వో రాష్ట్ర కార్యదర్శి ఆర్మీ వెంకటేష్, వెంకట్, రమ్యశ్రీ, సురేఖ, సంధ్య, సుదర్శన్, చంద్రయ్య సాయిలు, శ్రీశైలం, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

చిరస్థాయిగా ఉప్పల ట్రస్ట్ సేవలు





● పేద విద్యార్థుల ఉన్నత చదువులకు చేయూతనిస్తాం

● తలకొండపల్లి జడ్పీటీసీ సభ్యులు ఉప్పల వెంకటేష్

● విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-ఆమనగల్

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సేవలు చిరస్థాయిగా కొనసాగుతాయని ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, తలకొండపల్లి మండల జడ్పీటీసీ సభ్యులు ఉప్పల వెంకటేష్ అన్నారు. బుధవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కడ్తాల్ మండలంలోని ముద్విన్, మక్తమాధారం, రావిచేడ్ తదితర గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న 610 మంది విద్యార్థులకు ఏకరూప క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, తలకొండపల్లి మండల జడ్పీటీసీ సభ్యులు ఉప్పల వెంకటేష్ హాజరై మాట్లాడారు. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సేవలు రాజకీయ లబ్ది కోసమో, మరో ఇతర లబ్ది కోసమో కొనసాగుతున్నవి కావని ట్రస్ట్ సేవా కార్యక్రమాలు భూమి ఆకాశం ఉన్నంత కాలం కొనసాగుతాయన్నారున. ప్రస్తుత విద్యా సంవత్సరంలో తన ట్రస్ట్ ద్వారా 528 మంది నిరుపేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని చెప్పారు. అదేవిధంగా కల్వకుర్తి నియోజకవర్గంలో వేయ్యి మందికి పైగా నిరుపేద కుటుంబాల ఇండ్ల నిర్మాణాలకు సహకారం అందజేసినట్టు తెలిపారు. తమ తల్లిదండ్రుల కలలను సాకారం చేసే విధంగా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు ఉప్పల సూచించారు. నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేస్తున్నట్టు జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి ఎంపీపీ తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్, తలకొండపల్లి మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు జర్పుల గోపాల్ నాయక్, సర్పంచ్లు రవీందర్ రెడ్డి, భారతమ్మ విఠలయ్య గౌడ్, ఎంపీటీసీ సభ్యులు నిర్మల కాశీనాథ్ రెడ్డి, శృతిలయ అకాడమీ చిత్తరంజన్ దాస్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సంతోష్ కుమార్, కృష్ణ, సాయికుమార్, సాంబశివ, సురేష్, విద్యాకమిటి చైర్మెన్లు, స్థానిక నాయకులు రంగయ్య, రవి, రామచంద్రయ్య, డాక్టర్ శ్రీనివాస్, యాదగిరి, రఫీఖ్, వంశీ, నరేష్, శేఖర్, రమేష్, బొడ్డు కృష్ణయ్య, బాలరాజు, శ్రీకాంత్, మహేందర్, నరేందర్, చెంద్రయ్య రాజు, నరేష్ గౌడ్, నరసింహ, జె.రాజు, వెంకటేష్, నరేష్, సుధాకర్, రాఘవరెడ్డి, ఉప్పల వెంకటేష్ మిత్ర మండలి సభ్యులు రవి యాదవ్, మహేష్, విజేష్, కృష్ణ, రాజు, మహేందర్, శ్రీశైలం పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-శంకర్‌పల్లి

తలకొండపల్లి మండలంలోని లింగరావుపల్లి గ్రామంలో బుధవారం మల్లెముగ్గల లక్ష్మమ్మ అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. ఈ విషయం మండల్ కోఆప్షన్ సభ్యులు ఎండీ. ఇమ్రాన్ ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్ తన ట్రస్టు ద్వారా మృతుని కుటుంబ సభ్యులకు రూ. 3వేలు, తలకొండపల్లి మండల సింగల్ విండో చైర్మెన్ గట్ల కేశవరెడ్డి రూ.2 వేలు, గ్రామ సర్పంచ్ ఎల్లమ్మ తిరుపతయ్య రూ.2 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎల్లమ్మ తిరుపతయ్య, మండల్ కో- ఆప్షన్ ఇమ్రాన్, ఉప సర్పంచ్ మణికంఠ, గ్రామ కోఆప్షన్ సభ్యులు సురేందర్ రెడ్డి, నాయకులు యాదయ్య, బొచ్చుపల్లి రాములు, రమేష్, చంద్రయ్య,అంజి ,రాజేష్ పాల్గొన్నారు.

బీబీసీ దాయడానికే ఎమర్జెన్సీ అధికారాలు

న్యూఢిల్లీ : గుజరాత్ అల్లర్లలో మోడీపాత్రపై బీబీసీ విడుదల చేసిన డాక్యుమెంటరీని కట్టడి చేయడానికి కేంద్రం తన అధికారాలను విస్తృతంగా వినియోగిస్తున్నది. ఈ డాక్యుమెంటరీలోని విషయాలు ప్రజలకు చేరకుండా దానిని దాచేందుకు చర్యలు తీసుకున్నది. ఇందులో భాగంగా వివాదాస్పద సమాచార సాంకేతిక నిబంధనలు – 2021 (ఐటీ రూల్స్) లోని ఎమర్జెన్సీ అధికారాలను ఉపయోగిస్తూ ట్విట్టర్, యూట్యూబ్‌లకు ఆదేశాలు జారీ చేసింది. డాక్యుమెంటరీకి సంబంధించిన లింకులను తొలగించాలని కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ (ఎంఐబీ) సదరు సామాజిక మాధ్యమాలను ఆదేశించింది.

"ఇండియా : ద మోడీ క్వశ్చన్"

పేరుతో బీబీసీ రూపొందించిన డాక్యుమెంటరీ మొదటి భాగాన్ని బీబీసీ ఇటీవల భారత్ మినహా ఇతర దేశాల్లో విడుదల చేసిన విషయం విదితమే. భారత్‌లో బీబీసీ ఈ డాక్యుమెంటరీని ప్రసారం చేయకున్నా. కొందరు దీనిని యూట్యూబ్‌లో షేర్ చేశారు. ట్విట్టర్‌లోనూ ఈ డాక్యుమెంటరీ లింకులను షేర్ చేశారు. దీంతో ఈ వీడియో వ్యాప్తిని అడ్డుకోవడానికి మోడీ సర్కారు చర్యలకు ఉపక్రమించింది. ఇందులో భాగంగానే డాక్యుమెంటరీకి సంబంధించిన ఈ లింకులను తొలగించాలనీ, భవిష్యత్తులోనూ ఈ వీడియో అప్‌లోడ్ కాకుండా బ్లాక్ చేయాలని కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ కార్యదర్శి అపూర్వ చంద్ర ఆదేశాలు జారీ చేశారు. ఐటీ నిబంధనల్లోని ఎమర్జెన్సీ అధికారాలను వినియోగించి ట్విట్టర్‌కు నిషేధాజ్ఞలు జారీ చేసినట్టు ఎంఐబీ సీనియర్ సలహాదారు ఒకరు ధ్రువీకరించడం గమనార్హం. ఈ చట్టంలోని సెక్షన్ 69ఏ కింద మంత్రిత్వ శాఖ ఆదేశాలు ఉల్లంఘించినట్టయితే భారీ జరిమానాతో పాటు ఏడేండ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంటుంది. దీంతో కేంద్రం ఆదేశాలను ట్విట్టర్, యూట్యూబ్ లకు చెందిన అధికారులు పాటించారు. అయితే, కేంద్రం ఆదేశాలకు సంబంధించిన అధికారిక కాపీ లేదా పత్రికా ప్రకటనా ఎంఐబీ నుంచీ కానీ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో నుంచి ఇప్పటికీ విడుదల కాలేదు.

ఈనెల 17న బీబీసీ డాక్యుమెంటరీ " ఇండియా : ద మోడీ క్వశ్చన్"

రెండు భాగాల్లో ఒక భాగం యూకేలో ప్రసారమైంది. తొలి ఎపిసోడ్‌లో మోడీ తొలినాళ్లలో రాజకీయ జీవితాన్ని ప్రస్తావించారు. ముఖ్యంగా, 2002 లో ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జరిగిన అల్లర్లలో రెండు వేల మంది మరణించడంపై ప్రశ్నలను తొలి ఎపిసోడ్ లేవనెత్తింది. బ్రిటీషులోని అంతర్గత నివేదికల ఆధారంగా దీనిని రూపొందించినట్టు బీబీసీ వెల్లడించింది. 2002లో హింసాత్మక పరిస్థితులు తలెత్తడానికి నేరుగా మోడీనే బాధ్యుడని బ్రిటీషు విదేశీ కార్యాలయ నివేదిక పేర్కొన్నది. బ్రిటీషు విదేశీ మంత్రిత్వ శాఖకు నివేదికను అందజేసిన బ్రిటీషు దౌత్యవేత్త కూడా తన నివేదికకు కట్టుబడినట్టు వెల్లడించడం గమనార్హం. అనంతరం డాక్యుమెంటరీ వీడియో ఒక ప్రయివేటు ఖాతా ద్వారా యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేయబడింది. ఈ యూట్యూబ్ లింక్ విస్తృతంగా వ్యాప్తి చెందింది. అయితే, జనవరి 19 మధ్యాహ్నం కాపీరైట్ ఉల్లంఘన కింద వీడియోను తొలగించే వరకు ఈ లింక్ వ్యాప్తి జరిగింది. ప్రస్తుతం 'ఈ వీడియో తొలగించబడిందని' యూట్యూబ్‌లో కనబడటం గమనార్హం.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At Navatelangana Printers Private Limited, Laxmidas Bhavan, Phase-2, Plot No. 8&9, Surana X Road, Near Mint Compound, Ida, Charlapally, Medchal-Malkajgiri District-500051, Published At Navatelangana Printers Private Limited, Laxmidas Bhavan, Phase-2, Plot.8&9, Surana X Road, Near Mint Compound, Ida, Charlapally, Medchal-Malkajgiri District-500051, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2015/60815